04-6Pg1exHMNWJQE.qxd:04-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

నటి హేమ హైదరాబాద్‌లో అరెస్టు 2లో
కౌంటింగ్ వేళ.. బిజెపి నేతల కీలక భేటీ 5లో

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 125 పేజీలు: 12 వెల: 6.50

# జాతకాలు తేలేది నేడే

## అసెంబ్లీ, లోక్‌సభ ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధం

## అధికార, విపక్షాల మధ్య హోరాహోరీ పోరు

## అత్యంత ఉత్కంఠను కలిగించిన ఎన్నికలు

## ఫలితాలపై ఎవరి ధీమా వారిదే



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపిలో 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేడు జరుగుతుంది.ఈ ఫలితాల్లో ప్రజాతీర్పు ఎటు ఉంటుందో స్పష్టమవుతుంది.2019 నుంచి 2024 వరకు అయిదేళ్ల పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పరిపాలన సాగించిన ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రజలు తిరిగి అధికారాన్ని అందిస్తారా?,సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్న విపక్షనేత చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి కూటమిని పాలన పగ్గాలను ప్రజలుఅందిస్తారా! అన్నది నేడు స్పష్టమవు తుంది. ఈ ఎన్నికల్లో అయిదేళ్లపాటు తాము అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే తమకు పూర్తి విజయాన్ని ఇస్తాయని అధికార వైఎస్సార్సీ ఆశాభావంతో ఉంది. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు తమకు అనుకూల తీర్పును ఇస్తారని విపక్షాలు అంటున్నాయి. సిఎం జగనా,చంద్రబాబా అనే నరాలు తెగిపోయే ఉద్విగ్నత ప్రజల్లో నెలకుంది. మొత్తం 175 అసెంబ్లీ స్ధానాలకు,25లోక్‌సభ స్ధానాలకు వైకాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో తెలుగుదేశం,జనసేన,బిజెపి ఒక కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. మొత్తం అన్ని అసెంబ్లీ, ఎంపీ సిగ్మెంటుల్లో కూటమి పోటీలో ఉంది.కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంలు ఇండియా కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీకి దిగాయి.

ఈ ఎన్నికల్లో ఎవ్వరు గెలుస్తారనే అంశంపై ప్రజల్లో ఉత్కంఠ నెలకుంది.ఇటీవల వచ్చిన వివిధ ఫలితాల అంచనా సంస్థల ఫలితాల్లో అధికారం ఎవ్వరికి దక్కుతుందనే అంశంపై స్పష్టత రాలేదు.అధికార పార్టీకి,విపక్షాలకూటమికి సమాంతర రాష్ట్రంలో ఫలితాలు ఇచ్చాయి,దాంతో ఉభయ పక్షాల్లో గెలుపుపై చెరగని దీమాతో పాటు, సందిగ్ధత నెలకుంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికలల్లో చివరి అంకమైన కౌంటింగ్ ప్రక్రియ నేడు జరుగుతుంది.అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎలక్షన్స్‌తో పాటు గత నెల 13న జరిగాయి. అధికారిక లెక్కలను అనుసరించి రికార్డు స్థాయిలో దాదాపు 82శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 4.2 కోట్లకు పైగా ఓటర్లులో దగ్గరదగ్గర 1.2శాతం మంది వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సర్వీసు ఎంప్లాయిస్ ఇతరులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు.

175 అసెంబ్లీ స్ధానాలకు, 25 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఓటింగ్ పలు కేంద్రాల్లో పోలింగ్ దాదాపు మరుసటి రోజు తొలిగంటలు దాటినా సాగింది.,రాష్ట్ర వ్యాప్తంగా ఈవీఎంలన్ని 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచినట్లు అధికారులు >>2



సోమవారం విజయవాడలో ఓ కౌంటింగ్ సెంటర్ వద్ద పహారా కాస్తున్న పోలీసు సిబ్బంది

# భారీ బందోబస్తు

## సిఆర్‌పిఎఫ్ ఐజి చారుసిన్హా ప్రత్యక్ష పర్యవేక్షణ

## తిరుపతి, అనంతపురం, పల్నాడులో భారీ బందోబస్తు

## నిఘా కెమెరాలతో దృశ్యచిత్రీకరణ

## హద్దుమీరితే రౌడీషీట్, పిడీ యాక్ట్

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసులు, కేంద్ర బలగాలు మోహరించాయి. కేంద్ర రిజర్వ్ బలగాల (సిఆర్ పిఎఫ్) ఇన్స్‌పెక్టర్ జనరల్ చారుసిన్హ స్వయంగా ఎన్నికల బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులు ముందుగా ఆమె రాష్ట్రానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.తెలంగాణ కేడర్‌కు చెందిన చారుసిన్హ జమ్ముకాశ్మీర్‌లో మిలటరీ బలగాలను పర్యవేక్షించి అల్లర్లను అరికట్టి అవార్డులను పొందారు. పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆమె రాష్ట్రానికి చేరుకున్నారు. 50 కంపెనీల బలగాలు రాష్ట్రానికి చేరుకున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పోలీసులు మోహరించి ఉన్నారు. ఎన్నికల పోలింగ్ తరువాత అల్లర్లు చెలరేగిన పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు బలగాలను తరలించారు. మరో పక్క సిసి టివి కెమెరాలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించే ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరిసరాల్లో గుంపులు చేరకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు, ఎన్నికల ఫలితాల వెలువడి సాధారణ వాతావరణం ఏర్పడే వరకు రౌడీషీటర్లు పోలీసుల కనుసన్నలలోనే మెలగాల్సి ఉంటుంది. సుమారు వెయ్యి మంది రౌడీషీటర్లను నగర బహిష్కరణ విధించారు. ఎక్కడైనా అల్లర్లు చెలరేగడానికి ప్రయత్నాలుచేస్తే వారిపై రౌడీషీట్లతో పాటు పిడి చట్టం కింద కేసులు నమోదు చేస్తారు. పిడి చట్టం కింద కేసు నమోదు అయితే కనీసం సంవత్సరంపాటు జైలుశిక్ష అనుభ >>2

# రాష్ట్ర వ్యాప్తంగా 401 కౌంటింగ్ హాళ్లు



## 5 గంటల్లో కొవ్వూరు, నరసాపురం ఫలితాలు

## అన్ని ఏర్పాట్లు పూర్తి: సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎపి సిఇఒ ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. సోమవారం ఎన్నికల సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8గంటలనుంచి పోస్టల్ బ్యాలట్, 8.30 నుంచి ఇవిఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. >>2

# పిన్నెల్లిపై 'సుప్రీం' ఆంక్షలు

## కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని ఆదేశం



**విజయవాడ,జూన్3, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు టిడిపి పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 6వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పేర్కొన్నారు. ఇవిఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.ఇదే సందర్భంలో చంద్రగిరి అధికార పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్లు విషయాన్ని మరోసారి పరిశీలించాలని నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది. దీనిలో జోక్యం చేసుకునేందుకు కారణాలేమి కనిపించట్లేదని పేర్కొంది. పిటిషన్ దాఖలు చేశారు.

# బెదరింపులకు పాల్పడితే కఠిన చర్యలు: డిజిపి

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజికమాధ్యమాలు(సోషల్‌మీడియా) వేదికగా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సృష్టించాలని ప్రయత్నిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా హెచ్చరికలు చేయడం, రెచ్చగొట్టే అంశాలు పెట్టడంపై పోలీసు తీవ్రంగా స్పందిస్తుందన్నారు. ఈ పరిధిలో నేరానికి పాల్పడితే చట్టపరంగా నాన్‌బెయిల్ యాక్ట్స్‌తో కేసులు నమోదు చేస్తామన్నారు. డిజిపి హరీష్ కుమార్‌గుప్తా ఆమేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు.రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ తరువాత మీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని పేర్కొన్న డిజిపి అలాంటి వారిని ఎట్టిపరిస్థితిల్లోనూ ఉపేక్షించబోమన్నారు. వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయటం జరుగుతుందన్నారు. పీడీ >>2

# అద్భుత విజయం సాధిస్తాం

## ప్రజలే మంచి మెజారిటీ ఇవ్వబోతున్నారు: సిఎం జగన్



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి అద్భుతమైన విజయాన్ని అందిస్తున్నారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.వైనాట్ 175 అన్న తమ నినాదానికి ప్రజలు పూర్తి సానుకూలరీతిలో స్పందించారన్నారు.దగ్గరదగ్గరగా 160కిపైగా అసెంబ్లీ సీట్లు, 23 ఎంపీ స్థానాలు మనం గెలుచుకుంటున్నామన్నారు.ఇది దేవుడు మరో సారి మనకు అందిస్తున్న మరో మహత్తర అవకాశం ఉన్నారు. ప్రజలకు అయిదేళ్లు అనేక అడ్డంకులు, న్యాయపరమైన చిక్కులు అధిగమించి ప్రజలకు, ముఖ్యంగా అక్కచెల్లెమ్మలకు, అవ్వతాతలకు సంక్షేమం అందించామన్నారు. ఎవ్వరు ఉహించని రీతిలో పారిశ్రామిక రంగంలో అంతర్జాతీయ స్థాయిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.ఉపాధిరంగంలో యువతకు నిండైన నమ్మకం కలిగించామన్నారు. ఇవన్ని మనకు విజయాన్ని అందిస్తాయన్నారు. రాష్ట్రంలో మంగళవారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది.ఈ సందర్భంగా అధికారపార్టీలోని అన్ని స్థాయిల శ్రేణులకు సోమవారం ఆయన సందేశాన్నిచ్చారు.మన ప్రభుత్వాన్ని ప్రజలే నిలబెట్టుకుంటారు.మంచి మేజార్టీ ఇస్తారు. అధికారం కోసం ఎంతగా చంద్రబాబు, పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలనుకున్నాడ న్నారు. న్యాయస్థానం ఆయన ప్రయ త్నాలను అడ్డుకుందన్నారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాలు పెంచామన్నారు.భారీ పారిశ్రామిక పెట్టుబడులు, జాతీయ అంతర్జాతీయ స్ధాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు,షిపింగ్ హార్బర్లు వస్తున్నాయన్నారు. ఇప్పటికే దగ్గర మూడు లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్ధలోనే రెండు లక్షల ఉద్యోగాలు,వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు, అధ్యాపకరంగంలో ,గ్రూప్ సర్వీ స్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు.

ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు మన ఎన్నికల ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. మన పట్ల విశ్వసనీయతే .వారిని మనం అండగా నిలుపుతుంది. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు.వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చారన్నారు. దేవుని దయతోనే తాను అయిదేళ్ల ప్రభుత్వాన్ని అవినీతి రహితంగా పారదర్శకంగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాను.ప్రజల చల్లని దీవేనలు నాకున్నాయన్నారు. ఏ అంచనా సంస్ధకు అందని ఘనవిజయాన్ని సాధిస్తున్నామన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కౌంటింగ్ ఏజెంట్లు సమన్వయంతో ఉండాలన్నారు.



# పోస్టల్ బ్యాలట్‌పై జోక్యం చేసుకోలేం

## 'సుప్రీం' స్పష్టీకరణ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలట్ల లెక్కింపుకు సంబంధించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల అమలుపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలట్‌పై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు న్యాయసమ్మతంగా లేవంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆదివారం ఆశ్రయించింది.ఈ నెల 4న ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పిటిషన్‌ను త్రోసిపుచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులపై వైకాంగ్రెస్‌పార్టీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.ఈ పిటిషన్ విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్ధానం ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన'ఫాం-13ఏ'పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటేచాలు, ఆయన పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకపోయినా ఈ >>2



# ఎమ్మెల్సీ రఘురాజుపై అనర్హత వేటు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు,ఫలితాలు వెల్లడి మరో కొద్ది గంటల్లో చోటు చేసుకుంటున్న వేళ రాజకీయంగా ఓ సంచలనం చోటు చేసుకుంది. పార్టీ ఫిరాయించిన వైఎస్సార్సీకి చెందిన శాసనమండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు పడింది.వైఎస్సార్సీ అభ్యర్థిగా శాసన మండలికి ఎంపికైన ఇందుకూరి రఘురాజు ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనపై వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు అనర్హత పిటిషన్‌ను అందించింది. దీనిపై విచారించిన శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు వేసారు. ఆ మేరకు సోమవారం మండలి చైర్మన్ ఉత్తర్వులు జారీ జేసారు.

టిడిపితో కుమ్మక్కయి రఘురాజు ఎస్.కోట అసెంబ్లీ సిగ్మెంట్‌లోను, విశాఖ లోక్‌సభ నియోజకవర్గంలోను పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసారని వైఎస్సార్సీ విప్ విక్రాంత్ మండలి చైర్మన్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన రఘురాజును పలు సార్లు విచారణకు పిలిచారు. చివరి అవకాశంగా గత నెల31న విచారణకు ఆదేశించారు.ఈ క్రమంలో ఆయనపై మండలి చైర్మన్ అనర్హత వేటు వేసారు.

# కూటమి గెలుపు ఖాయం

## ప్రజల ఐదేళ్ల కష్టాలకు ఇక అడ్డుకట్ట

## కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తం

## సంయమనం పాటించండి: చంద్రబాబు

**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఐదేళ్లపాటు పడ్డ కష్టాలకు మంగళవారంతో అడ్డుకట్ట పడబోతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, లెక్కింపులో ఏ అనుమానం ఉన్నా వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలని సూచించారు. 'కూటమి' కౌంటింగ్ ఏజెంట్లతో సోమవారం టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలుసూచనలు చేశారు. ఐదేళ్లు ఎంతోకష్టపడ్డారు.. ఈ కష్టాన్ని, శ్రమను వచ్చే 24 గంల పాటూ కొనసాగించాలని అన్నారు. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డామని అన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైఎస్సార్సీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్సార్సీ కౌంటింగ్‌లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. 'కూటమి' ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దని, నిబంధనలకు పట్టుబట్టాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు, తర్వాత ఇవిఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు. అన్ని రౌండ్లు పూర్తయ్యేవరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దని సూచించారు.

కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్‌ను ప్రతి ఏజెంట్ సరిచూసుకోవాలని చెప్పారు. ప్రతిఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను, కౌంటింగ్‌లోవచ్చిన ఓట్లను సరిచేసుకోవాలన్నారు. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లలో తేడాలు ఉంటే వివిప్యాట్‌లు లెక్కిస్తారని తెలిపారు. పోస్టల్ బ్యాలట్



ఓట్ల కౌంటింగ్‌కు వెళ్లిన ఏజెంట్లకు ఏమాత్రం అనుమానం ఉన్నా..ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చని అన్నారు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదులపై ఎక్నాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. డిక్లరేషన్ ఫామ్ తప్పకుండా తీసుకోవాలని, అనారోగ్య కారణాలతో ఏజెంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీపడొద్దని, ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు.

# మావైపే ఓటరు తీర్పు: సజ్జల

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దీమా వ్యక్తం చేసారు. టిడిపి ఇప్పటికి మేకపోతుగాంభీర్యం ప్రదర్శిస్తోందన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రజల ఎవ్వరి పక్షాన నిలిచారో స్పష్టమవుతుందన్నారు. ఓటరు తీర్పు మాకే అనుకూలమన్నారు. ఎపిలో తిరిగి సిఎం జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్న తమ నమ్మకాన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసారు. సిఎం జగన్ తాను మంచి చేస్తేనే >>2

04-6pg2exHMNWJQE.qxd:04-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1





సిక్కిం క్రాంతికారి మోర్చా నేత ప్రేమ్‌సింగ్ తమాంగ్ సోమవారం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్‌తో భేటీ దృశ్యం

# నటి హేమ హైదరాబాద్‌లో అరెస్టు

## బెంగళూరు రేవ్‌పార్టీ కేసు

**బెంగుళూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** బెంగుళూరు రేవ్‌పార్టీలో పాల్గొన్న తెలుగు క్యారెక్టర్ ఆర్టిస్ట్ హేమాను బెంగుళూరు సిసిబి పోలీసులు సోమవారం ఉదయం హైదరాబాద్‌లో అరెస్టు చేసి బెంగళూరుకు తీసుకువచ్చారు. ఈ మధ్యాహ్నం ఆమెను విచారణ చేసి ఆ తరువాత కేసి జనరల్ ఆసుపత్రికి వైద్య పరీక్షలకు తీసుకువెళ్లారు. ఆమెకు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి రక్తం, గోళ్లు తలవెంట్రుకలు, మూత్రం నమూనాలు సేకరించారు. హేమ రేవ్‌పార్టీలో డ్రగ్స్ తీసుకున్నారని నిర్ధారణ అయితే ఆమెకు జైల్ శిక్ష పడుతుంది. బెంగుళూరురేవ్ పార్టీ నిర్వహణలో ఈమె పాత్ర ఉందన్న కోణంలో సిసిబి పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో 5 మంది అరెస్టు చేశారు. రేవ్‌పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 86 మంది రిపోర్టులు సిసిబి పోలీసుల వద్ద ఉన్నాయి. నటి హేమాను ఇవాళ రాత్రి బెంగుళూరులో జడ్జి ముందు హాజరు పరచిజుడిషియల్ కస్టడీకు తీసుకోనున్నారు. ఈ కేసు పట్ల సిసిబి పోలీసుల వేట కొనసాగుతోంది.

# మావైపే ఓటరు తీర్పు: సజ్జల

>> ఓటు వేయమని ప్రజలను అభ్యర్థించారన్నారు. వారు సిఎం జగన్ నమ్మినందునే తమ పార్టీకి అఖండ విజయం దక్కుతుందన్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించారన్నారు. రాజకీయ ప్రత్యర్ధులపై చేసిన విమర్శల్లోను ఆయన పరిధి దాటలేదన్నారు. అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్,చంద్రబాబు వ్యవహరించారన్నారు. ప్రజాబలం,మన స్థయిర్యం సిఎం జగన్‌కు అండగా నిలిచా యన్నారు. కొన్ని జాతీయ సంస్థల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఘనవిజయాన్ని చూపిస్తూ ఎంపి స్థానాలకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేసాయన్నారు. ఎంపీ స్థానాలు తాము గెలుస్తామన్నారు.ప్రజలు జగన్ మాత్రమే సంక్షేమ పాలన అందించగలడనే నమ్మకంతో ఉన్నార న్నారు,కూటమి ఆరు సూత్రాలను,ఎన్నికల ప్రణాళికను అసలు ప్రజలు పట్టించుకోలేదన్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్ని తమకు అనుకూలరీతిలోనే ఉన్నాయన్నారు.గెలుస్తాం కాబట్టే తమ పార్టీలో కార్యకర్త నుంచి సిఎం జగన్ వరకు అత్యంత దీమాగా ఉన్నామన్నారు.

# జాతకాలు తేలేది నేడే

>> తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత కల్పించినట్లు ఎన్నికల సిఇఒ తెలిపారు.అభ్యర్ధులకు చెందిన వ్యక్తి కూడా అక్కడ కాపలా ఉండేందుకు వీలు కల్పించారు. ఈ ఎన్నికల్లో 2019 జనరల్ ఎలక్షన్స్‌తో పోల్చితే 2.09 శాతం పోలింగ్ పెరిగింది.గత ఎన్నికల కన్నా ఒక శాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయి..ఈ పర్యాయం అసెంబ్లీతో పోలిస్తే పార్లమెంటుకు 227 ఓట్లు అధికంగా నమోదయ్యాయి. 2014లో 78.41శాతం,2019లో 79.77శాతం నమోదైంది.ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32శాతం నమోదు జరిగింది. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించినందువలన అక్కడ ఓటింగ్ శాతం తగ్గినట్లు ఇసీ సమాచారం.లోక్‌సభ స్ధానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం ,అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సిఇఒ తెలిపారు. తుది ధృవీకరణను అనుసరించి జిల్లా వారిగా అరకులో 73.68శాతం, శ్రీకాకుళం 74.43శాతం, విజయనగరం 81.50 శాతం. విశాఖ 71.11శాతం, అనకాపల్లి 82.03శాతం, కాకినాడ 8.30శాతం. అమలాపురం 83.85 శాతం, రాజమండ్రి 80.93శాతం, నర్సాపురం 82.59శాతం.ఏలూరు 83.63శాతం, కృష్ణాజిల్లా (మచిలీపట్టణం) 84.05శాతం, ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ), 79.ప37శాతం. గుంటూరు 78.81శాతం, నర్సరావుపేట 85.65శాతం, బాపట్ల 85.48శాతం, ఒంగోలు 87.06శాతం, నంద్యాల 80.61శాతం,కర్నూలు 76.80శాతం, అనంతపురం 80.51శాతం, హిందుపురం 84.70. కడప 79.57శాతం, నెల్లూరు 79.05 శాతం, తిరుపతి 79.10శాతం, రాజంపేట 79.09శాతం, చిత్తూరు 85.77శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు. ఈ పర్యాయం ఎన్నికల్లో పెద్ద అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. అయినప్పటికి అనంతపురం, తిరుపతి, నరసరావుపేట పార్లమెంటు నియోజక వర్గాల్లోని కొన్ని అసెంబ్లీ సిగ్మెంట్లు పరిధిలో అల్లర్లు జరిగాయి.ఈ ఘటనలకు సంబంధించి పలువురు ఐఎఎస్.,ఐపీఎస్,ఎన్నికల అధికారులు,పలువురు అనుబంధ పోలీసు,రెవెన్యూ అధికారులపై బదిలీ. క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లు, మిగిలిన మూడు నియోజకవర్గాల్లో 25కుపైగా రౌండ్లులో ఓట్ల లెక్కింను ఉంటుందని ఎపి ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ తెలిపారు. 111 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు మిగతా మూడు నియోజకవర్గాల్లో సాయంత్రం 6గంటల్లోపు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు.

లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుం దన్నారు. ప్రతి అరగంటకు ఒక రౌండ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఉదయం 10గంటల కల్లా ఫలితాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు.ఆ వెంటనే ఆ రౌండు ఫలితాలు వెల్లడిస్తామన్నారు.తొలుత సైనిక దళాల్లో పనిచేసే సర్వీసు ఓటర్లుకు సంబంధించిన ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలట్ సిస్టమ్‌లో వచ్చిన ఓట్లును లెక్కించి ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లోని ఓట్లును లెక్కిస్తారన్నారు.ఆ లెక్కింపునకు అర్ధగంట కంటే ఎక్కువ సమయం పడితే ఓ వైపు వాటిని లెక్కిస్తునే 8.30 గంటలకు ఈవీఎంలు లెక్కింపు ప్రారంభిస్తారు.ఓట్లు లెక్కింపు విధానంపై కౌంటింగ్ ఏజెంట్లు,అభ్యర్ధులకు ముందుగానే అవగాహన కలిగిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్ధులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సమస్యాత్మక జిల్లాల్లో లెక్కింపు రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు.అక్కడ ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తామన్నారు. పొలింగ్ అనంతరం హింసాత్మక ఘటనలు జరిగిన జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో రాష్ట్ర డిజిపితో కలిసి పర్యటించి అక్కడి పరిస్ధితులను పరిశీలించామన్నారు. ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.

రాష్ట్రంలో ఓటింగ్ సరళి, లెక్కింపు ప్రక్రియను అనుసరించి తుది షలితాలు కౌంటింగ్ రోజున రాత్రి 8-9గంటల నడుమ విడుదల కావొచ్చునని వివరించారు. ఈ ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ తరపున సిఎం జగన్ అన్ని తానొక్కడై సిద్దం, మేమంతా సిద్దం, జైత్రయాత్ర పేరిట విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి తరపున విపక్షనేత చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్ ప్రజాగళం,జనగళం తదితరాల పేరిట విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేసారు.

ప్రధాని నరేంద్రమోడీ కూటమి తరుపున రాష్ట్రంలో మూడు పర్యాయాలు ఎన్నికల ప్రచారం చేసారు. ఎన్టీఏ కీలకనేత అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, ఇండియా కూటమి తరపున ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ కంకణాల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



గువాహతిలో వరదనీరు పెరగడంతో బడి పిల్లలు ఆ నీటిలోనే వెళ్తున్న దృశ్యం

# బెదరింపులకు పాల్పడితే కఠిన చర్యలు: డిజిపి

యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేసారు.ఇటువంటి పోస్టులను ఎవరి ప్రోద్భ లంతో పెడుతున్నారనే కోణంలో కూడా విచారణ చేస్తామన్నారు.

ఈ పోస్టులను, ఫోటోలను, వీడియోటను వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధం అన్నారు. ఈ విషయాన్ని అందరు గమనించాలన్నారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని తన ప్రకటనలో పేర్కొన్నారు ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. ఏపీలో పోలింగ్ అనంతరం కొన్ని ప్రాంతాల్లో అల్లలర్లు చెలరేగాయి. దీంతో, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ కొందరు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటు వేసింది. మరోవైపు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రత్యర్థులను బెదిరించే వ్యక్తులు కూడా లేకపోలేదు. అయితే, సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని డిజిపి హరీష్ కుమార్ గుప్తా వార్నింగ్ ఇచ్చారు.

# జోక్యం చేసుకోలేం

>> ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైఎస్సార్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైఎస్సార్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పోస్టల్ బ్యాలట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 901341
2nd Prize Rs.7000/- 99778
3rd Prize Rs.3500/-
08688 30037 39602 43160 61164
62872 69080 75606 87106 99640
4th Prize Rs.200/-
1167 2401 4599 4645 7124 7631 8107
8284 8358 8636
5th Prize Rs.100/-
0424 2964 3164 3308 3526 3766 4263
6824 7219 7286
6th Prize Rs.50/-
0060 1295 2852 4331 6232 7315 9400
0079 1395 2908 4419 6256 7440 9484
0110 1678 3099 4446 6287 7760 9568
0115 1721 3277 4461 6617 8153 9706
0353 1779 3332 4513 6680 8324 9775
0366 1785 3411 4957 6737 8478 9815
0757 1879 3492 4961 6803 8556 9822
0812 2204 3672 5231 6867 8619 9917
0934 2282 4016 5387 6926 8835 9941
0957 2338 4111 5494 7066 8844 9991
0972 2349 4117 5560 7144 9105
0974 2371 4144 5574 7180 9129
1071 2478 4156 5780 7205 9156
1129 2490 4254 6074 7265 9319
1229 2753 4326 6089 7284 9394

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 381852
2nd Prize Rs.7000/- 60232
3rd Prize Rs.3500/-
11785 20905 27457 51374 58654
74800 79252 79689 97204 99901
4th Prize Rs.200/-
2592 2617 3326 4883 4958 5675 7186
7188 8247 9178
5th Prize Rs.100/-
0167 0785 1567 3841 5097 5287 7107
8413 8601 9968
6th Prize Rs.50/-
0108 2156 3712 5103 6106 7375 8937
0252 2189 3796 5116 6126 7419 9076
0282 2492 3813 5175 6171 7435 9103
0630 2659 3853 5492 6211 7461 9184
0889 2667 4062 5500 6223 7510 9604
0922 2680 4114 5557 6451 7558 9664
0933 2771 4159 5714 6459 7632 9762
1031 2794 4196 5781 6491 7682 9859
1100 2983 4543 5789 6692 7826 9931
1102 3011 4547 5826 6707 7849 9971
1261 3067 4601 5835 6778 7876
1262 3192 4844 5978 6815 8237
1556 3313 4932 5996 6965 8289
1836 3537 4972 6018 7144 8417
1992 3689 5045 6071 7328 8725

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 155536
2nd Prize Rs.7000/- 24996
3rd Prize Rs.3500/-
19247 22901 31440 31925 36489
40666 50491 75538 86422 92875
4th Prize Rs.200/-
0695 1239 1393 2186 3337 3355 5009
5130 6381 8222
5th Prize Rs.100/-
0581 2245 2587 3232 3507 3564 4871
7768 8228 8470
6th Prize Rs.50/-
0042 1422 2333 3769 6029 7532 8855
0113 1463 2405 3815 6091 7623 9064
0173 1503 2467 3889 6152 7750 9192
0275 1569 2539 3899 6175 7777 9193
0433 1619 2673 4402 6524 7794 9214
0551 1643 2868 4473 6577 7902 9373
0584 1724 2880 4724 6681 7992 9575
0595 1768 3100 4802 6707 8149 9795
0713 1795 3111 5057 6714 8157 9840
0763 1961 3135 5165 6860 8480 9982
0938 2073 3238 5384 7051 8487
1082 2083 3259 5722 7191 8725
1118 2201 3276 5844 7268 8787
1205 2230 3413 5878 7521 8823
1218 2253 3451 5947 7527 8834

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 267723
2nd Prize Rs.7000/- 13146
3rd Prize Rs.3500/-
05460 15611 29435 30703 49184
53894 85144 86260 88116 97198
4th Prize Rs.200/-
1232 1935 3747 3832 4358 4994 6924
8828 9454 9866
5th Prize Rs.100/-
0605 0988 1211 1390 2086 3144 5234
5848 7841 9388
6th Prize Rs.50/-
0125 1223 2957 4688 6428 7236 8844
0147 1305 2972 4837 6438 7274 9000
0148 1340 3075 4889 6457 7290 9062
0246 1619 3336 4959 6501 7309 9230
0334 1649 3412 4969 6656 7502 9281
0463 2295 3631 5001 6710 7671 9297
0466 2369 3662 5270 6739 8005 9448
0533 2394 3802 5412 6831 8026 9643
0556 2413 3905 5499 6866 8027 9763
0565 2516 4173 5846 6912 8077 9909
0567 2624 4177 5934 6939 8179
0608 2746 4219 5986 7100 8191
0793 2768 4292 6075 7177 8328
0891 2837 4468 6129 7185 8498
0964 2861 4535 6277 7232 8778

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 412106
2nd Prize Rs.7000/- 49798
3rd Prize Rs.3500/-
06510 19352 26860 27305 48898
60547 66958 72422 76303 98696
4th Prize Rs.200/-
0313 0321 1375 2457 3318 4514 6794
7126 8488 9457
5th Prize Rs.100/-
0305 1541 1626 2658 3177 4285 4653
5540 6418 7614
6th Prize Rs.50/-
0102 1489 2985 4913 6547 7743 8742
0288 1860 3161 4938 6592 7788 8857
0290 1959 3169 5056 6670 7888 8926
0515 2090 3213 5061 6697 7912 9087
0578 2231 3228 5112 6701 7925 9516
0597 2261 3494 5258 6744 7979 9531
0695 2266 3811 5325 6754 7986 9704
0788 2363 3857 5351 6938 8065 9758
0833 2489 4117 5476 6950 8092 9824
1099 2583 4398 5534 7415 8345
1116 2611 4443 5814 7556 8468
1123 2654 4453 6094 7580 8483
1237 2744 4492 6147 7685 8529
1245 2820 4494 6517 7731 8724

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 795917
2nd Prize Rs.7000/- 17853
3rd Prize Rs.3500/-
08217 32111 63274 81943 85168
85566 85735 88783 98560 99238
4th Prize Rs.200/-
2011 2588 3665 5158 6866 7006 8240
8652 9636 9673
5th Prize Rs.100/-
0266 0964 1208 3131 3663 5075 6088
6927 9219 9654
6th Prize Rs.50/-
0202 1875 3318 4196 5774 7668 9369
0203 2167 3372 4238 5856 8017 9398
0207 2338 3514 4283 6113 8066 9474
0279 2392 3533 4390 6222 8165 9526
0403 2411 3681 4434 6285 8193 9602
0404 2424 3745 4438 6314 8254 9618
0414 2431 3748 4511 6345 8275 9622
0476 2563 3797 4687 6398 8363 9646
0616 2593 3836 4797 6415 8456 9698
1131 2618 3857 4936 6416 8573 9837
1265 2931 3873 4969 6847 8774
1328 2994 3884 4977 6980 8839
1440 3153 4037 5153 7126 9076
1643 3240 4049 5189 7144 9080
1703 3282 4107 5557 7320 9275

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 572322
2nd Prize Rs.7000/- 12697
3rd Prize Rs.3500/-
06003 08929 17444 27635 31090
34809 39711 57203 67297 72711
4th Prize Rs.200/-
0273 1089 1494 3927 4761 7147 7206
8658 9330 9334
5th Prize Rs.100/-
0121 0797 3715 4862 5051 5100 5581
6019 8844 9581
6th Prize Rs.50/-
0025 1621 2904 4178 5366 6296 8838
0056 1695 3140 4422 5474 6448 8960
0107 1734 3168 4677 5631 6523 9033
0168 1743 3264 4678 5655 6677 9340
0177 1752 3341 4686 5735 6703 9511
0342 1979 3358 4700 5739 6820 9542
0352 2207 3365 4734 5754 6989 9738
0364 2234 3573 4790 5784 7217 9801
0420 2343 3631 4935 5804 7272 9912
0694 2471 3817 4968 5823 7375 9926
0862 2484 3938 5055 5991 7466
1007 2552 3996 5155 6068 7677
1082 2570 4051 5165 6124 8009
1150 2614 4159 5240 6195 8333
1218 2864 4175 5251 6225 8788

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 449466
2nd Prize Rs.7000/- 14131
3rd Prize Rs.3500/-
09145 29185 38418 77340 77348
79328 86800 89807 97076 97827
4th Prize Rs.200/-
1587 2766 2809 3009 3025 4325 4583
5373 8229 8628
5th Prize Rs.100/-
1581 1940 1974 2703 4617 4650 4799
4837 5706 9912
6th Prize Rs.50/-
0137 1157 2485 3761 5820 7171 8517
0303 1245 2514 3940 5880 7281 8604
0332 1285 2816 4109 6058 7413 8620
0347 1385 2888 4143 6112 7450 8806
0431 1556 2889 4549 6146 7524 9071
0433 1564 2895 4681 6184 7568 9152
0472 1794 2920 4762 6557 7606 9242
0522 1885 2996 4780 6591 7608 9343
0626 1944 3252 5095 6749 7679 9728
0670 2190 3330 5163 6750 7769 9769
0846 2236 3335 5271 6874 7798
0907 2275 3394 5437 6942 7880
0933 2384 3468 5471 7032 8055
1010 2431 3605 5525 7035 8068
1031 2436 3623 5739 7122 8420

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.100000/- 882178
2nd Prize Rs.7000/- 66383
3rd Prize Rs.3500/-
03394 20392 21724 22487 22924
41115 66864 69245 70028 86164
4th Prize Rs.200/-
0293 2094 3692 5869 5975 5978 7217
7287 7365 8436
5th Prize Rs.100/-
0447 1305 1765 2584 3147 3679 4970
5974 6370 6820
6th Prize Rs.50/-
0038 1296 3428 5582 6643 7813 9168
0120 1536 3577 5624 6828 7868 9271
0147 2041 3659 5657 6838 7876 9448
0157 2062 3815 5715 6853 7937 9570
0185 2156 4230 5766 6860 8095 9658
0693 2162 4244 5894 6968 8359 9725
0863 2275 4380 5923 7043 8515 9791
0872 2465 4393 5983 7144 8554 9810
0914 2524 4529 6003 7169 8731 9845
0950 2666 4639 6018 7275 8796 9992
1038 2872 4758 6044 7384 8813
1045 2886 5050 6144 7404 8862
1131 3185 5232 6213 7509 8965
1189 3283 5492 6361 7539 9049
1212 3334 5575 6380 7796 9157

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.100000/- 746485
2nd Prize Rs.7000/- 35596
3rd Prize Rs.3500/-
00650 06711 09088 12925 24152
28509 39182 63613 73719 77769
4th Prize Rs.200/-
2857 3883 4127 4925 4940 7142 7627
7716 8969 9624
5th Prize Rs.100/-
1560 3010 3090 5846 7051 7159 7495
8264 9315 9549
6th Prize Rs.50/-
0013 0862 2188 3722 5630 7513 8552
0204 0926 2301 4011 5665 7597 8711
0299 0946 2302 4085 5821 7643 8749
0290 1146 2366 4171 5823 7764 8978
0400 1244 2604 4482 6064 8092 9354
0439 1284 2784 4684 6281 8111 9379
0468 1478 2894 4700 6430 8141 9571
0507 1567 2968 4769 6451 8144 9610
0508 1833 3069 4771 6712 8180 9642
0564 1927 3112 4859 6865 8290 9741
0613 1958 3287 4999 6876 8329
0717 2013 3290 5059 6978 8343
0735 2095 3472 5298 7072 8418
0749 2106 3509 5335 7105 8437
0791 2174 3608 5615 7338 8443

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 952293
2nd Prize Rs.7000/- 74955
3rd Prize Rs.3500/-
17103 28404 39658 41661 52715
63968 74447 78502 85954 96586
4th Prize Rs.200/-
1457 3417 5264 5308 5796 6393 6433
7657 8501 9810
5th Prize Rs.100/-
2000 3412 3571 4751 4995 6032 6459
7594 8466 9324
6th Prize Rs.50/-
0002 1425 3300 4939 6111 7441 9136
0008 1427 3337 4946 6203 7673 9164
0135 1435 3395 4956 6254 7834 9191
0402 1791 3597 4990 6319 7847 9196
0436 1820 3694 5128 6487 8217 9322
0476 1900 3763 5151 6588 8224 9406
0736 1906 3790 5185 6644 8641 9510
0834 2036 3808 5239 6692 8725 9679
0838 2440 3916 5330 6884 8741 9746
0862 2443 4023 5461 6982 8844 9797
0869 2492 4119 5463 7125 8899
1029 2667 4156 5581 7128 8918
1285 2834 4284 5593 7236 8962
1295 3172 4417 5730 7314 8974
1360 3243 4799 5851 7328 9080

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 816761
2nd Prize Rs.7000/- 51848
3rd Prize Rs.3500/-
16382 27204 38178 49256 51334
62494 62980 73972 84346 95839
4th Prize Rs.200/-
3196 3953 4269 4359 5445 5524 6101
7686 8846 9138
5th Prize Rs.100/-
1284 2599 2786 4292 5675 6469 6629
6684 9488 9993
6th Prize Rs.50/-
0073 1249 3634 4622 6338 8242 9432
0126 1418 3642 4690 6442 8271 9455
0273 1489 3693 4752 6607 8471 9489
0363 1772 3702 4762 6639 8508 9581
0422 1959 3744 4909 6670 8585 9600
0509 2080 3801 5213 7286 8595 9634
0650 2160 3884 5255 7346 8695 9698
0878 2213 3901 5322 7368 8969 9699
0893 2257 3905 5480 7621 9019 9752
0906 2314 4045 5513 7681 9063 9988
0943 2647 4152 5739 7895 9220
0992 2756 4308 6102 7959 9232
1020 3113 4316 6134 8014 9324
1092 3357 4369 6247 8032 9363
1099 3574 4462 6306 8127 9395

# 401 కౌంటింగ్ హాళ్లు

>> రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఇసి నియమించింది. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉంది.

ఎపిలో మొత్త 3.33 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. 26,473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26.473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేశారు. పార్లమెంటు నియోజకవర్గాలకు 2,443 ఇవిఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,446 ఇవిఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశాం. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం లెక్కింపునకు 27 రౌండ్లు పడుతుంది. ఫలితాలు వచ్చేందుకు సుమారు 9 గంటల సమయం పడుతుంది.

రాజమహేంద్రవరం, నరసాపురం లోక్‌సభలో 13 రౌండ్లు ఉన్నాయి. ఇక్కడ ఫలితాలు వచ్చేందుకు సుమారు 5 గంటలు పడుతుంది. భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్లు ఉన్నాయి. కొవ్వూరు, నరసాపురంలో 5 గంటల్లో ఫలితాలు వస్తాయి.

కౌంటింగ్ ప్రక్రియను మీడియా చిత్రీకరణ చేసుకోవచ్చు. కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదు. మీడియాకు మాత్రం నిర్దేశించిన వరకు ఫోన్లు తీసుకెళ్లవచ్చు" అని ఎంకే మీనా తెలిపారు.

కౌంటింగ్ సందర్భంగా ఎటు అనుమానాలున్నా రిటర్నింగ్ అధికారులు ఇసిని సంప్రదించవచ్చునన్నారు.

# బందోబస్తు

>> వించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించి అనుమానితులను అదుపులో తీసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రధాన రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహించారు. తెల్లవారే వరకు ఈ తనిఖీలను కొనసాగించారు. అనుమానం కలిగిన వ్యక్తులను అదుపులో తీసుకుని పోలీసు స్టేషన్లకు తరిలించారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 వేల మంది పోలీసులు కౌంటింగ్ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్త అన్ని జిల్లాల ఎస్పీలతో సమీక్షలు నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాలకు సీనియర్ ఐపిఎస్ అధికారులను ఇన్‌ఛార్జిలు నిర్వహించారు. రాష్ట్రంలో ఉననన 60 వేల మంది సివిల్ పోలీసులతో పాటు 8వేల మంది కేంద్ర సాయుధ బలగాలు, ఇతర విభాగాలకు చెందిన మరో 20 మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. 3 వేల 500 మంది కర్నాటక పోలీసులు, 4 వేల 500 మంది తమిళనాడు పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. వీరితో పలు 1,622 మంది హోంగార్డులు, మూడు వేల మంది ఎన్‌సిసి కేడెట్లు, 13 వేల 739 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, 1,614 మంది ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, 246 మంది రిటైర్డ్ పోలీసు అధికారులు విధుల్లో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటుచేశారు.

ముందుగా అనుమతి పొందిన వారిని మాత్రమే వీరిని కలిసేందుకు అనుమతి ఇస్తారు. వీరిద్దరి నివాసాల వద్ద సుమారు పది వరకు చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. ఈ చెక్‌పోస్టులు కేంద్రబలగాల పర్యవేక్షణలో ఉంటాయి. పోలింగ్ అనంతరం అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరింపు చేశారు. అల్లర్లకు కారకులుగా అనుమానించి వారిని హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. దాదాపుగా కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించే విధంగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. రాపిడ్ యాక్షన్‌ఫోర్స్ ను పెద్దసంఖ్యలో మొహరింప చేస్తున్నారు. రాయలసీమలో పలు ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలో తీసుకున్నారు. ఎన్నికల ఫలితాలను ఇళ్లలో ఉండి పరిశీలించాలని రోడ్లపైకి వస్తే అదుపులో తీసుకుంటామని హెచ్చరికలు చేశారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎట్టిపరిస్థితుల్లోను విజేతలు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించరాదని హెచ్చరికలు జారీ చేశారు. మద్యం షాపులను మూడు రోజుల పాటు మూసి వేసి ఉంచడంతో పాటు, జనాలు ఎక్కడా నలుగురికి మించి గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎపి పోలీసులకు చెందిన బెటాలియన్ బలగాలను సిద్దం చేసి ఉంచారు. ఎక్కడైనా సమస్యలు చెలరేగితే కేవలం 30 నిమిషాల్లోగా ఈ ప్రత్యేక బలగాలు ఆయా ప్రాంతాలకు చేరుకునే విధంగా ప్రణాళికలు సిద్దం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తే ఆయా నాయకులను అరెస్ట్ చేయడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.

ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా అల్లర్లు చెలరేగే విధంగా పోస్టింగ్‌లు చేస్తే వారిని వెంటనే అరెస్ట్ చేసి, అవసరం అయితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డిజిపి గుప్త హెచ్చరించారు. వాట్సప్ గ్రూపులు నిర్వహించే అడ్మిన్లు అప్రమత్తంగా ఉండి తమ గ్రూపుల్లో పోస్టింగ్‌లు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ఎవరైనా రెచ్చగొట్టే మెస్సేజ్ చేస్తే వెంటనే డిలీట్ చేయడమే కాకుండా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేనిపక్షంలో అడ్మిన్‌లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆంక్షలు, బందోబస్తు మధ్య ఉత్కంఠ వాతావరణంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి రా.10.02,
భరణి రా.10.34,
వర్జ్యం ఉ.9.05-10.35,
దు.ఉ.8.18-9.10,
2) రా.12.01-12.53
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** విందు, వినోదాల్లో చురుకుగా సాగుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**తుల :** కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారదశ చేరుకుంటాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**ధనుస్సు:** ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్థివృద్ధి చెందుతుంది. పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం.

**కుంభం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్



చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న మన్నవ మోహనకృష్ణ

## ఎన్టీఆర్‌ఫౌండేషన్‌కు 'మన్నవ' రూ.2 కోట్ల విరాళం

**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు అనుబంధ విభాగమైన ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్‌కృష్ణ రూ. 2కోట్లను విరాళంగా అందించారు. సోమవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును కలిసి చెక్కు అందజేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఎంతోమంది పేద విద్యార్థులను ట్రస్టు ద్వారా చదివిస్తు న్నారని మోహనకృష్ణ అన్నారు. విరాళం అందించిన మోహనకృష్ణను చంద్రబాబు అభినందించారు. కార్యక్రమంలో ఎన్నారై టిడిపి అధ్యక్షుడు వేమూరి రవి, ఎన్నారై గొట్టిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం పర్యావరణం,
అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ
సబ్ ఆఫీస్ విజయవాడ, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్,
విజయవాడ -520010, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం, చెన్నై.

విషయం : రొయ్యల హేచరీని స్థాపించడానికి బంగాళాఖాతం నుండి సముద్రపు నీటిని తోడేందుకు పైపు లైన్ వేయడానికి కంపార్ట్మెంట్ నెం. 973, కె. పోలవరం ఫారెస్టు బ్లాక్, రెబాక బీట్, ఎల్లమంచిలి రేంజ్లో 0.11 హెక్టార్ల మళ్లింపు కోసం ప్రతిపాదన సమర్పించిన వారు
M/s : సాయి ఆక్వా హేచరీస్
సర్ / మేడమ్

వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) సెక్షన్ 2(1) కింద కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి కోరుతూ పరివేష్ 2.0 ద్వారా 17.11.2023న స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ఆన్లైన్ ప్రతిపాదన నంబర్ FP/AP/505/438613/2023 రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత 0.11 హెక్టార్లలో మళ్లింపు కోసం వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980లోని సెక్షన్ 2(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం యొక్క సూత్రప్రాయ ఆమోదం / స్టేజ్-1 క్లియరెన్స్ ఇందుమూలంగా మంజూరుచేయబడింది. కంపార్ట్మెంట్ నెంబరు 973 కె. పోలవరం ఫారెస్టు బ్లాక్ రెబాక బీట్, ఎల్లమంచిలి రేంజ్. బంగాళాఖాతం నుండి సముద్రపు నీటిని తోడేందుకు PVC పైపు లైన్ ను ఏర్పాటుచేయడం కోసం, M/s. సాయి ఆక్వా హేచరీస్‌కి అనుకూలంగా రొయ్యల హేచరీని స్థాపించడానికి క్రింది షరతులకు లోబడి ఉంటుంది.

1. సాధారణ పరిస్థితులు:
S.No. Conditions
1.1 మళ్లించిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితి మారదు.
1.2 అటవీ భూమిలోని లేబర్ క్యాంప్ ఏర్పాటుచేయరాదు.
1.3 నికర ప్రెజెంట్ వాల్యూ (NPV) ని అప్పటి అమలులో వున్న రేటుకు చెల్లించే సమయంలో, గౌరవనీయమైన సుప్రీంకోర్టు యొక్క తుది నిర్ణయం ప్రకారం నిర్ణయించబడినట్లయితే వినియోగదారు ఏజెన్సీ NPV యొక్క భారతదేశం. అదనపు మొత్తాన్ని చెల్లించడానికి ఒక హామీని అందజేస్తుంది.
1.4 ఈ ఆమోదం కింద మళ్లింపు వ్యవధి వినియోగదారు ఏజెన్సీకి లేదా ప్రాజెక్టు జీవితానికి అనుకూలంగా మంజరుచేయబడే లీజు వ్యవధితో సహా టెర్మినస్‌గా ఉంటుంది, ఎక్కడ తక్కువగా ఉంటే అక్కడ.
1.5 ప్రాజెక్టు పనిని అమలుచేయడానికి నిర్మాణ సామాగ్రిని రవాణా చేయడానికి అటవీ ప్రాంతం లోపల అదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించబడవు.
1.6 ప్రాజెక్టు కోసం వినియోగించబడిన మొత్తం అటవీ ప్రాంతం 0.06 హెక్టార్లకు మించకూడదు.
1.7 యూసర్ ఏజెన్సీ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎటువంటి నష్టం మరియు పత్తిడిని నివారించడానికి సైట్‌లో పనిచేసే కార్మికులు మరియు సిబ్బందికి ప్రత్యామ్నాయ ఇంధనాలను అందించాలి.
1.8 అటవీ భూమిని ప్రతిపాదనలో పేర్కొన్నది కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు.
1.9 కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ప్రతిపాదన యొక్క లేఅవుట్ ప్లాన్ మార్చబడదు.
1.10 మళ్లించడానికి ప్రతిపాదించిన అటవీ భూమిని ఎట్టి పరిస్థితుల్లోను కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఏ ఇతర ఏజెన్సీకి, శాఖరు లేదా వ్యక్తికి బదిలీచేయరాదు.
1.11 ప్రక్కనే వున్న వృక్షజాలం మరియు జంతుజాలానికి ఎటువంటి నష్టం జరుగదు.
1.12 మళ్లింపులో వున్న అటవీ భూమి వివరాలను చూపుతూ మరియు "అటవీ భూమి"గా భూమి స్థితిని స్పష్టంగా పేర్కొంటూ ప్రారంభ మరియు ముగింపు పాయింట్ వద్ద ప్రదర్శన బోర్డు ఏర్పాటు చేయవలెను.
1.13 పైపులైన్ పనికి అవసరమైన అన్ని మెటీరియల్సు బయట నుండి తీసుకురావాలి మరియు రిజర్వు ఫారెస్టు లేదా రిజర్వ్ ల్యాండ్ నుండి ఎటువంటి మెటీరియల్ సేకరించకూడదు.
1.14 అండర్ గ్రౌండ్ పైపు లైన్లను సరిగ్గా కవర్చేయాలి మరియు బయట నుండి కనిపించకూడదు.
1.15 సమర్ధ అధికారి ఆమోదం మేరకు సరైన శుద్ధిచేసిన తరువాత వ్యర్థాలను విడుదలచేయాలి ఎట్టి పరిస్థితుల్లోను శుద్ధిచేసిన వ్యర్థాలను అటవీ ప్రాంతంలోకి వదలకూడదు. ఏదైనా ప్రమాదం లేదా స్పిల్ ఓవర్ సంభవించినపుడు అవసరమైన రక్షణ వుండాలి.
1.16 ఏదైనా చెట్ల నరికివేత అనివార్యమైనప్పుడు మాత్రమే చేయాలి మరియు అది కూడా అటవీశాఖ యొక్క కఠినమైన పర్యవేక్షణలో జరుగుతుంది.
1.17 రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ప్రకారం MOEF జారీచేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా మళ్లించాల్సిన అటవీ భూమి పై ఏదైనా వుంటే హక్కుల పరిష్కారాన్ని పూర్తిచేస్తుంది.
1.18 సంబంధిత డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ పర్యవేక్షిస్తారు మరియు చుట్టుప్రక్కల వున్న అటవీ ప్రాంతం పై ఎటువంటి ప్రతికూల ప్రభావం లేకుండా చూసేందుకు అవసరమైన ఉపసమన చర్యలు తీసుకుంటారు.
1.19 యూసర్ ఏజెన్సీ ప్రతిసంవత్సరం మార్చి చివరి నాటికి పైన పేర్కొన్న షరతులకు సంబంధించి వార్షిక స్వీయ సమ్మతి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించాలి. 1.20 యూసర్ ఏజెన్సీ ఈ ప్రాజెక్టుకి సంబంధించిన అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు, మార్గదర్శకాలు గౌరవనీయమైన కోర్టు ఆర్డర్ (లు) మరియు NGT ఆర్డర్ (ల) యొక్క అన్ని నిబంధనలకు లోబడి వుండాలి, ఏదైనా వుంటే ప్రస్తుతానికి ప్రాజెక్టు వర్తిస్తుంది.
1.21 పర్యావరణం అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా షరతులు వర్తించును.
1.22 ఈ షరతుల్లో దేనినైనా ఉల్లంఘిస్తే వాన్ (సంరక్షన్ ఇవాన్ సంవర్ధన్) అధినీయం 1980ని ఉల్లంఘించినట్లు అవుతుంది మరియు సంబంధిత చట్టం నియమాలు మార్గదర్శకాల ప్రకారం సూచించిన విధంగా చర్య తీసుకోబడుతుంది.
12. ప్రామాణిక పరిస్థితులు
S.No. Conditions
2.1 వర్తించదు.
S.No. Conditions
13. నిర్దిష్ట పరిస్థితులు
3.1 యూసర్ ఏజెన్సీ ఆన్లైన్లో బదిలీ చేస్తుంది, అటవీభూమియొక్క నికర ప్రస్తుత విలువ NPV ప్రతిపాదన కింద మళ్లించబడుతుంది, మంత్రిత్వశాఖ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం నం. 5-3/2011 FC(Vol-1)%06.01.2022 సంబంధిత CAMPA ఖాతాలోకి బదిలీ చేయబడతాయి.
3.2 నరికివేయవలసిన చెట్ల సంఖ్య (నిర్వహణతో సహా) 10 రెట్లు పెంచడానికి అయ్యే ఖర్చును పరిహార అడవుల పెంపకం కోసం వినియోగదారు ఏజెన్సీ నుండి గ్రహించాలి. CA గుర్తించబడిన ప్రాంతం యొక్క స్థాన వివరాలు ప్లాంటేషన్ సమ్మతి నివేదికతో పాటు అందించబడుతుంది. 3.3. మళ్లించాల్సిన అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్ అన్నీ అవసరమైన వివరాలతో e గ్రీన్విచ్ పోర్టల్లో వుండాలి మరియు GPSid తో పాటు సమర్పించబడుతుంది. 3.4 CRZ నిబంధనల ప్రకారం విధి విధానం / నియంత్రణ అవసరాలతో సహా వర్తించే చట్టం / నియమాలు/ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం / వినియోగదారు ఏజెన్సీ అవసరమైన ఆమోదాన్ని పొందాలి.
3.5 సంబంధిత డివిజనల్ ఫారెస్టు అధికారి ఆదేశాల మేరకు మళ్లించిన అటవీ భూమియొక్క సరిహద్దును ప్రాజెక్టు వ్యయంతో తగినవిధంగా గుర్తించాలి. పైన పేర్కొన్న షరతుల నెరవేర్పుపై సమ్మతి నివేదిక అందిన తరువాత వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980లోని సెక్షన్-2 (1) ప్రకారం తుది ఆమోదం కోసం ప్రతిపాదన పరిగణించబడుతుంది. అటవీ భూమి యొక్క బదిలీపై ఎలాంటి ప్రభావం వుండదు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభిస్తుంది. ఇంకా ఈ లేఖను జారీచేసిన తేదీనుండి 2 సంవత్సరాల కాలానికి ఈ సూత్ర ప్రాయ ఆమోదం చెల్లుబాటవుతుందని గమనించవచ్చు. 2 సంవత్సరాల లోపు పైన పేర్కొన్న షరతులను పాటించని సందర్భంలో సూత్రప్రాయ ఆమోదం శూన్యమైనది మరియు శూన్యమైనదిగా పరిగణించబడుతుంది.

మీ విధేయతతో....
పర్యావరణ అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

# పశ్చిమ తీర్పుకు సర్వం సిద్ధం

## మూడు వేల మంది సిబ్బందితో లెక్కింపు
## ఒంటిగంటకు దాదాపుగా ఫలితాలు
## ఆరు నియోజకవర్గాల్లో మెజారిటీపైనే పందాలు



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**ప్రభాతవార్త: నరసాపురం:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 14 నియోజకవర్గాలలో 2 పార్లమెంటు స్థానాలు కలిపి ఓట్ల లెక్కింపుకు అధికారులు సర్వంసిద్ధం చేసారు. 27 లక్షల మంది ఓటర్ల తీర్పు వెల్లడించేందుకు వారం రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్, పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ లెక్కింపు ప్రక్రియకు అవసరమయ్యే యంత్రాన్ని సిద్దంచేసుకున్నారు. ఆ సమయంకోసం వేచిచూస్తున్నారు రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను పంపే క్రమంలో రెండు మూడు రోజుల నుండి కసరత్తు చేస్తున్నారు ఒకవైపు చినుకు గాలి.... మరోవైపు టెనస్స్ టెనస్.... నడుస్తుంది. ఉండిలో ముక్కో ణపు పోటీ మిగతా 13 నియోజక వర్గాలలో ప్రధానంగా ముఖాముఖి పోటీ జరుగుతోంది. ఏలూరు ఎంపి స్థానానికి టిడిపి వైసిపి, నరసాపురం ఎంపి స్థానానికి వైసిపి బిజెపి కూటమి అభ్యర్థులు ప్రధానంగా నిలిచారు. 14 నియోజకవర్గాలపైనా ఎగ్జిట్‌పోల్స్ కూటమిదే గెలుపుగా చూపించినా వైసిపి లెక్కలు వైసిపి వారికి వున్నాయి. ఈ ఎన్నికల్లో తాడేపల్లిగుడెం నుంచి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తణుకు నుంచి పౌర సరఫ రాలశాఖా మంత్రి కా ర ు మ ూ రి నాగేశ్వరరావు, ఆచంట నుంచి మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ శ్రీరంగనాధరాజు, ఉండిలో వైసిపి రెబల్ తెలుగుదేశం నుంచి ఆఖరి క్షణంలో టిక్కెట్ తెచ్చుకొన్న రఘు రామకృష్ణంరాజు, కైకలూరు నుండి మాజీ మంత్రి కామినేని తమ జాతకాలను తెలుసుకునే రోజు నేడే. ఎవరికి వారికి గెలుస్తామనే ధీమావున్నా కొందరిలో ఎగ్జిట్‌పోల్స్ భయం లేకపోలేదు పోలింగ్ అయినప్పటి నుంచి 14 నియోజకవర్గాలలో 6 ప్రధాన నియోజక వర్గాలలో కూటమి అభ్యర్థుల మెజార్టీపైనే పందాలు జరిగాయి 82 నుండి 84శాతం పోలింగ్ జరగడంతో విన్నర్ ఎవరు అనే దానిపై చాలా మందిలో సందిగ్ధతలేకపోలేదు. పశ్చిమలో ఓట్ల లెక్కింపును రెండు ప్రధాన కళాశాలలో పెట్టారు. ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో భీమవరం, ఉండి, తాడేపల్లిగుడెం, విష్ణు కళాశాలలో ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలను అసెంబ్లీ పార్లమెంట్ ఓట్ల లెక్కింపును జరుపుతారు. ఏలూరు జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాల ఓట్లను సర్. సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో లెక్కిస్తారు. ఈ జిల్లాకు సంబంధించిన ఉంగుటూరు దెందులూరు ఏలూరు పోలవరం చింతలపూడి నూజివీడు కైకలూరు నియోజక వర్గాల ఓట్లను ఒకే ప్రాంగణంలోని వివిధ బ్లాక్‌లలో లెక్కిస్తారు ఇందుకోసం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సిబ్బందికి దిశానిర్దేశం చేసారు ఉదయం 7 గంటల నుండి లెక్కింపును ప్రారంభిస్తారు 14 టేబుల్స్ అసెంబ్లీకి మరో 14 టేబుల్స్ పార్లమెంట్‌కు ఏర్పాటు చేసారు. 16 నుంచి 21 రౌండ్లవరకు కౌంటింగ్ జరిగే అవకాశం ఉంది. ఏలూరు జిల్లాలో ప్రధానమైన ఉంగుటూరు కైకలూరు నూజివీడు నియోజక వర్గాలపై ప్రజల్లో తీర్పుకోసం ఎంతో ఉత్కంఠత నెలికొంది 14 నియోజకవర్గాలలోను తొలితీర్పు ఫలితం నరసాపురం నియోజకవర్గం వెలువడు తోంది ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య తక్కువ.

## ఇష్టానుసారం అప్పులు చేస్తూ ప్రభుత్వ అధికార దుర్వినియోగం



**అమరావతి, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ అనుంగ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని పేర్కొంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు సిఈసికి లేఖ రాశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్ఆర్‌బిఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటేసిందని తెలిపారు. ఈఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువశాతం అప్పులు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాతే చేసిందన్నారు. చేసిన అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ఆర్‌బిఐ ప్రకటన ఆధారంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మరో రూవేల కోట్ల అప్పులకు దరఖాస్తుచేసిందని తెలిపారు. బిల్లులు ముందదే చెల్లించాలన్న సిఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇపుడు తెస్తున్న రూ. 4వేల కోట్ల అప్పులు సైతం కాంట్రాక్టర్లకు చెల్లించాలని ప్రభుత్వం చూస్తోందని పేర్కొన్నారు. జూన్ 4, 2024న ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎలాంటి అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

భారత ప్రభుత్వం పర్యావరణం,
అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ
సబ్ ఆఫీస్ విజయవాడ, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్,
విజయవాడ -520010, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం, చెన్నై.

విషయం : రొయ్యల హేచరీని స్థాపించడానికి బంగాళాఖాతం నుండి సముద్రపు నీటిని తోడేందుకు పైపు లైన్ వేయడానికి కంపార్ట్మెంట్ నెం. 973, కె. పోలవరం ఫారెస్టు బ్లాక్, రెబాక బీట్, ఎల్లమంచిలి రేంజ్లో 0.07 హెక్టార్ల మళ్లింపు కోసం ప్రతిపాదన సమర్పించిన వారు
M/s : సత్య స్వరూప్ రెడ్డి ఆక్వా ఫామ్స్ (SSR ఆక్వా హేచరీ)
సర్ / మేడమ్

వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) సెక్షన్ 2(1) కింద కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి కోరుతూ పరివేష్ 2.0 ద్వారా 17.11.2023న స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ఆన్లైన్ ప్రతిపాదన నంబర్ FP/AP/Pipeline/441227/2023 రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత 0.07 హెక్టార్లలో మళ్లింపు కోసం వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980లోని సెక్షన్ 2(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం యొక్క సూత్రప్రాయ ఆమోదం / స్టేజ్-1 క్లియరెన్స్ ఇందుమూలంగా మంజూరుచేయబడింది. కంపార్ట్మెంట్ నెంబరు 973 కె. పోలవరం ఫారెస్టు బ్లాక్ రెబాక బీట్, ఎల్లమంచిలి రేంజ్. బంగాళాఖాతం నుండి సముద్రపు నీటిని తోడేందుకు PVC పైపు లైన్ ను ఏర్పాటుచేయడం కోసం, M/s. సత్య స్వరూప్ రెడ్డి ఆక్వా ఫామ్స్ (SSR ఆక్వా హేచరీ) కి అనుకూలంగా రొయ్యల హేచరీని స్థాపించడానికి క్రింది షరతులకు లోబడి ఉంటుంది.

1. సాధారణ పరిస్థితులు:
S.No. Conditions
1.1 మళ్లించిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితి మారదు.
1.2 అటవీ భూమిలోని లేబర్ క్యాంప్ ఏర్పాటుచేయరాదు.
1.3 నికర ప్రెజెంట్ వాల్యూ (NPV) ని అప్పటి అమలులో వున్న రేటుకు చెల్లించే సమయంలో, గౌరవనీయమైన సుప్రీంకోర్టు యొక్క తుది నిర్ణయం ప్రకారం నిర్ణయించబడినట్లయితే వినియోగదారు ఏజెన్సీ NPV యొక్క భారతదేశం. అదనపు మొత్తాన్ని చెల్లించడానికి ఒక హామీని అందజేస్తుంది.
1.4 ఈ ఆమోదం కింద మళ్లింపు వ్యవధి వినియోగదారు ఏజెన్సీకి లేదా ప్రాజెక్టు జీవితానికి అనుకూలంగా మంజరుచేయబడే లీజు వ్యవధితో సహా టెర్మినస్‌గా ఉంటుంది, ఎక్కడ తక్కువగా ఉంటే అక్కడ.
1.5 ప్రాజెక్టు పనిని అమలుచేయడానికి నిర్మాణ సామాగ్రిని రవాణా చేయడానికి అటవీ ప్రాంతం లోపల అదనపు లేదా కొత్త మార్గాలు నిర్మించబడవు.
1.6 ప్రాజెక్టు కోసం వినియోగించబడిన మొత్తం అటవీ ప్రాంతం 0.07 హెక్టార్లకు మించకూడదు.
1.7 యూసర్ ఏజెన్సీ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎటువంటి నష్టం మరియు పత్తిడిని నివారించడానికి సైట్‌లో పనిచేసే కార్మికులు మరియు సిబ్బందికి ప్రత్యామ్నాయ ఇంధనాలను అందించాలి.
1.8 అటవీ భూమిని ప్రతిపాదనలో పేర్కొన్నది కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు.
1.9 కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ప్రతిపాదన యొక్క లేఅవుట్ ప్లాన్ మార్చబడదు.
1.10 మళ్లించడానికి ప్రతిపాదించిన అటవీ భూమిని ఎట్టి పరిస్థితుల్లోను కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఏ ఇతర ఏజెన్సీకి, శాఖరు లేదా వ్యక్తికి బదిలీచేయరాదు.
1.11 ప్రక్కనే వున్న వృక్షజాలం మరియు జంతుజాలానికి ఎటువంటి నష్టం జరుగదు.
1.12 మళ్లింపులో వున్న అటవీ భూమి వివరాలను చూపుతూ మరియు "అటవీ భూమి"గా భూమి స్థితిని స్పష్టంగా పేర్కొంటూ ప్రారంభ మరియు ముగింపు పాయింట్ వద్ద ప్రదర్శన బోర్డు ఏర్పాటు చేయవలెను.
1.13 పైపులైన్ పనికి అవసరమైన అన్ని మెటీరియల్సు బయట నుండి తీసుకురావాలి మరియు రిజర్వు ఫారెస్టు లేదా రిజర్వ్ ల్యాండ్ నుండి ఎటువంటి మెటీరియల్ సేకరించకూడదు.
1.14 అండర్ గ్రౌండ్ పైపు లైన్లను సరిగ్గా కవర్చేయాలి మరియు బయట నుండి కనిపించకూడదు.
1.15 సమర్ధ అధికారి ఆమోదం మేరకు సరైన శుద్ధిచేసిన తరువాత వ్యర్థాలను విడుదలచేయాలి ఎట్టి పరిస్థితుల్లోను శుద్ధిచేసిన వ్యర్థాలను అటవీ ప్రాంతంలోకి వదలకూడదు. ఏదైనా ప్రమాదం లేదా స్పిల్ ఓవర్ సంభవించినపుడు అవసరమైన రక్షణ వుండాలి.
1.16 ఏదైనా చెట్ల నరికివేత అనివార్యమైనప్పుడు మాత్రమే చేయాలి మరియు అది కూడా అటవీశాఖ యొక్క కఠినమైన పర్యవేక్షణలో జరుగుతుంది.
1.17 రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ప్రకారం MOEF జారీచేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా మళ్లించాల్సిన అటవీ భూమి పై ఏదైనా వుంటే హక్కుల పరిష్కారాన్ని పూర్తిచేస్తుంది.
1.18 సంబంధిత డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ పర్యవేక్షిస్తారు మరియు చుట్టుప్రక్కల వున్న అటవీ ప్రాంతం పై ఎటువంటి ప్రతికూల ప్రభావం లేకుండా చూసేందుకు అవసరమైన ఉపసమన చర్యలు తీసుకుంటారు.
1.19 యూసర్ ఏజెన్సీ ప్రతిసంవత్సరం మార్చి చివరి నాటికి పైన పేర్కొన్న షరతులకు సంబంధించి వార్షిక స్వీయ సమ్మతి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించాలి. 1.20 యూసర్ ఏజెన్సీ ఈ ప్రాజెక్టుకి సంబంధించిన అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు, మార్గదర్శకాలు గౌరవనీయమైన కోర్టు ఆర్డర్ (లు) మరియు NGT ఆర్డర్ (ల) యొక్క అన్ని నిబంధనలకు లోబడి వుండాలి, ఏదైనా వుంటే ప్రస్తుతానికి ప్రాజెక్టు వర్తిస్తుంది.
1.21 పర్యావరణం అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా షరతులు వర్తించును.
1.22 ఈ షరతుల్లో దేనినైనా ఉల్లంఘిస్తే వాన్ (సంరక్షన్ ఇవాన్ సంవర్ధన్) అధినీయం 1980ని ఉల్లంఘించినట్లు అవుతుంది మరియు సంబంధిత చట్టం నియమాలు మార్గదర్శకాల ప్రకారం సూచించిన విధంగా చర్య తీసుకోబడుతుంది.
12. ప్రామాణిక పరిస్థితులు
S.No. Conditions
2.1 వర్తించదు.
S.No. Conditions
13. నిర్దిష్ట పరిస్థితులు
3.1 యూసర్ ఏజెన్సీ ఆన్లైన్లో బదిలీ చేస్తుంది, అటవీభూమియొక్క నికర ప్రస్తుత విలువ NPV ప్రతిపాదన కింద మళ్లించబడుతుంది, మంత్రిత్వశాఖ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం నం. 5-3/2011 FC(Vol-1)%06.01.2022 సంబంధిత CAMPA ఖాతాలోకి బదిలీ చేయబడతాయి.
3.2 నరికివేయవలసిన చెట్ల సంఖ్య (నిర్వహణతో సహా) 10 రెట్లు పెంచడానికి అయ్యే ఖర్చును పరిహార అడవుల పెంపకం కోసం వినియోగదారు ఏజెన్సీ నుండి గ్రహించాలి. CA గుర్తించబడిన ప్రాంతం యొక్క స్థాన వివరాలు ప్లాంటేషన్ సమ్మతి నివేదికతో పాటు అందించబడుతుంది. 3.3. మళ్లించాల్సిన అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్ అన్నీ అవసరమైన వివరాలతో e గ్రీన్విచ్ పోర్టల్లో వుండాలి మరియు GPSid తో పాటు సమర్పించబడుతుంది. 3.4 CRZ నిబంధనల ప్రకారం విధి విధానం / నియంత్రణ అవసరాలతో సహా వర్తించే చట్టం / నియమాలు/ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం / వినియోగదారు ఏజెన్సీ అవసరమైన ఆమోదాన్ని పొందాలి.
3.5 సంబంధిత డివిజనల్ ఫారెస్టు అధికారి ఆదేశాల మేరకు మళ్లించిన అటవీ భూమియొక్క సరిహద్దును ప్రాజెక్టు వ్యయంతో తగినవిధంగా గుర్తించాలి. పైన పేర్కొన్న షరతుల నెరవేర్పుపై సమ్మతి నివేదిక అందిన తరువాత వాన్ (సంరక్షన్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980లోని సెక్షన్-2 (1) ప్రకారం తుది ఆమోదం కోసం ప్రతిపాదన పరిగణించబడుతుంది. అటవీ భూమి యొక్క బదిలీపై ఎలాంటి ప్రభావం వుండదు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభిస్తుంది. ఇంకా ఈ లేఖను జారీచేసిన తేదీనుండి 2 సంవత్సరాల కాలానికి ఈ సూత్ర ప్రాయ ఆమోదం చెల్లుబాటవుతుందని గమనించవచ్చు. 2 సంవత్సరాల లోపు పైన పేర్కొన్న షరతులను పాటించని సందర్భంలో సూత్రప్రాయ ఆమోదం శూన్యమైనది మరియు శూన్యమైనదిగా పరిగణించబడుతుంది.

మీ విధేయతతో....
పర్యావరణ అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

## ఓటమి భయంతో ప్రభుత్వ ఉద్యోగులపై వైఎస్సార్సీ బెదరింపులు

### - అల్లర్లు సృష్టించేందుకు వైఎస్సార్సీ కుటిలయత్నాలు -'పేర్ని', 'సజ్జల'ను పోలీసులు అదుపులోకి తీసుకోవాలి: టిడిపి ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి



**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటమి భయంతో వైఎస్సార్సీ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులను కూడ బెదిరిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి పేర్ని ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక్కడ భయపడే ఉద్యోగులు, టిడిపి కార్యకర్తలు లేరని అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు టిడిపి అండగా ఉందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల, ఆయన తనయుడు ఇచ్చిన డైరెక్షన్‌లో ఆరా మస్తాన్ సర్వే ఫలితాలు వెల్లడించారని తెలిపారు. 1వ తేదీ ఆయన ఎక్కడ ఉందో చెప్పాలని సవాల్ విసిరారు. గత ఐదేళ్లుగా హింసించినా మొక్కవోని ధైర్యంతో టిడిపి నేతలు నిలబడ్డారని అన్నారు. వైఎస్సార్సీని ఛీత్కరించిన ఉద్యోగులు పోస్టల్ బాలెట్ ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. వైఎస్సార్సీ బెదిరింపులకు ఏ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భయపడరని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ జరిగేలా ఉద్యోగులు చూడాలని కోరారు.

**పేర్ని, సజ్జలను పోలీసులు అదుపులోకి తీసుకోవాలి:** దాడులు, దౌర్జన్యాలకు దిగేవారే కౌంటింగ్ ఏజెంట్‌గా వెళ్లమని 'సజ్జల' పేర్కొనటం సిగ్గుచేటని అన్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా సజ్జలను అరెస్టు చేయకపోవటం దారుణమని వ్యాఖ్యానించారు. సజ్జల, పేర్ని నాని లాంటి వ్యక్తులు బయట ఉంటే ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కావున పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్‌లో గందరగోళాన్ని సృష్టించేందుకు వైఎస్సార్సీ నేతలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

**ఎన్డీయే 'కూటమి'కి అఖండ విజయం ఖాయం:** ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించబోతోందని రాంభూపాల్‌రెడ్డి చెప్పారు. వైఎస్సార్సీ అరాచక పాలన నుంచి ఏపి ప్రజానీకానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వస్తుందని అన్నారు. ఆమేరకు ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు.

# నేతలు.. అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠ

### - వైఎస్సార్సీ, టిడిపి కూటమిలో ఎవరి ధీమాలు వారివే!
### - అనంతపురం జిల్లాలో మొదటి ఫలితం ఉరవకొండే

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎన్నికల ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం సమయానికి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానిపై ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. గెలుపు ఓటములపై అభ్యర్థుల్లో ఎవరి ధీమా వారికి ఉన్నాయి. ఇటు వైసీపీ, అటు టిడిపికూటమి నేతలు రాష్ట్రంలో తామే అధికారంలోకి వస్తామని ధీమాతో ఉన్నారు. అందుకు లెక్కలు చెబుతున్నారు. వైసీపీ వారు రాష్ట్రంలో 110-120 స్థానాలకుపైగా వస్తాయని లెక్కలు చెబుతున్నారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు కూడడా తమకు 130 స్థానాలకుపైగా వస్తాయని ధీమాతో లెక్కలు చెబుతున్నారు. ఇటీవల వెలువడిన ఎగ్జిట్ పోల్స్ కూడా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్నది ఏక పక్షంగా చెప్పలేదు. ఒక్కో ఏజెన్సీ ఒక్కో విధంగా ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది అభ్యర్థులు, రాజకీయ నాయకులు అభిమానుల్లో టెన్షన్.. టెన్షన్ నెలకొంది. ఆ టెన్షన్ ఊరికే కాదు..నరాలు తెగే టెన్షన్‌లాగా వారిలో ఉత్కంఠత నెలకొంది. మెజార్టీ అభ్యర్థులు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న లోలోపల ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు ఎన్నికల ఏజెంట్లకు ప్రత్యేక సూచనలు ఇస్తూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు డేగ కన్నుల్లాగా నిఘా వేయాలని సూచనలు ఇస్తున్నారు. అనంతపురం జిల్లాలోని ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు అనంతపురంశివారులోని జెఎన్‌టియు కళాశాలలో ఏర్పాటు చేశారు. జెఎన్‌టియుఏ కళాశాలలో అనంతపురం, రాప్తాడు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ గౌతమిశాలి నేతృత్వంలో ఓట్ల లెక్కింపుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా ఓట్ల లెక్కింపు జరగాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల ఫరిశీలకులు కూడా ఉండి ప్రత్యేక నిఘా వేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు హిందూపురం ప్రాంతంలోని బిట్ కళాశాలలో, లేపాక్షి గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశారు. బిట్ కళాశాలలో కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించి ఓట్లను లెక్కిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. లేపాక్షి గురుకుల పాఠశాలలో ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల ఓట్లలెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేస్తారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఆ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిలా ్ల ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్దం చేశారు. ఓట్ల లెక్కింపు జరిగే బిట్ కళాశాల, లేపాక్షి గురుకుల పాఠశాల ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా పోలీసు అధికారులు నిషేదాజ్ఞలు విధించారు. అదేవిధంగా అనంతపురం సమీపంలోని జెఎన్‌టియు కళాశాల సమీప ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా నిషేదాజ్ఞలు విధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాలు లాంటివిపేల ్చకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఆచార్య నాగార్జున వర్సిటీలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**అమరావతి, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ఆచార్య నాగార్జున వరిసటీలో భద్రతా ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్‌మిశ్రా, అడిష నల్ డీజీ ఎస్ బాగ్చి , జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూదీతో కలిసి పరిశీ లించారు. కౌంటింగ్ హాల్స్ వద్ద, యూనివర్సిటీ ఆవరణలో , ప్రధాన గేటు వద్ద, రహదారులపై ఏర్పాటు చేసిన బందోబస్తు ప్రణాళికను రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్‌మిశ్రా పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు.

## మంగినపూడి బీచ్‌లో యువకుడు గల్లంతు

**విజయవాడ, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణం శివారు మంగినపూడి బీచ్‌లో ఓ యువకుడు గల్లంతయ్యాడు. విజయవాడ. ఉయ్యూరుల నుంచి 9 మంది స్నేహితులు సముద్రస్నానం కోసం మంగినపూడి బీచ్‌కు వచ్చారు. ఒక్కసారిగా అలలు రావడంతో భాను అనే యువకుడు సముద్రంలో కొట్టుకు పోయాడు. భానుతో పాటు మరో వ్యక్తి కుడా కొట్టుకు పోతుండగా, స్దానిక జాలర్లు అతడిని రక్షించారు. యువకుడు మచిలీపట్టణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, భాను కొట్టుకుని పోయిన అంశంపై పొంతనలేని సమాధానం చెబుతున్నారని పోలీసులు తెలిపారు.

## ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 48లక్షలు లభ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులు దుర్గమ్మకు కానుకలను సమర్పించిన హుండీలను సోమవారం లెక్కించగా రు. 3కోట్ల 48లక్షల 33వేల 515లు లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. కానుకలుగా బంగారం 535 గ్రాములు, వెండి 7కెజిల 840 గ్రాములుకూడా భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్నా రన్నారు. ఇక విదేశీ కరెన్సీ అయిన యుఎస్ఎ డాలర్లు 601, ఇంగ్లాండ్ పౌండ్లు 5, ఒమన్ బైంసాలు 100, కెనెడా డాలర్లు 10, యుఎఇ దిర్హామ్స్ 525, కువైట్ దినార్ 1, సౌదీ రియాల్స్ 132, ఖతార్ రియాల్స్ 9, యూరోలు 10, సింగపూర్ డాలర్లు 2 హుండీ లెక్కింపుల ద్వారా లభించాయన్నారు. ఆన్‌లైన్ ఈ హుండీ ద్వారా రు. 1,31,114లు కూడా లభించాయన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖాధికారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, 1టౌన్ పోలీస్, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆల యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి సోమవారం గుంటూరుకు చెందిన పప్పుల వెంకటేశ్వర్ రు. 1,00,116ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, శేషవస్త్రం, మెమెం టోలను అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను ఆరా ధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా సోమవారం దుర్గమ్మ ఆలయంలో కె సోమశేఖర్ నేతృత్వంలో శిష్యబృందం మహాగణపతి నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!
జోనల్ కార్యాలయం : 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, ఫోన్-040-24475118 ఇ-మెయిల్ : zohydsec@pnb.co.in
దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శాఖలు/కార్యాలయాలకు దాని హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, పరీక్షలు చేయుట, కమిషనింగ్ (SITC) నిమిత్తం SIs యొక్క జాబితాలో చేర్చుకు టెండర్ కోరబడుతోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు స్థాపనతో CCTV సిస్టమ్ యొక్క SITC మరియు నిర్వహణ నిమిత్తం SIs యొక్క జాబితాలో ఏర్పాటుకు అర్హులైన SIల నుండి సీల్డు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. OEMలు మరియు వాటి CCTV ఎక్విప్‌మెంట్ బ్యాంక్‌చే జాబితాలోకి తీసుకొనడమైనది. (అనుబంధం VIIగా జతపరచడమైనది).
పంజాబ్ నేషనల్ బ్యాంక్ కేంద్ర కార్యాలయంచే అధీకృత విక్రేత (SI)/ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకపైన OEMలుగా పిలువబడతారు) అయిన సిస్టమ్స్ ఇంటిగ్రేటర్స్ (SIs) VIZ M/s సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆడియా ఇన్ఫోటెక్ లిమిటెడ్ (CPప్లస్) ఇప్పటికే జాబితాలో చేర్చబడటమైనది. అర్హతా ప్రమాణాలు (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలోని CCTV ఎక్విప్‌మెంట్ ఏరియాలు ఎమ్‌పానల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి.
ఆసక్తి గల SIs నిర్దేశిత ఫారమ్ పై వారి దరఖాస్తును ప్రత్యేక డాక్యుమెంట్‌లతో సహా 18-06-2024న సా.16.00గం. ముందు డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004కు చేరే విధంగా దాఖలు చేయవచ్చును. టెండర్ డాక్యుమెంట్‌లు మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి డౌన్‌లోడ్ చేసుకోనవచ్చు.
తేదీ: 04-06-2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# టెన్షన్‌కు నేడే తెర!

నరాలు తెగే టెన్షన్‌కు మంగళవారంతో తెర పడనున్నది. కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒక రోజు, రెండు రోజులుకాదు. వారాల తరబడి కొన్ని ప్రాంతాల వారికైతే నెలల తరబడి టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించినవారికే తెలుస్తుంది. దేశమంతా ఒక ఎత్తైతే అందులోనూ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాలపై టెన్షన్ అంతా ఇంతా కాదు. పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేశారు. పుణ్యతీర్థాలకు వెళ్లారు. మనసును మరల్చేందుకు సప్తసముద్రాలు దాటి విదేశీ యాత్రలకు పోయినవారు ఎందరో ఉన్నారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. జూన్‌నాలుగో తేదీన వెలువడే ఫలితాలపై అందరి దృష్టి. ఇంతకాలం వాటి గురించే లెక్కలు. అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్టు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు చేసుకున్న లెక్కలపైనే సందేహాలు. ఇక ఇంతకాలం సెల్‌ఫోన్లకు విరామం లేకుండాపోయింది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా పనిచేయడం, బూత్‌ల వారీగా ఓట్లు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం మళ్లీ అంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు ఇదే టెన్షన్. ఇక ఫలితాలు వెలువడే మంగళవారం గురించి ఆలోచించే కొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు. పార్టీ నేతలకు, కార్యకర్తలకు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడిన టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికెళ్లినా ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోయింది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. శనివారం దేశవ్యాప్తంగా చివరి దశ పోలింగ్ పూర్తి కావడంతో సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత వెలువడిన ఎగ్జిట్‌పోల్స్ మరింత గందరగోళం చేశాయనే చెప్పొచ్చు. ఈసర్వేలు వాస్తవికతకు ఎంత చేరువలో ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. అంచనాలు కూడా ఒక సరళిలో లేవు. కొద్ది తేడాలే కాదు. పూర్తిగా వైవిధ్యంగా ఉన్నాయి. ఒక సర్వే ఒక పార్టీ గెలుస్తుందంటూ, మరొక సర్వేకాదు ప్రత్యర్థిపార్టీ గెలుస్తుందని అంచనాలు ప్రకటించాయి. సర్వేల విషయానికి వస్తే సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్ ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్క సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేలతో అంచ నాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆయన సర్వేల కోసం అప్పట్లో జనం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ ఆ తర్వాత జరిపిన సర్వేలో ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొద్ది నెలల క్రితం జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ విషయంలో తప్ప మిగిలిన రాష్ట్రాల విషయంలో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పాయి. ఛత్తీస్‌గఢ్ ఫలితాలపైనైతే దాదాపు అన్ని సర్వేలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవికతకు చాలాదగ్గరలో ఉన్నాయి. భారత్‌లో ఈ ఎగ్జిట్‌పోల్స్ ప్రక్రియ రెండో సార్వత్రిక ఎన్నికలు జరిగిన 1957 నుంచే ప్రారంభమైంది. 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపినియన్' అనే సంస్థ ఈ సర్వే మొదటిసారిగా నిర్వహించింది. అయితే అంతకుపూర్వం 1937లో యునైటెడ్ ప్రొవెన్షియల్ ఎన్నికల్లో తమకు ఎన్ని ఓట్లు వచ్చాయనే అంచనా వేసే ప్రయత్నంకాంగ్రెస్ పార్టీ చేసింది. తమకు ఓటువేసే ప్రతి ఒక్కరూ చిన్న కర్ర తీసుకొని రావాలని కోరింది. ఓటు వేసిన అనంతరం ఆ కర్రను పోలింగ్ స్టేషన్ దగ్గరలో వేయమని చెప్పింది. ఓటింగ్ పూర్తి అయ్యాక ఆ కర్రలన్నీ లెక్కించి తమకు ఎన్ని ఓట్లు పడ్డాయో అంచనాకు వచ్చేవారు.క్రమేపీ లెక్కకు మించి సర్వేలు చేసే ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. ఏదిఏమైనా పోలింగ్ జరిగినప్పటి నుంచి కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండాలుగా వెళ్లారు. ఎవరు అడిగినా నీకే మా ఓటు అన్నారు. ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇంత తక్కువ ఎందుకు ఇస్తున్నారని నిలదీసి అందరి వద్ద తీసుకున్నారు. ఓటు ఎవరికి వేశారో మాత్రం పరమాత్ముడికే తెలియాలి. మంగళవారం కౌంటింగ్‌తో ఈ టెన్షన్‌కు తెరపడుతుంది. అప్పుడే పార్టీలు, అభ్యర్థుల జాతకాలతో పాటు, సర్వే ఏజెన్సీల వాస్తవికత కూడా వెలుగుచూస్తుంది.



ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.

మహాత్మాగాంధీ



మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుసొస్తుంది.

జాకబ్‌బ్రొడీ

# ప్రజావాక్కు



### పద్ధతిగా మాట్లాడాలి

**ఇతరుల** గురించి తేలిగ్గా మాట్లాడటమే అహంకారానికి పరాకాష్ట. ఎదుటివారిని గౌరవించకపోయిన పర్వాలేదు. కాని అపహాస్యం మాత్రం చేయకూడదు. ఎక్కడ అహంకారంఉంటుందో అక్కడ స్వార్థం తప్పకుండా ఉంటుంది. సమాజంలో మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత,అనుబంధాలు నిండుగాఉండాలంటే పరస్పర పలకరింపులు చాలాముఖ్యం. ఎంత గొప్పవాడైనా ఎంత పెద్ద పదవిలో ఉన్నా అహంకారం లేకుండా ఉంటేనే సమాజంలో గుర్తింపు వస్తుంది. అహంకారం వల్ల నష్టాలే కాని,లాభాలు ఉండవని గ్రహించాలి. మనగురించి మనం గొప్పలు చెప్పుకోవడం గొప్పకాదు. ఎదుటివాళ్లు మన గురించి మంచిగా చెప్పుకోవాలి. ఎదుటివారిని విమర్శించే ముందు మన లోపాలను మనం సరిదిద్దుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పది రూపాయల నోట్ల కొరత

**విపణిలో** రూ.10 నోట్ల చెలామణి తగ్గిపోయింది. పదినోట్ల కొరతతో మార్కెట్లో వ్యాపారులు,కొనుగోలుదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్సులు,ఆటోలలో సైతం ఈ ఇబ్బందులు ఎక్కువగా కనబడుతున్నాయి. రూ.100 లేదా రూ.50 నోటు చెల్లించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే వ్యాపారుల చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారుల చిల్లర సమస్యలతో తల పట్టుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రూ.10కు కూడా అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు డిజిటల్ చెల్లింపులవైపు మొగ్గుచూపాల్సి వస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

**రాష్ట్రవ్యాప్తంగా** ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయకపోవడంవల్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారి మాత్రం వారికి ఎలాంటి ఆదేశాలు జారీచేయలేదు.ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టుల ను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

**నిరుపేద** విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.మరికొన్నిచోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. అపరిశుభ్ర వాతావరణం,నాసిరకం సామగ్రితో విద్యార్థులు తరచూ ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ప్రాణాలకు భద్రత కల్పించండి

**నేడు** తినే ఆహారంలోకల్తీ, హోటల్స్‌లో కల్తీ ఆహారం, నాణ్యత లేని వస్తువులతో చేసిన వంటలు,అవి తినే ప్రజలు అనారోగ్య బారినపడుతున్నారు. నగరంలో అనేక హోటల్స్‌లో పాచిన కుళ్లిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తక్షణంచర్యలు తీసుకోవాలి.అలాగే ఆస్పత్రుల లో కూడా ప్రజల ప్రాణాలకు రక్షణ కరవైంది. ఇటీవలి కాలంలో ఢిల్లీలో పిల్లలఆస్పత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. అమాయక పసిపిల్లలు ప్రాణాలుకోల్పోయారు. ఇటువంటి సంఘటనలు కనుక అమెరికా లాంటి దేశాలలో జరిగితే అక్కడ చాలా తీవ్రమైన కఠినమైన చర్యలు చేపడతారు. కానీ మనదేశంలో తూతూ మంత్రంగా భావిస్తారు. నగరంలో అనేక ఆస్పత్రులు కూడా ఫైర్‌సేఫ్టీ లేకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### నిస్తేజంగా ఐక్యరాజ్యసమితి

**నిజమే** ఎన్నో ఆశలతో ఆలోచనలతో ఫామ్ అయిన ఐక్యరాజ్య సమితి కూటమి ఇవ్వాల నిష్టంగా నిస్తేజంగా నిలబడి ఉండడం వల్లనే బహుళపక్ష కూటములు ఫామ్ అయ్యాయి. స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి నాటో రూపంలో ఆకస్ రూపంలో, జి20 రూపంలో ఫామ్‌అయ్యాయి. వాటినుండే నేడు అంతర్జాతీయ బయో ఇంధన కూటమి, వంటి వాతావరణ ప్రయోజితమైన కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యువతరాన్ని నిర్వీర్యం చేయొద్దు

**లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి.**

నాదెండ్ల శ్రీనివాస్

దేశంలో ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతోంది. ఉద్యోగ, ఉపాధి కల్పన కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచ దేశాలన్నీ మనవైపే చూస్తున్నాయి. ఇవి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలుకుతున్న ప్రగల్భాలు. ప్రధాని మోడీ వల్లె వేస్తున్న వికసిత భారత్‌లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ఉపాధి అవకాశాలు బ్రహ్మాండగా మెరుగుపరిచామని కేంద్రంలోని పాలకులు అదేపనిగా చేస్తున్న ప్రచారాన్ని బట్టి బూటకమని మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఉపాధి పరిస్థితి భయంకరంగా ఉందని, నిరుద్యోగిత రేటు కీలక లేబర్ సూచీలు 2000-2018 మధ్య ఉపాధిలో దీర్ఘకాలిక క్షీణతను సూచిస్తున్నాయని,నిరుద్యోగ సైన్యంలో 83 శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మికసంస్థ,ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ తాజాగా వెల్లడించాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా రూపొందించిన ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024 ప్రకారం దేశంలో నిరుద్యోగ సమస్య యువతలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతుల్లో ఎక్కువగా ఉంది. నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 35.2 శాతం ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి అంటే రెండింతలు పెరిగినట్లు ఆ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో 62.2 శాతం పురుషుల కంటే 76.7 శాతం స్త్రీలు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. దేశంలోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని, 2019లో ఉపాధిలో కొంచెం పెరుగుదల కనిపించినా కోవిడ్ మహమ్మారి సమయంలో మళ్లీ క్షీణించిందని నివేదిక తెలిపింది. 2000లో మొత్తం ఉపాధి యువత జనాభాలో సగంమంది స్వయం ఉపాధిపొందారు. 13శాతం మందిరెగ్యులర్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మిగిలిన 37 శాతం మంది క్యాజువల్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మరోవైపు మరో దశాబ్దంలో దేశంలో యువ శ్రామిక శక్తి 70-80 లక్షలకు చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టి సారించాలని సూచించింది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగుపరచడం, కార్మిక మార్కెట్లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తోపాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది. 2012తో పోల్చితే నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే 10 యేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ యువత నుంచి 12కోట్ల ఉద్యోగాలు లాక్కొన్నారు. ప్రధాని ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మా ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించింది. అది మా ట్రాక్ రికార్డు అని ఆయన చెప్పుకున్నారు. అయితే లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తంచేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి. తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ నివేదిక ప్రకారం 2023-24లో 15 సంవత్సరాలు,అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో నిరుద్యోగ రేటు 8శాతంగా ఉంది. అంతకుముందు రెండు సంవత్సరాల్లో ఈ రేటు 7.5 నుండి రూ.7.7శాతం మధ్య నమోదైంది. ఉద్యోగాల కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య 3.7 కోట్లకు చేరింది. గత ఏడు సంవత్సరాల్లో నిరుద్యోగ రేటు 8 శాతానికిపైగానే నమోదైంది. 15నుండి 64 సంవ



త్సరాల మధ్య వయసున్న వారిలో పనిచేస్తున్న కార్మికుల రేటు 2016-17లో 46.2 శాతంగా ఉండేది. అయితే ఆ తర్వాతి మూడు సంవత్సరాల్లో ఈ రేటు 42 నుండి 44 శాతానికి పడిపోయింది. 2020-21లో ఇది మరింత తగ్గి 40 శాతానికి చేరింది. అప్పటి నుండి ఈ రేటు తగ్గుతూనే ఉంది.2023-24లో 40.4శాతంగా ఉన్న ఎల్‌పిఆర్ రేటు 2016-17తో పోలిస్తే 5.8 పర్సంటేజ్ పాయింట్లు తగ్గింది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే దేశంలో నిరుద్యోగ రేటు పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. 2019లో దేశంలో నిరుద్యోగం45సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకుంది. అయితే ఈ వాస్తవాన్ని మోడీ ప్రభుత్వం బయటికి పొక్కనివ్వలేదు. దీనికి ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ఇద్దరు అధికారులు రాజీనామా కూడా చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ 2019లో విడుదల చేసిన వివరాల ప్రకారం 2017-18లో నిరుద్యోగ రేటు 6.1శాతంగా ఉంది. ప్రభుత్వం ఎంతగా తొక్కిపట్టినప్పటికీ 2017 జులై, 2018 జూన్ కాలానికి సంబంధించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్‌సర్వే నివేదిక బయటికి వచ్చింది. ఇందులో నిరుద్యోగం భయానక స్థాయికి చేరిందని, గత 45 సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా నిరుద్యోగం పెరిగిందని ఆ నివేదిక బయటపెట్టింది. అయితే ఇప్పటి నిరుద్యోగుల్లో యువతే అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. 2022లో దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో యువత 82.9 శాతంగా ఉన్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య యువతలోనే అధికంగా ఉన్నదని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులైన యువత, మహిళల్లో ఇది ఎక్కువగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ తన తాజా నివేదికలో తెలిపింది. మొత్తం నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువత యేటా 2000లో 11.5 శాతంగా ఉంటే 2022 నాటికి 65.7శాతానికి పెరిగింది. 2022లో విడుదలైన ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం మనదేశంలో యువత నిరుద్యోగ రేటు 23.22 శాతంగా నమోదైంది. ఇది పాకిస్థాన్ (11.3 శాతం) బంగ్లాదేశ్ (12.9 శాతం) భూటాన్ (14.4 శాతం) దేశాల్లో రేటుకంటే చాలా ఎక్కువ. అదే సంవత్సరం చైనాలో నిరుద్యోగ రేటు 13.2 శాతంగా ఉంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల సంఖ్య రికార్డుస్థాయికి చేరింది. వాటిని భర్తీ చేయకపోగా అకస్మాత్తుగా రద్దు చేస్తున్నారు. సురక్షితమైన, గౌరవనీయమైన ఉపాధిని కల్పిస్తున్న సాయుధ దళాల్లో అగ్నివీర్ పేరిట నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు సైనిక పథకాన్ని తీసుకొచ్చారు. ఈ అంశాన్ని ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించడం లేదు. అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని రద్దుచేస్తామని ప్రతిపక్షాలు హామీ ఇచ్చాయి. ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించేపరీక్షల్లో అనేక అవకతవకలు జరగడం యువతలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా పరీక్షాపత్రాలు లీక్ అవ్వడం పరిపాటిగా మారింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వమే లోక్‌సభలో అంగీకరించింది. ఇదిలావుంటే ఐటి రంగంలో ఉద్యోగాల్లో భారీకోత పడుతోంది. నియామకాల సంస్థఫౌండిట్ తెలిపిన వివరాల ప్రకారం హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఐటి కోసం ఆన్‌లైన్ నియామక కార్యకలాపాలు గతసంవత్సరం 18 శాతం మేర తగ్గిపోయాయి.ఇక తెలంగాణ రాష్ట్రానికివస్తే సెకండరీ విద్య, ఆపై ఉన్నత చదువులు చదివిన యువత ఎక్కువగా నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నట్టుగా ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024లో నివేదిక వెల్లడించింది. ఈరిపోర్టు ప్రకారం15-29యేళ్ల మధ్య వయసున్నవారిలో30.3 శాతం అమ్మాయిలు, 18.3 శాతం అబ్బాయిలు మొత్తం 48.6 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు. అదే జాతీయ స్థాయిలో ఇదే కేటగిరిలో చూస్తే 65.7 శాతంగా ఉంది. రాష్ట్రంలో 2005 నుండి యువతలో నిరుద్యోగిత శాతమనేది క్రమంగా పెరుగుతోందని ఈనివేదిక తెలిపింది. 2005లో చూస్తే యువతలో 14.1 నిరుద్యోగ శాతం ఉండగా, 2012 కల్లా 14.9శాతానికి, 2019 కల్లా 34.9 శాతానికి చేరుకుంది. అదే 2022 సంవత్సరంలో 21.7 శాతానికి తగ్గుముఖం పట్టింది.అయితే 2022లో అమ్మాయిలతో పోల్చితే అబ్బాయిల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా సాధించారు. నిరుద్యోగితశాతం అబ్బాయిల్లో 18.3శాతం ఉండగా, అమ్మాయిల్లో అది 30.3శాతంగా ఉంది. 2022లో రాష్ట్రంలో 27.5 శాతం మంది యువత 'నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్స్ ఆర్ ట్రైనింగ్' కేటగిరిలో ఉన్నట్టు ఆనివేదికతెలిపింది. 2005 నుంచి 2019 మధ్యలో అది 17.9 శాతం నుంచి 34మధ్యలో ఉంది. రాష్ట్రంలో పదిహేనేళ్లకు పైబడినక్యాజువల్ వర్కర్ల నెలవారీ వేతనం విషయానికొస్తే 2022లో మగవారిది రూ.10,175లుగా, మహిళలది రూ.6,642లుగా ఉంది. దేశ భవిష్యత్‌తో ప్రధాన భూమిక పోషించాల్సిన యువతరాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. ●

# కల్తీ మాఫియాపై కఠిన చర్యలేవి?

డి. అశోక్

ఫైవ్‌స్టార్ హోటల్ నుంచి గల్లీలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వరకు స్థాయిఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో అక్కడక్కడా ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహిస్తున్న తనిఖీల్లో వెల్లడవుతున్న వాస్తవాలు నివ్వెరపరుస్తున్నాయి. టీ పొడి,పాలు,పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు,నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు,నిల్వ తీపి పదార్థాలు, హోటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకు కొన్నిస్టాల్స్‌లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చారిత్రకంగా, సాంస్కృతికంగా ఎంతో గుర్తింపు దక్కించుకున్న హైదరాబాద్ మహానగరంలో ఆహార కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇప్పటికే నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం ఆహార కల్తీలో మొదటిస్థానంలో ఉన్న హైదరాబాద్ ఆహార ప్రియులకు సుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించలేక చెడ్డపేరు తెచ్చుకుంటున్న వైనం నివ్వెరపరుస్తోంది. జిహెచ్‌ఎంసి, ఫుడ్ సేఫ్టీలోని బృందాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో నగరంలోని పెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోని డొల్లతనం బయటపడుతున్న పరిస్థితి నగరవాసులను ఆందోళన కలిగిస్తోంది. 10చోట్ల పరిశీలిస్తే కనీసం మూడు చోట్ల గడువు తీరిన ఆహార పదార్థాలు, పాడైపోయిన ఆహారం కనిపించడం ఆహారభద్రతా విభాగం అధికారులను కంగుతినేలా చేసింది. అంతేకాకుండా 80శాతం పెద్ద పెద్ద రెస్టారెంట్లలో గడువు తీరిన ఆహార పదార్థాలను, నాసిరకం వంట సామాగ్రిని వాడుతున్నట్లు గుర్తించారు. రుచికి తప్పశుచి శుభ్రతలకు చాలా హోటల్స్,రెస్టారెంట్లు ప్రాధాన్యత ఇవ్వడం లేదని టాస్క్‌ఫోర్స్ బృందాలు గుర్తించాయి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌గా నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజురోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతో పాటు రసాయనాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలా చోట్ల బిర్యానీ కల్తీ అవుతున్నట్లు గుర్తించారు. తందూరి చికెన్, చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తోంది. వంట చేసే పరిసరాల్లో ఎలాంటి శుభ్రత పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గది పరిసరాలు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు, వాటిపై కుప్పలు కుప్పలుగా బొద్దింకలు పారడం టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. అంతేకాకుండా ఆహార పదార్థాల నిల్వల్లోనూ కనీస నిబంధనలు పాటించడం లేదని నిర్ధారించారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలోపి ఒక నగరంలోని రెస్టారెంట్‌లో ఒక వ్యక్తి పెళ్లిరోజు సందర్భంగా కుటుంబంతో కలిసి మండీ బిర్యాని తిన్నారు. వాంతులు, విరేచనాలై పరిస్థితి విషమించింది. కల్తీఫుడ్‌తో ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు ఆస్పత్రి ఖర్చులు లక్ష రూపాయలు అయ్యాయి. ఒకవైపు హోటళ్ల, రెస్టారెంట్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ కొన్నిరెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పురావడం లేదు. రిఫ్రిజిరేటర్లలో ప్యాకింగ్ లేకుండా మాంసాహారాన్ని నిల్వచేయడం, కోడి, మేక మాంసంతోపాటు శాఖాహారానికి అవసరమైన వాటిని పక్కపక్కనే నిల్వ చేయడం,బూజుపట్టిన కూరగాయలు,పురుగులు పట్టినమైదా, చింతపండుసహా ఇతర పదార్థాలు,గడువుతీరిన పాలప్యాకెట్లు, లేబుల్స్‌లేని ఆహార పదార్థాలు ఎక్కువగా కనిపించాయి. వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లలో నిల్వఉంచడం, ఆర్డర్లు వచ్చినప్పుడు వేడిచేసి మాసాలాలు కలిపి ఇస్తున్నట్లు గుర్తించారు. కొరవడిన ప్రమాణాలు సగటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిరంతరం కల్తీపై నిఘా పెట్టాల్సిన అవసరం తప్పక ఉంది. ●

# సౌర విద్యుత్‌తో వ్యవసాయ ఖర్చు తగ్గింపు!

దుంగ జయరామ్

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. వ్యవసాయానికి 'వ్యయ'సాయం అవసరం. ఇప్పటికీ వ్యవసాయం చేయడమంటే కత్తిమీద సాము లాంటిదే. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయ రంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. నాణ్యమైన పంటలను అత్యంత సమర్థవంతంగా పండించాలంటే వారికి సరైన సమయంలో సరైన మొత్తంలో నీరు ఉండాలి. చాలా తక్కువ నీరు పంటలు వాడిపోవడానికి దారితీస్తాయి. మొక్కలకు పోషకాలు సరిగా అందవు. దేశం మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం ఉపయోగించబడుతుంది. నీతి ఆయోగ్ డేటా ప్రకారం గత సంవత్సరంలో దేశంలోని 14.1 కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే దాదాపు 7.3 కోట్ల హెక్టార్ల నీటిపారుదల సౌకర్యాన్ని కలిగిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భజలాల మీద ఆధారపడిఉంది. రుతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. అప్పుడు ఇక్కడ కూడా భూగర్భజలాలే శరణ్యం. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. ఈ జలాన్ని బోరుబావి నుండి మోటార్లు ద్వారా బయటకు తీసుకురావడానికి విద్యుత్ అవసరం.అన్ని ప్రాంతాలకు అన్ని రోజులలో నాణ్యమైన విద్యుత్ అందించాలంటే ప్రభుత్వాలకు కష్టంతో కూడుకున్న పని.ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులనుకనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. దీనికి సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో సూర్యున్నుండి వచ్చే సౌరశక్తి ప్రధానం. ఒక గంటలో భూమిని తాకిన సూర్యుడి నుండి వచ్చే శక్తి ప్రపంచం మొత్తం ఒక సంవత్సరంలో వినియోగించే శక్తి కంటే ఎక్కువ. పంటల పెరుగుదల, అభివృద్ధికి నీరు అవసరం. పంటలకు నీటిని సరఫరా చేసే విధానాన్ని నీటిపారుదల అంటారు. నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తిని వినియోగించడాన్నే సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ అంటారు. ఇందులో సౌర ఫలకాలు, పంపు, కంట్రోలర్లు, సెన్సార్లు, నీటి పంపిణీ నెట్‌వర్క్‌తోసహా అనేక కీలక భాగాలను కలిగి ఉంటుంది.నీటి పారుదలకు కీలకమైన మోటార్లు సౌర విద్యుత్ ద్వారా పనిచేస్తాయి. సౌర ఫలకాలు సూర్యరశ్మిని విద్యుత్‌గా మార్చుతాయి. కంట్రోలర్‌లు, సెన్సార్‌లు నేల తమ



స్థాయిలు, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పర్యవేక్షిస్తాయి. నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా సమర్థవంతమైన నీటి వినియోగాన్ని నిర్ధారిస్తాయి.పంటలకు అత్యధిక నీటిపారుదల నీరు అవసరమయ్యే ఎండాకాలంలో సౌర శక్తి సమృద్ధిగా ఉంటుంది. పగటిపూట సూర్యుడు బలంగా ఉన్నప్పుడు పొలాలకు ఎత్తైన ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేయడం ద్వారా ఈ ఉచిత శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే రైతులు భారీ లాభాలను పొందవచ్చు. దీనికి సాంప్రదాయ విద్యుత్ అవసరం లేని కారణాన విద్యుత్ కోతలతో పని ఉండదు. విద్యుత్ బిల్లులను కట్టనవసరం లేదు. పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇంధనం అవసరం ఉండదు. కావున పర్యావరణ అనుకూలమైనది. విద్యుత్ అందుబాటులేని కొండ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో నీటిపారుదల సాధ్యం చేస్తుంది. వరి పొలాలు, హార్టికల్చర్ పొలాలు, తోటలకు అనుకూలం. సౌర నీటి పంపింగ్ వ్యవస్థలు మారుమూల ప్రాంతాలలో కూడా నీటి పారుదలని సాధ్యం చేస్తాయి. మన్నిక ఎక్కువ. సౌర ఫలకాల నాణ్యత సాధారణంగా 25 నుండి 30సంవత్సరాల జీవిత కాలం ఉంటుంది. నిర్వహణ ఖర్చులు తక్కువ. చదువైన భూభాగాల నీటి వనరులున్న ప్రాంతాలకు అనువైనది. లోతైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనుకూలం. స్ప్రింక్లర్ సిస్టమ్‌లు నీటిపంపులకు శక్తినివ్వడానికి సౌరశక్తిని ఉపయోగించుకొని బిందువుల రూపంలో నీటిని పొలంలో పంపిణీ చేస్తే పెద్దవ్యవసాయ ప్రాంతాలకు అనుకూలం.బిందుసేద్యం ద్వారా నీటిని నేరుగా మొక్కలకు సరఫరా చేస్తాయి. భాష్పీభవనాన్ని తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేస్తాయి. కొండ ప్రాంతాలు,పరిమిత నీటి లభ్యత ఉన్నప్రాంతాల పంటలకు ఉపయోగకరం. శుష్క, పాక్షికశుష్క ప్రాంతాలలో ముఖ్యమైన వనరు అయిన నీటిని సంరక్షించడంలో సహాయపడుతుంది. నీటి వృధాను తగ్గిస్తుంది. భూగర్భజలాలను కాపాడవచ్చు. రైతులు దూరం నుండి నీటిపారుదల వ్యవస్థను పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. సమర్థవంతమైన, స్థిరమైన నీటి నిర్వహణను అనుమతిస్తుంది. సౌరఫలకాలు, పరికరాలతోసహా సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థ పరికరాల ఖర్చు ఎక్కువగాఉంటుంది. మేఘావృతమైన రోజులు లేదా రాత్రిసమయంలో ఈ పంపులపనితీరు తగ్గుతుంది. సౌరఫలకాలను సంస్థాపన కోసం అధిక స్థలం అవసరం కారణంగా సాగుభూమి కొంత వృధా అవుతుంది. కొంత మంది రైతులకు సోలార్ ఇరిగేషన్ ప్రయోజనాలు లేదా సాంకేతికతను ఎలా పొందాలో తెలియకపోవచ్చు. నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందరికీ ఉండకపోవచ్చు. సవాళ్లను అధిగమించడానికి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం సహకరించాలి. సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థలు భారతదేశంలో స్థిరమైన వ్యవసాయానికి మించి పరిష్కారాన్ని అందిస్తాయి. ●

# భారత్ వైపే ప్రపంచం చూపు



**లోక్‌సభ ఫలితాలపై ఉత్కంఠ**

**న్యూయార్క్, జూన్ 3:** ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా.. తాజా ఎన్నికలకు మాత్రం భారీ స్థాయిలో కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో ఢిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సిఎన్ఎన్ మొదలు బిబిసి, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

**సిఎన్ఎన్ మెగా కవరేజ్:** సార్వత్రిక సమరంలో దాదాపు 96కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఇయు జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సిఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమ, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ అసమానతలూపెరిగాయని పేర్కొంది. 'చెరగని సిరా' పేరుతో పోలింగ్ రోజున వేలిపై వేసే గుర్తు, దాని తయారీ రహస్యం వంటి అనేక అంశాలతో ప్రత్యేకంగా ఓ సుదీర్ఘ కథనం రాసింది. ఎన్నికల ప్రచారాల్లో మోడీ చేసిన ప్రసంగాలు, ముస్లింలపై ఆయన చేసిన వ్యాఖ్యలు, వాటిపై విపక్షాల స్పందనలను విశ్లేషించింది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోడీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది.

**వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్:** భారీ స్థాయిలో ఎన్నికల కసరత్తుతోపాటు నిర్వహణ ప్రక్రియలో సవాళ్లపై 'వాషింగ్టన్ పోస్టు' వరుస కథనాలను ప్రచురించింది. ఆ తర్వాత పొలిటికల్ యాక్సెస్‌పైనా స్టోరీలు ఇచ్చింది. దేశంలో మహిళలు,యువత సంప్రదాయవాదులు కారని.. వారు ఈసారి ఎటువైపు మొగ్గు చూపనున్నారనే కోణంలోనూ వార్తలు రాసింది.మోడీ బలాలు, విపక్షాల నుంచి అధికార పార్టీకి ఎదురవుతోన్న సవాళ్లు, ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీపై ప్రజల్లో అభిప్రాయం, ఎగ్జిట్ పోల్స్ వంటి వరుస కథనాలను 'న్యూయార్క్ టైమ్స్' వేసింది. ఇకపోతే లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బిబిసి' తన కథనాల్లో పలుసార్లు పేర్కొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాయని పేర్కొంది. దశాబ్దపాటు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ పాలనకు తాజా ఎన్నికలు రెఫరెండంగానే భావించవచ్చని ఫ్రెంచ్ మీడియా సంస్థ ఫ్రాన్స్ 24 తన కథనంలో అభిప్రాయపడింది. 2019 ఫలితాలతో పోలిస్తే ఈసారి బిజెపి మరింత మెరుగైన పనితీరు కనబరచనున్నట్లు ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయని అల్‌జజీరా పేర్కొంది.

**వివాదాల చైనా:** సరిహద్దు వివాదాలు కొనసాగుతోన్న వేళ.. భారత్‌లో ఎన్నికలపై చైనా మీడియా ప్రధానంగా దృష్టి సారించింది. ప్రచారంలో బీజింగ్‌పై వ్యతిరేక ప్రకటనలకు దూరంగా ఉండాలంటూ హితవు పలికింది. ప్రధాని మోడీ ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్ పర్యటించడాన్ని తప్పుపట్టింది. ఇకపోతే.. లోక్‌సభ ఎన్నికల వేళ పాకిస్థాన్ నేతల వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బిజెపి-ఆర్ఎస్ఎస్ ఓడిపోవాలని ప్రతి పాకిస్తానీ ఆకాంక్షిస్తున్నట్లు అక్కడి మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. భారత్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేసేందుకు అమెరికా ప్రయత్నం చేస్తోందంటూ రష్యా ఆరోపించింది.

**పాశ్చాత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్:** భారత ఎన్నికలపై పాశ్చాత్య మీడియా నెగెటివ్ కవరేజీని విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పికొట్టారు. భారత్‌పై తమ ప్రభావం చూపాలని వారు అనుకుంటున్నారని, అది కొత్తేమీ కాదని ఆయన మండిపడ్డారు. ఆడ్ మైండ్ గేమ్ అన్నారు. మరికొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాల కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# 'పోల్' పదనిసలు



లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా సోమవారం ముంబయిలో మోడీ మాస్కులు ధరించి స్వీట్లు తయారు చేస్తున్న బిజెపి అభిమానులు

## 15 రోజుల్లోనే థాకరే కేంద్ర ప్రభుత్వంలో చేరడం ఖాయం

### అమ్రావతి ఎమ్మెల్యే రవిరాణా



**అమ్రావతి, జూన్ 3:** శివసేన ఉద్ధవ్‌థాకరే అధిపతి మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే రానున్న 15 రోజుల్లోనే మోడీ ప్రభుత్వంలో చేరతారని అమ్రావతి ఎమ్మెల్యే రవివరాణా జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన 15 రోజుల్లోనే థాకరే మోడీ ప్రభుత్వంలో చేరిపోతారన్నారు. 15రోజుల తర్వాత మనం థాకరేను మోడీ ప్రభుత్వంలో చూస్తామని రవిరాణా అంచనా వేసారు. అమ్రావతి ఎంపిగా ఆయన భార్య నవనీత్‌రాణా పోటీచేసిన సంగతి తెలిసిందే. 2019లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన నవనీత్ ఈసారి బిజెపి టికెట్‌పై పోటీచేసారు. తన భార్య నవనీత్‌రాణా రెండులక్షల ఓట్ల ఆధిక్యంతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేసారు. నవనీత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బలవంత్ వాంఖడే, జనశక్తిపార్టీనుంచి దినేశ్ బబ్‌లపై బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. 2022 ఏప్రిల్‌లోనే ఎంవిఎ ప్రభుత్వాన్ని సవాల్‌చేస్తూ హనుమాన్‌చాలీసా పఠనం చేసారు. జూన్ నాల్గవ తేదీ తర్వాత విపక్ష నేతలు అంటే మహావికాస్ ఆగాడి, శివసేన యుబిటి, కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ ఎస్పీ నాయకులు బిపి మందులు దగ్గర పెట్టుకోవాలని, ఎందుకంటే నాల్గవ తేదీ తర్వాత వీరంతా అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని ఛలోక్తులు విసిరారు. అంతేకాకుండా ముందస్తు చర్యలుగా వైద్యులను తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని ఎగతాళి చేసారు.

## నన్ను జైలుకు పంపితే.. ట్రంప్ పరోక్ష హెచ్చరిక!



**వాషింగ్టన్, జూన్ 3:** శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారనే వ్యవహారంలో న్యూ యార్క్ కోర్టు ట్రంప్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అయితే జైలు శిక్ష ఖరారు చేస్తే తన మద్దతు దారులు జీర్ణించుకోలేకపోవచ్చని పరోక్షంగా హెచ్చరించారు. అలాగే తన అభిమానించేవారికి కూడా కొన్ని హద్దులు ఉంటాయని వ్యాఖ్యానించారు. తనని జైలుకు పంపితే రాజకీయ ప్రకంపనలు, హింసాత్మక ఘటనలు తప్పకపోవచ్చని పరోక్షంగా సంకేతమిచ్చారు. తనకు మాత్రం వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన మరోసారి ఆ పదవిని దక్కించుకోవాలని యత్నిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత ట్రంప్‌నకే కోర్టులో గట్టి దెబ్బ తగిలిన విషయం తెలిసిందే. శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారని వ్యవహారంలో న్యూయార్క్ కోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. మొత్తం 34 అభియోగాల్లో ట్రంప్ దోషిగా తేల్చింది. జులై11 న శిక్ష ఖరారు చేయనుంది. దానిపై తొలిసారి స్పందంచిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు. తనపై నేరారోపణలు, న్యాయపరమైన చిక్కుల వల్ల సతీమణి మెలానియా ట్రంప్ తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. మొత్తం కుటుంబంపైనా ఈ వ్యవహారం ప్రభావం చూపుతోందని వెల్లడించారు. ట్రంప్ దోషిగా తేలడంతో స్మార్టీ డానియల్స్ ఇంత త్వరగా తీర్పు వెలువడడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## గడువు పొడిగించేదిలేదు..వివరణ ఇవ్వాల్సిందే

### జైరామ్‌రమేష్‌కు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,జూన్ 3:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై తాను చేసిన వ్యాఖ్యలకు సాక్ష్యాలుచూపించేందుకు తనకు వారం రోజులు వ్యవధి కావాలన్న జైరామ్ రమేష్ విజ్ఞప్తిని ఎన్నికల సంఘం తిరస్కరించింది. సోమవారం రాత్రి ఏడుగంటల వరకూ ఆయనకు గడువు ఇచ్చామని, జైరామ్ రమేష్ స్పందన తెలియజేయాలని, ఆధారాలతో దాఖలుచేయాల్సి ఉంటుందని సిఇసి స్పష్టం చేసింది. హోంమంత్రి అమిత్‌షా జిల్లా అధికారులను భయపెట్టేవిధంగా ఫోన్లుచేసారన్న జైరామ్‌రమేష్ వాదనలకు సాక్ష్యాలు అవసరమని ఎన్నికల సంఘం సూచించింది. ఈ అంశానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్‌నుంచి కానీ, మరే ఇతర అధికారులనుంచి కూడా కేంద్ర సంఘానికి ఇప్పటివరకూ ఫిర్యాదులు లేవని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. జైరామ్‌రమేష్ తన ఆరోపణల్లో 150 పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని జిల్లా మేజిస్ట్రేట్లపై ఒత్తిడి తెస్తున్నారని, రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు వారే అయినందున వారిపై ఒత్తిడి తగదని ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎన్నికల ప్రక్రియసజావుగా ముగియాలని ఆయన చేసిన ఆరోపణలపై ఇప్పటివరకూ సాక్ష్యాలు అందచేయాలేదని గడువు ముగిసేలోపు వాదనలు వినిపించనట్లయితే చట్టపరంగా చర్యలకు ఉపక్రమిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. ఈనెల రెండవ తేదీవరకూ తమకు ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారినుంచి ఈతరహా ఫిర్యాదులు రాలేదని అందువల్ల ఈ ఆరోపణలకు వివరణ ఇచ్చేందుకు ఇకపై గడువు పొడిగించలేమని ఎన్నికలసంఘం స్పష్టం చేసింది. గడువులోపు సమర్పించని పక్షంలో మీ వద్ద ఆధారాలు లేకుండా విమర్శలు చేసి నట్లుగా భావించి ఎన్నికల సంఘం తగువిధంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

## భారీ వర్షాలకు శ్రీలంక అతలాకుతలం.. 15 మంది మృతి




**కొలంబో, జూన్ 3:** రుతుపవనాల ప్రభావంతో ద్వీపదేశం శ్రీలంకను భారీ వర్షాలు అతలాకులం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. భారీ వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వర్షాలకు సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. శ్రీలంకలో సుమారు 300 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలకు కురిశాయి. దీంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పలుచోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ వర్షాల కారణంగా సుమారు 15 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. రాజధాని కొలంబోసహా మొత్తం ఏడు జిల్లాల్లో ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ వర్షాలకు 4వేలకుపైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. 28 ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు చెప్పారు. వరదలకు 5 వేల కుటుంబాలకు చెందిన 19 వేల మంది నిరాశ్రయులైనట్లు పేర్కొన్నారు. రంగంలోకి దిగిన శ్రీలంక సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నట్లు అధికులు వెల్లడించారు. మరోవైపు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అత్యవసర ప్రతిస్పందన కోసం వైమానిక దళం మూడు హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచిందని వివరించారు. మరోవైపు భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా ద్వీపం అంతటా పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా పలు ప్రాంతాలకు విద్యుత్‌సరఫరాను కూడా నిలిపివేసింది.

## ఇజ్రాయెల్ పౌరులపై మాల్దీవులు నిషేధం: గాజాపై దాడుల ఎఫెక్ట్



**మాలె, జూన్ 3:** గాజాపై చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ.. నిరసనగా ఇజ్రాయెల్‌పై ద్వీపదేశం మాల్దీవులు కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ పౌరులు తమ దేశానికి రావడాన్ని నిషేధించింది. ఆదివారం నిర్వహించిన 'పాలస్తీనాకు సంఘీభావం' ర్యాలీలో మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ప్రకటించారు. ఇజ్రాయెల్ పాస్‌పోర్టు కలిగిన పౌరులు మాల్దీవులుకు రావడాన్ని నిషేధిస్తున్నామని అధ్యక్షుడి అధికార ప్రతినిధి తెలిపారు. అయితే దీనికి సంబంధించిన చట్టపరమైన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాలస్తీనాకు మాల్దీవుల సంఘీభావం పేరుతో నిధుల సేకరణ కార్యక్రమాన్ని మొయిజ్జు ప్రకటించారు. ఇక.. గతంలో 1990లో ఇజ్రాయెల్ పౌరులపై విధించిన నిషేధాజ్ఞలు 2010లో ఎత్తివేసిన విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయడంలో మాల్దీవులు ప్రతిపక్షాలు, ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ ఆ దేశ పౌరులపై నిషేధం విధించాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో అధ్యక్షుడు మొయిజ్జు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిషేధంపై ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి స్పందించారు. ఇజ్రాయెల్ పౌరులను మాల్దీవులకు వెళ్లవద్దని సూచించారు. అక్కడ ఎమైనా జరిగితే సాయం చేయటం కష్టమవుతుంది. అందుకే ఇజ్రాయెల్‌లోనే ఉండాలని తెలిపారు.

## మెక్సికో అధ్యక్ష పీఠంపై తొలి మహిళ క్లాడియా షీన్‌బామ్



**మెక్సికోసిటీ, జూన్ 3:** ఉత్తర అమెరికా దేశం మెక్సికోకు తొలిసారి మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్‌బామ్ మెజార్టీ ఓట్లతో గెలుపొందారు. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్ ఒబ్రెడార్ షీన్‌బామ్ ఎన్నికయ్యేందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో ఆమె మెజార్టీ ఓట్లతో గెలుపొంది తొలి అధ్యక్షురాలిగా పదవిని చేపట్టనున్నారు. షీన్‌బామ్ గతంలో మెక్సికో సిటీకి మేయర్‌గా కూడా పనిచేసారు. వాతావరణ శాస్త్రవేత్తగా షీన్‌బామ్‌కు మంచి పేరుంది. మెక్సికో ఎన్నికల సంఘం చేపట్టిన ఓట్లలోక్కింపులో ఆమెకు 58.3 శాతంనుంచి 60.7శాతం ఓట్లు లభించాయని తేలింది. మెక్సికో ప్రజాస్వామ్య రికార్డుల్లో ఒక మహిళా నేతకు ఈ స్థాయిలో ఓట్లు లభించడం ఇదే ప్రథమం. ప్రతిపక్ష సెనేటర్ టెక్నాలజీ పారిశ్రామికవేత్త అయిన గ్జోచిటిల్ గాల్వెజ్ విపక్ష కూటమి ప్రతినిధిగా పోటీలో ఉన్నప్పటికీ మెజార్టీఓట్లు సాధించలేకపోయారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్ మాఫియాను కట్టడిచేసేందుకుయత్నిస్తామని కొత్త అధ్యక్షురాలు చెపుతున్నారు. మెక్సికోలో డ్రగ్స్ మాఫియాలు యుద్ధాలు తరహాలో దాడులు చేసుకుంటారు. అంతేకాకుండా ప్రస్తుతం మెక్సికోలో ఎండ వేడిమి, కరువు, వాతావరణ కాలుష్యం, రాజకీయ హింస పెచ్చుమీరిపోయాయి. తాను ఇక మెక్సికోకు మొదటి మహిళా అధ్యక్షురాలిని కాబోతున్నానని, ఆమె బసచేసిన డౌన్ టౌన్ హోటల్‌నుంచి షీన్‌బామ్ సందేశం ఇచ్చారు. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్ మద్దతు తోనే 61 ఏళ్ల షీన్‌బామ్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా పూర్తిచేయగలిగారు. అంతేకాకుండా ప్రత్యర్థి గాల్వెజ్‌కు సమర్థవంతమైన సవాళ్లను విసిరారు. మెక్సికో చరిత్రలోనే ఇద్దరు మహిళలు అధ్యక్షపదవికి ప్రధాన పోటీదారులుగా రావడం ఇదే మొదటిసారి.

## పాక్ తొలి మహిళా బ్రిగేడియర్‌గా హెలెన్ మేరీ



**ఇస్లామాబాద్, జూన్3:** ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్థాన్‌లో తొలిసారి ఓ మహిళకు అరుదైన అవకాశం లభించింది. ఆ దేశ ఆర్మీ మెడి కల్ కోర్‌లో పని చేస్తున్న డాక్టర్ హెలెన్ మేరీ రాబర్ట్స్ బ్రిగేడియర్‌గా పదోన్నతి పొందారు. పాకిస్తాన్ సైన్యంలో బ్రిగేడియర్ హోదా పొందిన తొలి మహిళ, క్రైస్తవ మైనారిటీ వ్యక్తిగా రికార్డు సృష్టిం చారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. సీనియర్ పాథాలజిస్ట్ అయిన డాక్టర్ హెలెన్ సైన్యంలో 26సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. పాకిస్థాన్ గణాంకాల బ్యూరో 2021లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆ దేశ జనాభాలో ముస్లింలు 96.47 శాతం, హిందువులు 2.14 శాతం, క్రైస్తవులు 1.27శాతం, అహ్మదీ ముస్లిం లు 0.09శాతం, ఇతరులు 0.03 శాతం ఉన్నారు.

## సీనియర్ ఐఎఎస్ దంపతుల కుమార్తె ఆత్మహత్య



**ముంబయి, జూన్ 3:** మహారాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారి 27 ఏళ్ల కుమార్తె ముంబయిలోని హైరైజ్ భవనంనుంచి దూకి ఆత్మహత్యచేసుకుంది. సోమవారం తెల్లవారుతుండగా ఈదుర్ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. మహారాష్ట్ర ఐఎఎస్ అధికారి రాధిక, వికాస్ రస్తోగిల కుమార్తె లిపి రస్తోగి భవనంనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెనువెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతుండగా మృతిచెందినట్లు వైద్యులు ధృవీక రించారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న లిపి రస్తోగి భవనంలోని పదో అంతస్తునుంచి కిందికి దూకిందని తేలింది. ఆమె గదిలో ఒక లేఖను కూడా గుర్తించామని పోలీసులు తెలిపారు. హర్యానాలోని సోనేపట్‌లో లిపి లా విద్యనభ్యసిస్తోంది. పరీక్షలు వస్తున్నాయని ఆమె తీవ్ర ఒత్తిడికి లోనయినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర విద్యాశాఖలో వికాస్ రస్తోగి ప్రిన్సిపల్ కార్య దర్శిగా పనిచేస్తున్నారు. రాధికా రస్తోగి రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్య దర్శిగా ఉన్నారు. ఇదేతరహాల్లో గతంలో అంటే 2017లో మహారాష్ట్ర కేడర్ ఐఎఎస్ అధికారులు మిలింద్, మనిషా మైస్కార్‌లు తమ 18ఏళ్లకు మారుడిని పోగొట్టుకున్నారు. అతడుకూడా లిపి రస్తోగిలాగే 10 అంతస్తుల పైనుంచి దూకి చనిపోయాడు.

## ప్రధాని మోడీతో సిఎం నితీష్ భేటీ

### ఇరువురి మధ్య బీహార్ రాజకీయాలపై చర్చ



**పాట్నా, జూన్3:** ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందు జరిగిన ఈ భేటీలో బీహార్ రాజకీయాలతో పాటు ఇతర ప్రాంతాల రాజకీయ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సిఎం నితీష్ కుమార్ ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు హోంమంత్రి అమిత్ షాతో నితీష్‌కుమార్ సమావేశం కానున్నారు. ప్రధానితో సిఎం నితీశ్‌కుమార్ భేటీ వెనుక అనేక అంశాలు ఉండవచ్చని విశ్లేషకులు అంటున్నారు. బీహార్ సహా దేశవ్యాప్తంగా ఎన్డీఏ సీట్లను అంచనా వేయడం, నూతన ప్రభుత్వం ఏర్పటయ్యాక కేబినెట్‌లో జెడియు పాత్ర ఎలా ఉండనుంది? భవిష్యత్తులో రెండు ప్రభుత్వాలు కలిసి ఎలా పనిచేయాలి? అనే అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన తర్వాత సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ నుంచి పాట్నాకు తిరిగి వెళ్లనున్నారు. సిఎం నితీష్ కుమార్ ఢిల్లీ పర్యటనలో ఆయన వెంట జెడియూ రాజ్యసభ ఎంపి సంజయ్ ఝా కూడా ఉన్నారు. రేపు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఫలితాలు వెలువడనున్నాయి.

## ఫలితాలను సవాల్ చేస్తున్న ఎగ్జిట్‌పోల్స్

### ఎఐసిసి నేత సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. రేపు రానున్న ఎన్నికల ఫలితాలను ఇపుడు ఎగ్జిట్‌పోల్స్ సవాల్ చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఫలితాలకోసం వేచి చూడాల్సిందేనని సోనియా అన్నారు. జస్ట్ వెయిట్ అండ్ సీ, ఎగ్జిట్‌పోల్స్ చెపుతున్నదా నికి పూర్తి విరుద్ధంగా ఫలితాలు వస్తాయనే ఆశతో ఉన్నామని సోనియా అన్నారు. ఇండియా టివి సిఎన్ఎక్స్ ఎగ్జిట్‌పోల్ ప్రకారం నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి మొత్తం 543 స్థానాల్లో 371నుంచి 401 స్థానాలను గెలుచుకుంటుందని అంచనా వేసింది. వీటిలో బిజెపికి 319నుంచి 338 స్థానాలు వస్తాయని జోస్యం చెప్పింది. అదే జరిగితే పార్లమెంటులో ఎన్డీయే దాదాపు మూడొంతులకుపైబడి మెజార్టీతో అవతరిస్తుంది.

## భార్య గెలుపుకోసం సినీ నటుడు పొర్లుదండాలు..



**చెన్నై, జూన్ 3:** దక్షిణాది సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన రాధికా శరత్‌కమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. తమిళనాడులోని విరుద్‌నగర్ స్థానంనుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని కాంక్షిస్తూ రాధిక భర్త సీనియర్ నటుడు శరత్‌కుమార్ ప్రత్యేక పూజలుచేసారు. ఆదివారం రాత్రి విరుద్‌నగర్‌లోని శ్రీపరాశక్తి మారియమ్మన్ ఆలయాన్ని రాధిక దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసిన తర్వాత శరత్‌కుమార్ ఆలయప్రాంగణంలో పొర్లుదండాలు పెట్టారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. రాధిక తరపున ఎన్నికల ప్రచారంలోనూ ఈ నటుడు చురుగ్గా పాల్గొన్నారు. 2006లో రాధిక రాజకీయ ప్రస్థానంప్రారంభించారు. తనభర్త శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడిఎంకెలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అగ్రనాయకత్వం వారిని తొలగించింది. 2007లో ఆలిండియా సమతువ మక్కల్ కట్చి పార్టీని స్థాపించారు. ఉపాధ్యక్ష హోదాలో రాధిక సేవలందించారు. కొద్దిరోజుల క్రితమే తమ పార్టీని బిజెపిలో విలీనంచేసారు. ఈ క్రమంలోనే ఆమెకు పార్టీ టికెట్ దక్కింది. విరుద్‌నగర్ స్థానంనుంచి నటికి పోటీగా దివంగత నటుడు కెప్టెన్ విజయకాంత్ కుమారుడు విజయప్రభాకరన్ బరిలో ఉన్నారు. అన్నా డిఎంకెతో పొత్తులో భాగంగా డిఎండికె తరపున ఆయన నిలిచారు. కాంగ్రెస్‌నుంచి సిట్టింగ్ ఎంపి మాణిక్కంఠాగూర్ మరోసారి పోటీచేసారు. దీనితో ఇకనకడ త్రిముఖపోరు నెలకొంది. ఈ ఆసక్తికర పోరులో రాధికను గెలుపు వరిస్తుందో లేదో చూడాల్సిందే.

## కౌంటింగ్ వేళ బిజెపి నేతల కీలక భేటీ

### రాజకీయ పరిస్థితులపై వ్యూహాలు



**న్యూఢిల్లీ, జూన్3:** సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మరికొన్ని గంటల్లో ఫలితాలు వెలువడనున్నాయి. మూడోసారి కూడా కేంద్రంలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనావేశాయి. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలు సోమవారం కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. ఫలితాలు వెలువడనున్న తరుణంలో తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష జరిపేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు వ్యూహాలపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రధాని మోడీ నాయకత్వంలో కాషాయదళం గెలుపు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ భేటీపై బిజెపి అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. మరోవైపు ఎన్నికల ఫలితాల విడుదలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి, విపక్ష ఇండియా కూటమి నేతలు ఎన్నికల సంఘంతో ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని బిజెపి ఫిర్యాదు చేసింది. ఓట్ల లెక్కింపు వేళ అన్ని మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని ఇండియా కూటమి ఇసిని కోరింది.

## ఇంట్లో కూర్చుని తయారు చేశారా?

### ఎగ్జిట్‌పోల్స్‌పై పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ సెటైర్లు



**కోల్‌కతా, జూన్3:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన కామెంట్స్ చేశారు. ఈ ఎగ్జిట్‌పోల్స్ ను రెండునెలల క్రితమే ఇంట్లో తయారు చేశారు. అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లేవు. వీటిని రెండు నెలల క్రితమే ఇంట్లో కూర్చుని తయారు చేసి నట్లు అనిపిస్తోంది. బెంగాల్‌లో 2016, 2019, 2021లో ఎగ్జిట్ పోల్స్ ఎలా చేశారో అందరూ చూశారు. వారి అంచనాలేవీ నిజం కాలేదు. ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ప్రజాస్పందన ఈ ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను ధృవీకరిం చడంలేదు అంటూ కామెంట్స్ చేశారు. అలాగే, ఇండియా కూటమికి సంబంధించి కూడా మమత కీలక వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్‌యాదవ్, తేజస్వి యాదవ్, స్టాలిన్‌తోపాటు అన్నిచోట్ల ప్రాంతీయ పార్టీలు మెరుగైన పనితీరు కనబరుస్తాయని ఆశాభా వం వ్యక్తం చేశారు. దీంతో, ఆమె వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# జామ్ ఎంట్రెన్స్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

## - కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు



విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఐఐటి జామ్ కెమిస్ట్రీ సబెక్టులో ఉత్తమ ర్యాంకులను పొంది ఐఐటి ఇండోర్ నందు ఎం ఎస్ సి కెమిస్ట్రీ నందు ప్రవేశం పొందిన రాజ్జఇరి బంగారినీ ఐఐటి మద్రాస్ నందు ఎమ్మెల్సీ కెమిస్ట్రీ నందు ప్రవేశం పొందిన ఎం హేమలతను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు తగు రీతిలో విద్యార్థులను సన్మానించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ వి రమేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్కాన్, క్యూఆర్ కోడ్ మోసాన్ని నివారించడం ఎలా?

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

డిజిటల్ పేమెంట్లు కోట్లాది మంది ప్రజల రోజువారీ జీవితాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నప్పటికీ పేమెంట్ మోసాలకు సంబంధించిన సంఘటనలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి .వీటిలో క్యూఆర్ కోడ్ మోసాన్ని నిత్యం జరిగే ఒకానొక యుక్తిగా చెప్పవచ్చు. క్యూర్ కోడ్ మోసం పని చేస్తున్న విధానం మోసగాళ్లు మీకు మెసేజింగ్ యాప్ ద్వారా ఒక క్యూఆర్ కోడ్ చిత్రాన్ని పంపుతారు. మీ బ్యాంకు అకౌంట్‌లో ఒక ఉచిత రివార్డ్‌ను క్లెయిమ్ చేసుకోవడం కోసం అందులో వచ్చిన కోడ్‌ను స్కాన్ చేసి ఏదైనా ఒక అమౌంట్‌ను ఎంటర్ చేసి, మీ యువపిఐ పిన్‌ను ఎంటర్ చేసేలా ఆ మెసేజ్ మిమ్మల్ని ప్రేరేపించవచ్చు. తయారు చేసే యాప్‌లను కూడా మోసగాళ్లు ఉపయోగించువచ్చు .ఏరకంగా చూసినా మీ పిన్ ను ఎంటర్ చేయడమనేది మీ అకౌంట్ నుంచి డబ్బు ఖాళీ అయ్యే రీతిలో పేమెంట్ చేసేందుకు అంగీకారాన్ని తెలుపుతుంది. పేమెంట్ అందుకోవడానికి డబ్బు పంపాలనే సందేశం మీకు వచ్చిందంటే దానికి స్పందించవద్దు దానికి బదులు ఆ మోసగాడి ఫోన్ నెంబర్ ఇతర వివరాలతో ఫిర్యాదు చేసేందుకు యాప్‌లోని ఫోన్‌పే సహాయ విభాగాన్ని సంప్రదించండి. మోసాల నుంచి సురక్షితంగా తప్పించుకోవడానికి మీరు గుర్తుంచుకోవలసిన విషయాలు గోప్యమైన వివరాలను ఎన్నడూ కోరదు. ఫోన్‌పే ప్రతినిధిగా చెప్పుకునే ఎవరైనా ఇలాంటి వివరాలు కావాలని మిమ్మల్ని అడిగితే దయచేసి మీకు ఈ విషయమై ఇమెయిల్ పంపాలని కోరండి ఫోన్‌పే యాప్‌లో ఇలాంటి మోసాల గురించి ఫిర్యాదు చేయండి, లేదా కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేయండి, మీకు దగ్గరలో వున్న సైబర్ క్రైమ్ సెల్ వద్ద కూడా ఫిర్యాదు చేయవచ్చు లేదా ఆ ఫిర్యాదును హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సైబర్‌క్రైమ్.జీఓవి.ఇన్/లో ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చు సైబర్ క్రైమ్ సెల్ హెల్ప్‌లైన్‌ను 1930లో సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.

# ఘనంగా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని దండుబజార్ వద్ద అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంబోత్సవాన్ని సంఘం నూతన అధ్యక్షుడు డా.దాడి సత్యనారాయణ ట్రస్టు బోర్డు సంస్థ చైర్మన్ పెబ్బిలి రవికుమార్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యలయం ప్రారంభోత్సంలో పలువురు కమిటీ సభ్యులు కుల సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లడుతూ ఈసంఘానికి మంచి చేయాలనే లక్ష్యంతో తెలికుల కులస్థులను ఒక తాటిపైడిక తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రతి కులసభ్యులకు ఇళ్లు లేని వారికి ఇళ్లు అందించడంతో పాటు చాలా మందికి సామాజికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో 10వ తరగతి ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తన తండ్రి పేరుపైన ప్రతిభ అవార్డులతో పాటుగా నగదు సహాయం ప్రతి ఏడాది వివాహ పరిచయ వేదిక కార్తీకమాసంలో వనభోజనం, రానున్న కాలంలో ప్రభుత్వ సహాయంతో జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు కన్వీనర్ ఏర్నేటి తాతరావు కార్యదర్శులు చిత్రడ అప్పారావు పేరూరి గణేష్ కోశాధికారి ఏర్నేటి సన్యాసిరావు, ఏపీ గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ కనక సూర్య పద్మావతి లీగల్ అడ్వజర్ తెలుకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు నిర్వాసిత కాలనీలో ఇండోర్ సబ్ స్టేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి

## అఖిల పక్ష నాయకుల డిమాండ్

అగనంపూడి, జూన్ 3, ప్రభాతవార్త




గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కారణంగా సకాలంలో విద్యుత్ ఇవ్వకపోవడంతో అగనంపూడి ప్రాంత ప్రజల విద్యుత్ సమస్యలపై ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక అఖిల పక్షం నాయకులు అగనంపూడి సెక్షన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దాసరి శివశంకర్ ప్రసాద్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20గ్రామాలు, 30వేల జనాభా కలిగి ఉన్నారని ప్రభుత్వం అనుమతి పొతకాలు బ్యాంకులు కలిగి ఉన్నాయని ఇటువంటి ప్రాంతంలో ప్రత్యేక సబ్‌స్టేషన్ లేకపోవడం వల్ల విద్యుత్ లోడ్ పెరిగి మాట మాటకి టీవీలు ఫ్రిజ్ ఏసీలు ఫ్యాన్లు ఎలక్ట్రానికల్ వస్తువులు పాడైపోయి తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. వర్షాలు గత మూడు రోజుల నుంచి విద్యుత్ సకాలంలో ఇవ్వలేకపోవడంతో స్థానిక పురప్రజలు ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులు, స్థానిక వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో విద్యుత్ లేకపోవడం త్రాగడానికి నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. హుదుహుదు తుఫాన్ వచ్చినప్పుడే రెండు రోజుల్లో ఆర్‌ఈసీఎస్ సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ చేశారు. ఇప్పుడు ఏపీ ఈపీడీసీఎల్ అజమాయిసి చేస్తున్న నరే అగనంపూడిలో విద్యుత్ లేకమూడు రోజులు నుంచి ఇబ్బంది పడుతూ ఉంటే అదనపు సిబ్బంది రప్పించి విద్యుత్ సకాలంలో ఇవ్వలేకపోవడం ఇది పూర్తిగా ఏపీ ఈపీడీసీఎల్ వైఫల్యం పొందారు. కావున ఇటువంటి పరిస్థితి భవిష్యత్‌లో తలెత్తకుండా అగనంపూడి పునరావాస కాలనీలో ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఏఈఐ దాసరి శివశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ వినతిపత్రంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోకాడ రాము సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంతోట అప్పారావు అమర పిన్ని గోవిందా వైస్సార్సీపీ నాయకులు కొలిపాక అప్పారావు తోటడా చంద్రమౌళి జనసేన నాయకులు విందుల నారాయణరావు, అమరమిన్ని సోమేశ్వరరావు బీజేపీ నాయకులు కోసూరి తాతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దానబాల అప్పలనాయుడు అగనంపూడి లైన్స్ క్లబ్ ప్రతినిధి మారా మస్తాన్ రెడ్డి, నిర్వాసిత నాయకులు బలిరెడ్డి అప్పలనాయుడు సబ్ ఇంజనీర్ బి వి జయరాజ్ పాల్గొన్నారు.

# సేవలతోనే సంతృప్తి..

## - కిరీటిబాబు జన్మదిన వేడుకల్లో కంచర్ల అచ్చుతరావు

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



ప్రముఖ నిర్మాత ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు చిన్న కుమారుడు కిరీటి బాబు పుట్టిన రోజు వేడుకలు సోమవారం సిరిపురం వుడా బాలల థియేటర్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా అచ్యుతరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి లభి స్తుందని ఆయన అన్నారు. యువకులకు క్రీడల్లో ప్రోత్సాహం కోసం క్రికెట్ టోర్నమెంట్లు కూడా నిర్వ హిస్తున్నా మన్నారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు నిరంతరం కొనసాగుతాయి అని పేర్కొ న్నారు. పలు ప్రాంతాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. ముందుగా 2001నుంచి సాయిరాం సేవా సమితి ద్వారా సేవలను విస్తరింపచేసామని ఆయన చెప్పారు. ఇక ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ బ్యానర్లో ఉపేంద్ర గాడి అద్దా సహా ఆరు సినిమాలు తీస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం ఆయన కుమారుడు కిరీటి బాబు చేత కేకు కట్ చేయించి పుట్టిన రోజు వేడుకలఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ప్రముఖులు కళాకారులు కిరీటి బాబుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కంచర్ల కుమారుడు సినిమా హీరో ఉపేంద్ర బాబు, టిడిపి నేత దాడి సత్యనారాయణ, డైరెక్టర్ యూ కుమార్, సింహాచలం దేవస్థానం ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో ... నలుగురికి తీవ్ర గాయాలు

రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో సోమవారం పిచ్చికుక్క దాడిలో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. జడ్డంగి గ్రామానికి చెందినపోతుల మల్లికాంబ (30)సం.లు, కోనా గణేష్ (24)సం .జి. అప్పలరాజు (35)సం., చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన ఎస్.కుమార్ (42)సం.వీరిని పిచ్చికుక్క కరవడంతో జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వెళ్లారు. స్టాఫ్‌నర్స్ శిరీష నలుగురికి టిటి ఇంజక్షన్లు, ఎఆర్వీ ఇంజక్షన్లు చేసి అడ్డతీగల సిహెచ్‌సికి రిఫర్ చేసారు. అక్కడ హెమోగ్లోబిన్ ఇంజక్షన్లు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ శిరీష, ఎఎన్ఎం. కె.కుమారి వైద్యసేవలను అందించారు.

# పాడేరులో ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

## పోలీసులు కఠిన ఆంక్షలు - జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు - పాడేరులో ట్రాఫిక్ ఆంక్షలు - పోలీసు బలగాల ఆధీనంలో డిగ్రీకళాశాల ప్రాంగణం

పాడేరు, జూన్ 3, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పాడేరు, అరకు నియోజకవర్గాలకు సంబందించిన ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఓట్ల లెక్కింపులో ఎన్నికల కమీషన్ నిబంధనలు మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత ఆధ్వర్యంలో పాడేరు.అరకు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపుకు అన్ని సిద్ధం చేసారు. ఓట్ల లెక్కింపు సంతర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటలను జరగకుండా ఉండేందుకు డిగ్రీకళాశాల వద్ద మూడంచెల భద్రతను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో పాడేరు ఎఎస్పి ధీరజ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. కౌంటింగ్ సమయంలో పోటీ చేసే అభ్యర్ధులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పర్యవేక్షలు, జనరల్ ఏజెంట్లు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది, మీడియా ప్రతినిధుల తప్పా కౌంటింగ్ ప్రాంతానికి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకున్నారు. గురింతపు కార్డులు ఉన్నా వారేతప్పా కార్డులేని వారికి అనుమతులు లేవు. అలాగే పాడేరు సినిమా హాలు సవటర్ నుంచి డిగ్రీకళాశాలకు వెళ్లే రహదారి అంతా చాపర్స్‌ను ఏర్పాటు చేసి పోలీసులను బందో దస్తు ఏర్పాటు చేసారు. అలాగే సుంద్రుపుట్టు రహదారి కూడా పోలీసుల చాపర్స్ ఏర్పాటు చేసి బందో బస్తును నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ సమయంలో పాడేరు పట్టణం అంతా పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు. రాష్ట్రంలో జరిగిన అల్లర్లను దృష్టిలో పెట్టుకుని పాడేరు పట్టణాన్ని పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నట్టు అయింది. కౌంటింగ్ అయిన తర్వాత కూడా గెలిచిన అభ్యర్ధుల విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు పోలీసులు అనుమతులు నిరాకరించారు.





అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పాడేరు పట్టణంతో పాటు ఇతర గ్రామాల్లో కూడా ఐదుగురు కంటే ఎక్కువగా ఉన్నా వారిపై చట్టరిత్యాచర్యలు తీసుకోవడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను ఎవరు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. పాడేరులో తొలి సారిగా అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు నిర్వహించడంతో ఎక్కడా ఎటువంటి ఘటనలు జరగకుండా అనుక్షణం అప్రమత్తంగా ఎన్నికల అధికారులు భద్రతా సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. కౌంటింగ్ సెంటర్‌లోకి అభ్యర్థులుకౌంటింగ్ సిబ్బంది వెళ్లడానికి ప్రత్యేకంగా బారికేండ్లను అధికారులు ఏర్పాటు చేసారు. ఎవరికైతే ఏ దారిలో వెళ్లాలో అదేదారిలో వెళ్లాలే తప్పా వేరే మార్గంలో వెల్లడానికి వీలు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఏదిఏమైనా పాడేరులో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.

### పోలీసులు కఠిన ఆంక్షలు:-

### జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్

ఈనెల 4వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనున్న పాడేరు, అరకు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపులో భాగంగా ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బంధీగా ఎన్నికల నిబందనలు అమలు చేస్తున్నామని దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి ప్రశాంతంగా ఎన్నికలు ముగిసేలా సహకరించాలని పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. పాడేరు ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్‌కుమార్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎటువంటి వారైనా నిబందనలు అతిక్రమిస్తే తక్షణ కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కౌంటింగ్ రోజూ అల్లూరి సీతరామరాజు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా జిల్లా కలెక్టర్ జిల్లా రిటర్నింగ్ అధికారి 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారని ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగానేకాకుండా పాడేరులో 144 సెక్షన్ అమలు లో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు తొలగించే వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. దీంతో పాడేరు పట్టణంలో నే కాకుండా గ్రామాల్లో కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడి ఉండరాదని సమావేశాలు పెట్టరాదని ఒకవేళ ఈ కౌంటింగ్‌లో ఏ అభ్యర్ధిగా గెలిచినా ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని అలాగే గ్రామాల్లో సైతం ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని అలాగే ఎవరైనా పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ హెచ్చరించారు నాల్గవ తేదీన జరగబోయే కౌంటింగ్‌నకు పోటీ చేసే అభ్యర్ధులు, ఆయా పార్టీల ఏజెంట్లు తప్పా ఇతర ప్రాంతాల చుట్టు ప్రక్కల నుంచి పాడేరు పట్టణానికి ప్రజలెవ్వరూ రాకూడదని నవీన్‌కుమార్ స్పష్టం చేసారు. కౌంటింగ్‌లోకి అభ్యర్ధులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది మాత్రమే రావడానికి అనుమతులు ఉన్నాయన్నారు. రాష్టంలో జరిగిన కొన్ని సంఘటనలు వలన కొన్నికఠన చర్యలు తీసుకోవలసి వస్తుందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో కూడా ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. అలాగే గ్రామాల్లో కూడా ఒకే చోట ప్రజలు గుమిగూడి ఉండరాదని అలా ఉంటే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుం దన్నారు. కౌంటింగ్‌లో గెలిచిన అభ్యర్ధులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవని దీనిని ఎవరూ అతిక్రమించరాదన్నారు. అలాగే ఎక్కడా మందుగుండు సామాగ్రి కాల్చడానికి కూడా అనుమతులు లేవన్నారు. కౌంటింగ్ అనంతరం ఎవరి ఇంటి వద్ద వారే ఉండాలని హెచ్చరించారు.


### పాడేరు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు:-

కౌంటింగ్ రోజు మంగళవారం పాడేరు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. అరకు, పెదబయలు, ముంచంగిపుట్టు నుండి విశాఖపట్నం, జి.మాడుగుల వెళ్లవలసిన వాహనదారులు అడారిమెట్ట వద్ద నుండి వంతాడపల్లి మీదుగా వెళ్లాలని ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. జి.మాడుగుల నుండి విశాఖపట్నం, అరకు వెల్లవలసిన వాళ్లు పాడేరు కాన్వెంట్ పాఠశాల మీదుగా నక్కలపుట్టు నుండి వెళ్లవలసి ఉంటుందన్నారు. విశాఖపట్నం నుంచి అరకు, పెదబయిలు వెళ్ల వలసిన వాళ్లు నక్కలపుట్టు నుండి కాన్వెంట్ స్కూల్ మీదుగా వెళ్లాలని అలాగే హెవీలోడు వెహికల్స్ జూన్ 3వ తేదీ నుంచి 4వ తేదీ వరకూ పాడేరు ఘాట్ రోడ్డు నుండి రావడానికి అనుమతులు లేవని ఈ నింబందనలు అతిక్రమించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ హెచ్చరించారు. సిమెంట్ లారీలు ఇతర హెవీ వెహికల్స్ సోమ, మంగళవారాల్లో రాకుండా ఉండాలని ఆయన సూచించారు. అరకు నుంచి వచ్చే పార్టీ అభ్యర్ధులు, ఏజెంట్లు వాహనాలు అడారిమెట్ట నుంచి వంతాడపల్లి మీదుగా పాడేరు ఎంపిడిఓ జంక్షన్ వద్దకుఉ వచ్చి అక్కడ నుంచి వాహనాలకు టిటిడి కళ్యాణమండపం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసి అక్కడ నుంచి నడుచుకుంటూ డిగ్రీ కాలేజీ కౌంటింగ్ కేంద్రాల వద్దకు రావాలని అలాగే పాడేరు అభ్యర్ధులు డిగ్రీకాలేజీ రోడ్డులో నెంబర్ 1 స్కూల్ ప్రాంతంలో పార్కాంగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఏజెంట్లకు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాహనాలు పార్కింగ్‌కు ఏర్పాటు చేసామని వారితో పాటు పోలీస్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బందికి అక్కడే పార్కింగ్ ఏర్పాటు చేసామని దీనికి అందరూ సహకరించాలన్నారు. ఎట్టి పరిస్థితలో వాహనాలను అనుమతించమని పార్కింగ్ ప్రదేశంలోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఎజెంట్ల వాహనాలకు ఎటువంటి సమస్యలు రాకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అయితే దీనికి ప్రజలు సహకారం ఉండాలన్నారు.

### గుర్తింపు కార్డులు ఉంటేనే అనుమతి:-

ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో వెళ్లడానికి రిటర్నింగ్ అధికారి లేదా ఎన్నికల కమీషన్ ఇచ్చిన గుర్తింపు కార్డులతో రావాలని గుర్తింపు కార్డులు లేని వారిని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబడదని ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ స్పష్టం చేసారు. అభ్యర్ధులకు, జనరల్ ఏజెంట్లకు, కౌంటింగ్ సిబ్బందికి ఇచ్చిన గుర్తుం పుకార్డులతో ఖచ్చితంగా రావాలని కార్డులు లేకపోతే ఎవరికీ అనుమతులు లేవన్నారు. మీడియాకు సెల్‌ఫోన్‌లో అనుమతులు లేవన్నారు. ఈ సమావేశంలో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్ధుల అపూర్వ కలయిక..



కశింకోట, జూన్ 3, ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక మధుర జ్ఞాపకాలతో ఆనందపరవశం నిండింది. ఆదివారం తాళ్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు యశోద వేణు మధువరావు, పట్నాల సత్యారావు, కుందెం గౌరీలు ఆధ్వర్యంలో మండలంలోని తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఒక్కచోట చేరారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ఉబ్బి తబ్బిబయ్యారు. అప్పటి గురువులు అమీర్ మాస్టర్, రమేష్ మాస్టర్, చల్లరావు మాస్టర్ లను ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. గ్రూప్ ఫోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పదిజలం చేసుకున్నారు. కార్యక్రమంల్లో అప్పటి ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చెందడానికి చంద్రబాబు అవసరం ఉంది

## టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి

విశాఖపట్నం, జూన్3 ప్రభాతవార్త



అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ విశాఖపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితిసభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం శ్రీవెంకటేశ్వరస్వామికి 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట మీద కొలువైన వెంకటేశ్వరస్వామికి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పదవీ భాధ్యతలు చేపట్టాలని స్వామివారిని ప్రార్థిస్తూ చంద్రబాబు గోత్రనామాలతో అభిషేకం జరిపించి101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.చక్రవర్తి మాట్లాడుతూ ఈనెల 4న వెలువడబోయే ఎన్నికల ఫలితాల్లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ, భీమిలి ఎమ్మెల్యేగా గంటాశ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యేగా పల్లాశ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యేగా వెలగపూడిరామకృష్ణ బాబు, విశాఖ ఎంపిగా శ్రీభరత్‌లు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని శ్రీ స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జిలు గందాసత్య అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటితో రాష్ట్రానికి విముక్తి

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్



విశాఖపట్నం, జూన్3 ప్రభాతవార్త

నేటితో రాష్ట్రం విముక్తి చెందుతుందని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్ తెలిపారు. 140కిపైగా ఎమ్మెల్యే సీట్లులో టీడీపీ-జనసేన-బీజేపీ విజయ దుందుబి మోగిస్తుందని తెలిపారు. ఇప్పటికే దాదాపు అన్ని సర్వేలు ఎన్డీయే కూటమిదే విజయమని తేల్చేసాయి అని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వస్తూన్నాయని తెలియజేశారు.

# 'ఫీల్' వ్యక్తం చేయలేని 'ఢీల్' నేతలు..!

## పార్టీల గెలుపు, ఓటములపై తప్ప(ని)క 'స్థబ్ధత'



కొయ్యూరు, జూన్3, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ముగిసి దాదాపు నెలరోజులు గడిచి, ఎట్టకేలకు కౌంటింగ్ కౌంట్‌డౌన్ దగ్గరపడటంతో వివిధ రాజకీయ పార్టీల నేతల్లోనూ, పార్టీ కార్యకర్తల్లోనూ ఆయా పార్టీల గెలుపు, ఓటములపై ఉత్కంఠ పెరిగిపోతున్నప్పటికీ, కొంతమంది అనుమా నాస్పద నేతలు మాత్రం తమ అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తంచేయలేక పోతువడటంపై స్థానికం గా ఆసక్తికర చర్చ సాగుతోంది. గతమేనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళినిబట్టి పోలింగ్ అనంతరం ప్రధానపార్టీలైన టిడిపి, వైసిపిలకు చెందిన కొంతమందినేతలు తమపార్టీ అభ్యర్థులు ఖచ్చితంగా గెలిచితీరుతారంటూ, తమ పార్టీ అధికారంలోనికి రావడం తథ్యమంటూ బహిరంగంగా ప్రకటించగా, మరికొంతమంది నేతలు మాత్రం తమ అభిప్రాయాలను వ్యక్తంచేసే ధైర్యం చేయలేనట్టు కనిపిస్తోంది. దీనికి కారణం ఆ నేతలపై ఆ పార్టీకార్యకర్తల్లో అనుమానాలు ఉండటమే. జరిగిన ఎన్నికల్లో అన్నిపార్టీల్లోనూ కొంతమంది నేతలు సొంతపార్టీలకు వెన్నుపోటు పొడిచి, ప్రత్యర్థిపార్టీ అభ్యర్ధులతో 'ఢీల్' కుదుర్చుకున్నారంటూ, ఈ కారణంగానే ప్రచారంలోనూ, పోలింగ్‌లో నూ చురుగ్గానూ, చొరవగానూ పాల్గొనలేదంటూ విమర్శలున్నాయి. సరిగ్గా ఆ అనుమానాలకు, విమర్శలకు బలమిస్తున్నట్టుగా ఆ నేతలు పోలింగ్ అనంతరం గెలుపు, ఓటములపై పెద్దగా స్పందించిన దాఖలాలు కనబడలేదని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. ఈనెల4న కౌంటింగ్ జరగనున్న నేపధ్యంలో తమపార్టీ అధికారంలోనికి రావాలని, తమ పార్టీ అభ్యర్థులు గెలవాలంటూ కార్యకర్తల్లో కనబడుతోన్న సందడి ఆ ఢీల్ నేతల్లో కనబడలేదు. ఆ నేతలు పెద్దగా బహిరంగంగా తిరిగిన దాఖలాలులేవని కార్యకర్తలు చెప్పకనే చెప్పుకుంటున్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వెళ్ళేవారిపై పోలీసుల నిఘాకేంద్రాలు

రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త



రంపచోడవరం కేంద్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అనుమతి పత్రాలు లేని వారు వెళ్ళకుండా మండలంలో జెడ్డంగి, సంజీవనగరం ప్రాంతాల్లో పోలీసులు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు ఆదేశాలతో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఈఏర్పాట్ల చేయడం జరిగింది. ఓట్ల లెక్కింపు కేంద్రాలు వద్ధ ఏవిధమైన వివాదాలకు తావులేకుండా ముందస్తులో ఈచర్యలను చేపట్టామని ఎస్ఐ రఘునాధరావు వెల్లడించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఎక్కడకు వెళ్తున్నారనే వివరాలను నమోదు చేసారు. పార్టీ జెండాలు కట్టి తిరగటం, వరుసగా ద్విచక్ర వాహనాలపై వెళ్ళడం, ర్యాలీలు వంటి వాటిపై ప్రధానంగా దృష్టి సారించాయని ఎస్ఐ అన్నారు. టిడిపి, వైకాపా పార్టీల ముఖ్య నాయకులుతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ర్యాలీలు, బాణసంచాలు పేల్చడం, వాహానాలతో ర్యాలీలు చేస్తే చట్టపరంగా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. బూత్‌లు వారీగా పార్టీలకు పడిన ఓట్లు సమాచారం గ్రామాలకు వెళ్ళడం వలన వివాదాలు జరిగే అవకాశం ఉందని, ఆవిధంగా జరుగకుండా చూడాలని పార్టీల నాయకులకు ఎస్ఐ తెలిపారు. నిబంధనల ప్రకారం పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు. రెండు తనిఖీ కేంద్రాలను ఎస్ఐ పరిశీలించి, సిబ్బందిపలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, హెడ్‌కానిస్టేబుల్‌లు ఆర్.వి.సుబ్బారావు, గోవిందరాజు, ఎపియస్‌పి సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

# వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న మడేరు వాగు

రాజవొమ్మంగి, జూన్ 3, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలుతో రాజవొమ్మంగి మండలంలో గల మడేరువాగు పొంగి ప్రవహిస్తోంది. ఇప్పటివరకూ భూగర్భ జలాలు అడుగం టడంతో చెరువులు, కాలువలు, వాగుల్లో నీరు లేని పరిస్దితి ఏర్పడింది. ఈవర్షాలతో పశువులకు నీటి సమస్య తీరింది. పశుగ్రాసం కూడాసమస్య ఏర్పడకుండా దోహదపడింది, ఇటీవల వర్షాలు లేని కారణంగా దూసరపాము గ్రామంలో గల చెర్వులో చేపపిల్లలు చనిపోయాయని సర్పంచ్ చీడి శివ తెలిపారు. మెట్టవ్యవసాయ పనులకు ఈవర్షాలు ఉపయోపడనున్నాయి.

# స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ సర్వే

ఆరిలోవ, జూన్ 3, ప్రభాతవార్త

స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ దేశవ్యాప్తంగా దాదాపు 2 మిలియన్ల నమూనాలతో భారతదేశపు అతిపెద్ద ఎగ్జిట్ పోల్ అభిప్రాయాన్ని ఎగ్జిట్ పోల్ సర్వేను వెల్లడించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ సీ ఎ టీఐ ఆధారిత, ఆల్-ఎనేబుల్డ్ ఒపీనియన్ ఎగ్జిట్ పోల్‌లను నిర్వహించిందని ప్రతి సర్వేలో నమూనా పరిమాణం 3000 లోక్‌సభకు దేశవ్యాప్తంగా 2 మిలియన్ నమూనాల వరకు ఉంటుందన్నారు. సీ ఎ టీ ఐ ఆధారిత, విజయవంతమైన ఆల్-ఎనేబుల్డ్ పోల్ కలయిక యాక్సెసిబిలిటీని మెరుగుపరుస్తుందని, పరిమిత అక్షరాస్యతతో సహావిదేశీయుల జనాభా పాల్గొడానికి వీలు కల్పిస్తుందని అదనంగా, వాయిస్ ద్వారా నిజ-సమయ డేటా సేకరణ విశ్లేషణ సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. వేగవంతమైన నిజ-సమయ మరింత ఖచ్చితమైన ఫలితాలను అందిస్తుందని, అంతేకాకుండా సూక్ష్మ స్పందనల విశ్లేషణ ఓటరు మనోభావాలను మరింత సమగ్రంగా అర్ధం చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. 2019 నుండి స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ 90శాతం ఎన్నికల ఫలితాలను ఖచ్చితంగా అంచనావేసిందన్నారు.

# గర్భాధారణపై అవగాహన

ఆరిలోవ, జూన్ 3, ప్రభాతవార్త

మ్యాన్‌కైండ్ ఫార్మా హౌస్ కు చెందిన ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కార్డ్ (గర్భధారణ పరీక్ష కార్డ్) ప్రెగా న్యూస్, దక్షిణాది మార్కెట్ కోసం నటి కాజల్ అగర్వాల్‌తో తన నిపుణులైన గర్భధారణ సంరక్షణ పరిష్కార భాగస్వామిని ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. బ్రాండ్ దక్షిణ ప్రాంతంలో తన ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని గర్భధారణ సమయంలో అవసరమైన ఉత్పత్తులను అందించే బ్రాండ్ ప్రతిపాదనను మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం శ్రేయస్సును కాపాడటంలో ముందస్తు గర్భధారణ గుర్తింపు యొక్క కీలక పాత్రను పోషిస్తుందని, బ్రాండ్ యొక్క నిపుణులైన ప్రెగ్నెన్సీ కేర్ సొల్యూషన్ పార్టనర్ మూడు వేర్వేరు గర్భధారణ దశలలో, ఆరు ఉత్పత్తులతో వస్తుందని గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో తర్వాత దశల కోసం సంపూర్ణ గర్భధారణ సంరక్షణ పరిష్కారాన్ని ఇది అందిస్తుందన్నారు. మాన్‌కైండ్ ఫార్మా సేల్స్, మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జాయ్ ఛటర్జీ మాట్లాడుతూ గర్భాధారణపై సరి అయిన అవగాహన పెంచడానికి, మేము మా బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్‌తో భాగస్వామ్యం చేశామన్నారు. ఆమె ప్రభావం ద్వారా మేయు కాబోయే మాతృమూర్తులను చేరుకోవడం వారికి మెరుగైన సేవలందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.





8లో

## కమనీయం... రమణీయం

# అప్పన్న కల్యాణం

- స్వామివారికి కల్యాణం చేయించిన ఒడిశా దాసులు
- భక్తులకు తీర్థం, ప్రసాదాలు అందజేత




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం, 4 జూన్, 2024




# నేడే ఓటరు తీర్పు

- ఏయూలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- భారీ భద్రత మధ్య లెక్కింపు
-144 సెక్షన్ అమలు... రెడ్‌జోన్‌గా ఏయూ
- పోలీస్ ఆంక్షలు కఠినం
- ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ










8లో

## అనకాపల్లిలో..

## లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- శంకరం వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్లో కౌంటింగ్



9లో

## గంటాను కలిసిన

## పద్మనాభం మండల టిడిపి నేతలు



9లో

## 3500 సిబ్బందితో పటిష్ట బందోబస్తు

-133 సున్నితమైన ప్రాంతాలలో గట్టి భద్రతా ఏర్పాట్లు
- నగర సిపి రవిశంకర్ అయ్యన్నార్



8లో

## పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లతో వైవి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్



8లో



## చంద్రబాబు, విజయ్ గెలుపు కోసం

## మహిళల ప్రత్యేక పూజలు



9లో

## ఈసీ నిబంధనలు తు.చ.తప్పక పాటించాలి

- మలి విడత హ్యాండ్ హోల్డ్ శిక్షణలో కలెక్టర్ మల్లికార్జున




8లో

## కౌంటింగ్ కేంద్రానికి వచ్చేవారికి

## ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి : ఎస్పీ



8లో

## నైరుతి రుతుపవనాలు..

# మరింత విస్తరించాయి

- విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడి

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఐఎండి సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు కర్ణాటక, రాయలసీమ, కోస్తాంధ్ర మరికొన్ని ప్రాంతాలు పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి విస్తరించాయని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీనితో పాటుగా పశ్చిమ మధ్య బంగాళా ఖాతం మీదుగా నైరుతి బంగాళాఖాతంకి ఆనుకుని దక్షిణ కోస్తా ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఆవర్తనం కొనసాగుతుందన్నారు. వీటి ప్రభావంతో రేపు అక్కడక్కడ పిగుడులతో కూడి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడునున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేపు శ్రీకాకుళం విజయ నగరం, పార్వతీపురం, మన్యం అల్లూరి సీతారామ రాజు, శ్రీ సత్యసాయి వైయస్సార్స్ అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే ఏటూరు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి వైయస్ఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు గొర్రెలకాపరులు, చెట్లు,పోల్స్, టవర్స్ కింద ఉండరాదని సూచించారు.

## పాడేరులో పకడ్బందీ ఏర్పాట్లు చేశాం

- అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత వెల్లడి



9లో

## భారీగా అక్రమ మద్యం పట్టివేత

- సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో దాడులు - 278 సీసాలు స్వాధీనం



9లో

## కమనీయం... అప్పన్న కల్యాణం

సింహాచలం, జూన్ 3 , ప్రభాతవార్త :

శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారి నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన ,పుణ్య హావచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతనయజ్ఞోపవీత సమర్పణ ,జీల కర్ర, బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపు ష్పం. మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వాచనం,శేషవస్త్రాలు,స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఒరిస్సా ప్రాంతానికి చెందిన లక్ష్మీకాంత్ నాయకో దాస్ తన బృందంతో స్వామివారి కల్యాణం జరిపించారు. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో సింహాచలం వచ్చి మూడునెలల పాటు ఇక్కడే ఉండి అప్పన్న స్వామి సేవలలో తరించడం ఆచారంగా కొనసాగుతుంది. ఏడాదిలో స్వామివారికి జరిగే విశేషమైన సేవలు అన్ని దాసుడుబాబు ఈ మూడునెలలు జరిపించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే స్వామివారి నిత్య కల్యాణంతో దాసుడుబాబు ఆర్జితసేవలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు. స్థానాచార్యులు టిపి.రాజగోపాల్ ,ప్రధాన అర్చకుడు గోడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో స్వామివారి ఆర్జిత ,నిత్యకల్యాణం జరిగింది.

## పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లతో వైవి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ అభ్యర్ధులకు సంబంధించిన పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లతో రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాలయ్య శాస్త్రి లేఔట్‌లోని ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క ఏజెంటు అభ్యర్ధిని డిక్లర్ చేసేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. మనకు సంబంధించిన ఓటు పొరపాటున వేరే వాళ్ల దగ్గరికి వెళ్లిన తక్షణమే రాతపూర్వకంగా లెటర్ ఇవ్వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు విషయంలో ఎప్పుడు కూడా లోకల్ గా ఉండే సర్వేలో చూసుకోవాలిని అన్నారు. అత్యధిక ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వేశారని దేవుడు ఆశీస్సులు ప్రజలదీవెనలతో మన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, సత్తి నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఓటరు తీర్పు

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

ఎన్నికల బరిలో నిలిచిన నేతల రాతలు తేలేందుకు మరి కొన్ని గంటలు మాత్రమే ఉంది సమరంలో గెలిచి విజేతగా ఎవరు నిలుస్తారో మంగళవారం తెలియనుంది కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం కావడంతో అభ్యర్ధులతో పాటు ప్రజలు నరాలు తెగే ఉత్కంఠ ఊపిరి సలపని టెన్షన్‌తో ఉక్కిరిబిక్కి రవుతున్నారు. గత నెల 13వ తేదీన పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్‌కు సుదీర్ఘ సమయం ఉండడంతో కొంతమంది మినహా మిగిలిన అభ్యర్ధులు అందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్లి శుక్ర, శనివారమే జిల్లాకు చేరుకున్నారు. కౌంటింగ్ నేపథ్యంలో తమ ఏజెంట్లకు సూచనలు సలహాలతో అప్రమత్తం చేస్తున్నారు.జిల్లాకు సంబంధించి నగరంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుండడంతో ప్రధాన పార్టీల రాజకీయ నేతల సందడి పెరిగింది. గెలుపోటములపై పోటీ చేసిన అభ్యర్ధులు ఎవరికి వారు తమ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నాం అసలు ఫలితాలు కొన్ని గంటల్లో తేలనుంది ఎగ్జిట్ పోల్స్‌తో ఫలితాలపై ఎవరికి వారు తమ అంచనాలు చెబుతున్నా సరైన స్పష్టత ఇవ్వలేక పోతున్నారు. ఈవీఎం మాత్రమే వెల్లడించనుంది. ఏది ఏమైనా మంగళవారం మధ్యాహ్నం లోగా భవిష్యత్‌తో పాటు వీరిపై రూ.కోట్ల లో పందెం కాసిన బెట్టింగ్ రాయుళ్ల జాతకం తేల నుంది.విశాఖ జిల్లాకు కౌంటింగ్ ఫీవర్ సోకింది. యువకుల నుంచి వృద్ధుల దాకా వ్యాపారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకూ అంతా ఎన్నికల ఫలితాలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. ఎన్నికల జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు ఒకలా గడిపితే చివరి రోజులు మాత్రం ఉత్కంఠకు గురవుతున్నారు ఎప్పుడు 4వ తేదీ వస్తుందా? ఫలితాలు ఎప్పుడొస్తాయి? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? అని సర్వత్రా చర్చ సాగిస్తున్నారు. ఆరోజు వెలువడే ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అభ్యర్ధుల గెలుపుపై కొందరు పందేలు కాస్తుండగా మరికొందరు మాటలతో గెలిచే అభ్యర్ధి ఆయనే అంటూ తేల్చి చెబుతున్నారు. అయితే కౌంటింగ్ కేంద్రాల వరకువ ఇతరులకువ అనుమతి లేకపోవడంతో ఫలితాలు రౌండ్ల వారిగా మెజారిటీని టీవీడీ, సెల్‌ఫోన్ల ద్వారా ప్రసారాల్లో తెలుసుకునేందుకు తహతహ లాడుతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియ పకడ బ్బందీగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజవర్గాల వారిగా టెబుళ్లు రౌండ్లు ఖరారు చేసి అందుకు తగ్గట్టు సిబ్బంది నియమిం చారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ 30పోలీస్ యాక్ట్‌లను అమలు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు రెండు కిలోమీటర్ల పరిధి వరకు రెడ్‌జోన్ ప్రకటించారు.

## ఈసీ నిబంధనలు తు.చ.తప్పక పాటించాలి

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను తు.చ. తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. మల్లికార్జున స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు సిబ్బంది పూర్తిగా సన్నద్ధం కావాలని ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పార్లమెంటు స్థానానికి పోలైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు కేటాయించిన అధికారులకు సిబ్బందికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్లను విభజించుట లెక్కింపు లెక్కించుట నివేదికాలు తయారు చేయుట తదితర అంశాలపై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఏడీసీ కె ఎస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ అవగాహన కల్పించారు వాలిడ్ ఇన్వాలిడ్ ఓట్లను విభజించిన తర్వాత అనుసరించాల్సిన పద్ధతులు విధివిధానాల గురించి వివరించారు. ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ పరిశీలకులు పోలీస్ కమిషనర్ డా. రవిశంకర్‌తో కలిసి శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై లెక్కింపు విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆ మేరకు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని చెప్పారు. సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలన్నారు. విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ విధిగా ఐడీ కార్డులు ధరించాలని మొబైల్ ఫోన్లను తీసుకురావద్దని సూచించారు. నిర్ణీత సమయానికి కేంద్రానికి చేరుకోవాలని పోలీస్ సిబ్బందికి సహకరించాలని పోలీసు కమిషనర్ డా. రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఏఆర్వోలు, అదనపు ఆర్వోలు కౌంటింగ్ సూపర్ వైజర్లు అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియా, డిహైడ్రేషన్ నుంచి ఓఆర్ఎస్‌తో ఉపశమనం


జగదాంబ, జూన్ 3, ప్రభాతవార్త

డయేరియా, డీహైడ్రేషన్ నుంచి ఓఆర్ఎస్‌తో ఉపశమనం లభిస్తుందని లోటస్ చిల్డ్రన్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ జిసి గోపీచంద్ తెలిపారు.ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిన్న పిల్లలలో అతిసారం వేగంగా ద్రవం, ఎలక్ట్రోలైట్‌కు దారి తీస్తుందన్నారు.ఓఆర్ఎస్ ఈ నష్టాలను పునరుద్దరిస్తుందన్నారు. ఐదు సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఉందన్నారు. సరైన మోతాదుకానీ ఉప్పు, చక్కెర మిశ్రమాలు ప్రమాదకరమన్నారు. నీరు, ఎలక్ట్రోలైట్ల కచ్చితమైన సమతుల్యత అవసరం అన్నారు.

## బాధ్యతాయుతంగా కౌంటింగ్ నిర్వహించండి

### ఎన్నికల పరిశీలకులు గజేంద్ర కుమార్ సింగ్

పాడేరు, జూన్3, ప్రభాతవార్త



ఓట్ల లెక్కింపును అత్యంత పారదర్శకంగా, అనుమానాలకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని పాడేరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు గజేంద్ర కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, కౌంటింగ్ సహాయకులకు, మైక్రో అబ్జర్వర్లకు వేరు వేరుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ ఇప్పటికే పలు మార్లు శిక్షణ అందించడం జరిగిందని, లెక్కింపుకు అందరూ సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. లెక్కింపు సిబ్బంది ఎవరూ మొబైల్స్ తీసుకు రావద్దని స్పష్టం చేసిన పరిశీలకులు లెక్కింపు సందర్భంలో అత్యంత జాగ్రత్త వహించాలని, హావభావాలు ప్రకటించ కూడదని, సైగలు ద్వారా కమ్యూనికేషన్ చేయరాదని సూచించారు. లికౌంటింగ్ కు సంబంధించి 9155493365 నంబరుకు తనకు నేరుగా ఫిర్యాదులు చేయవచ్చునిలి వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్ర మాలలో పాడేరు రిటర్నింగ్ అధికారి జెసి భావన వశిష్ఠ్, డిఆర్ఓ బి.పద్మావతి, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామ్‌సంగ్ బిగ్ టీవీ డేస్ సేల్ ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 3, ప్రభాతవార్త

భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఈరోజు అల్ట్రా ప్రీమియం నియోక్యూ ఎల్ఈడి ఓఎల్ఈడి, క్రిస్టల్ 4కే యుహెచ్డీ టీవీలతో సహ తన పెద్ద టీవీలపై అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. స్టేడియం ను ఇంటికి తీసుకురావడం ద్వారా వినియోగదారుల వినోద అనుభవాన్ని మెరుగుపరచడానికి టీ 20 క్రికెట్ ప్రపంచ కప్ కోసం బిగ్ టీవీ డేస్ ఆఫర్లు ప్రవేశపెట్టబడ్డాయి. బిగ్ టీవీ డేస్ ఆఫర్లు ప్రవేశపెట్టబడ్డాయి. బిగ్ టీవీ డేస్ సమయంలో సామ్‌సంగ్ టీవీలను కొనుగోలు చేస్తే కొనుగోలు చేసిన టీవీని బట్టి 89,990 విలువైన సెరిఫ్ టీవీ లేదా రూ. 79.990 విలువైన సౌండ్ బార్ ఉచితంగా పొందుతారు వినియోగదారులు. 2990 నుంచి మొదలై సులభమైన ఈఎంఐని 20శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు.

## అంతరంగ భావాలకు ప్రతిబింబాలు చిత్రాలు

### మహిళా వాకర్స్ అధ్యక్షులు సత్తి లాలితారెడ్డి

మాధవధార,జూన్3, ప్రభాతవార్త



చిన్నారులు డ్రాయింగ్, పెయింటింగ్‌లతో వేసిన చిత్రాలు వారి అంతరంగ భావాలకు ప్రతిబింబాలని మహిళా వాకర్స్ క్లబ్, మాధవధార అధ్యక్షులు సత్తి ల్యాలిటారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ- పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మురలీనగర్ బాలభాను విద్యాలయంలో మహిళా వాకర్స్ క్లబ్ నిర్వహించిన నిర్వహించిన చిత్రలేఖన పోటీలు ఆద్యంతమూ అత్యంత ఆహ్లాదంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ అనేక వ్యర్థాలతో, కాలుష్యాలతో నింపేస్తూ, మానవజాతి మనుగడకే ముప్పుగా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత అందరిపైనా ఉందన్నారు. గ్రీన్ క్లైమేట్ కార్యదర్శి జె.వి.రత్నం ప్రసంగిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రకృతిని కాపాడుకోవాలని, మొక్కలను నాటి, వాటిని సంరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనీ, మొక్కలు నాటి సంరంక్షించాలని వివరిస్తూ ఆకుకూరలు, కూరగాయ విత్తనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అందజేశారు. నగరవ్యాప్తంగా 51 పాఠశాలల నుండి 150 పైగా విద్యార్థులు రంగులతో వేసిన చిత్రాలు అబ్బుర పరిచాయి. ప్రముఖ చిత్ర కళాకారుడు దబ్బీరు ఉదయ భాస్కర రావు న్యాయ నిర్ణేతగా ప్రకటించిన రెండు విభాగాల్లోనూ ప్రథమ, ద్వితీయ తృతీయ, కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన విజేతలకు కె.ద్వారకానాథ్, బాలభాను విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరాజు ప్రశంసా పత్రాలను, జ్ఞాపకలను అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి జనరల్ నాలెడ్జ్, పెద్ద బాలశిక్ష తదితర పుస్తకాలను సత్తి సునీల్ రెడ్డి అందజేశారు. మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సత్తి లలితారెడ్డి నేతృత్వంలో అత్యంత ఆహ్లాదంగా జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సిహెచ్.లక్ష్మీ, కోశాధికారి పి.కమల, వైస్ ప్రెసిడెంట్ లీలా నాయుడు, పూర్వ అధ్యక్షులు కె.మాధవి, డి.శిరీష, జాయింట్ సెక్రటరీ, ఎ.రాధ, సుభాషిణి, మురలీనగర్ గార్డెనింగ్ గ్రూప్ నుండి ఎ.అరుణ, సి.శైలజ, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు వంశీ చింతలపాటి, బాలభాను ఉపాధ్యాయులు సిహెచ్.ప్రవీణ, నాగలక్ష్మి తదితరులు తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు డా.జి.కిరణ్ కుమార్, డా.వై.శ్వేతామాధవి, ఎం.దీప్తి, అపర్ణలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో చిన్నారుల నృత్యప్రదర్శన

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయాధికారి కె.జనార్థన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వై.వెంకటరమణ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకటరమణ మాట్లాడుతూ చిన్నారులు పలు దేశభక్తి గేయాలకు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుందని చదువుతో పాటు నృత్యాలు నేర్చుకోవడం విద్యార్థులను అభినందించారు. చిన్నారులు గ్రూపుగా కళ్లజోడు, కాలేజీపాప, పల్సర్ బైక్ నృత్యపోటీలతో విజేతలుగా గట్టింపూజిత, గాలిరేష్మాంబిక, బద్దిచిన్ని, విశ్వనాధులు హేమ, వెలగా ఆలేఖ్య ప్రథమ స్థానం రాగా, ద్వితీయ స్థానం పాడకట్ల లహరి, కొమ్మిరెడ్డి అనంతలక్ష్మి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బందిని ఎ.రవణమ్మ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అనితను సత్కరించిన గెడ్డం బుజ్జి


నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



పాయకరావుపేట టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నాయకులు గెడ్డం బుజ్జి సోమవారం తన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిసెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్నప్పలరాజు, విజయ రాజు జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆలయానికి విరాళం

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో గల జాతీయ రహదారి ఆనుకుని ఉన్న వీవర్స్ కాలనీలో గల నూతనంగా ప్రతిష్టించబడిన శ్రీ విఘ్నేశ్వర ఆలయానికి వీవర్స్ కాలనీకి చెందిన 13వ వార్డు సభ్యులు మామిడి సూర్యనారాయణ కనకమహాలక్ష్మి, చిన్న కుమారుడు మామిడి నూకరాజు, ధనలక్ష్మి దంపతులు రూ.15,116 ఆలయానికి విరాళంగా కమిటీ సోమవారం అందజేశారు. వీరి కుటుంబ సభ్యులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## నేడు పాడేరులో దుకాణాలు బంద్

పాడేరు,జూన్3,ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదీ మంగళవారం పాడేరు ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున పాడేరు పట్టణంలో ఉన్న హెూటళ్ళు మినహా అన్ని షాపులు పోలీసుల ఆదేశాలు మేరకు మూసివేయాలని వ్యాపారులు నిర్ణయించారు. హెూటళ్ళు తీసినా ఎక్కువ మంది ప్రజలు లేకుండా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు వ్యాపారులంతా పాటించాలని వర్తక సంఘం నాయకులు సూచించారు.

## ఘనంగా దుర్గమ్మ వారి ఆలయ వార్షికోత్సవం



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివారు మన బాలవాణిపాలెం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దుర్గమ్మ వారి ఆలయ 13వ వార్షికోత్సవం సోమవారం వందలాది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ మేరకు పలువురు గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గంట రవితేజ

భీమునిపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలోని పద్మనాభం జంక్షన్‌లో శ్రీ షిరిడి సాయిబాబా పార్వతమ్మ, విఘ్నేశ్వర ఆలయాల 20వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయాల చైర్మన్ మోకర అప్పలనాయుడు (అన్నమయ్య) ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20సం.ల కిందట ఆలయాలు ప్రతిష్ఠ చేసినప్పటి నుంచి నేటి వరకు 20సం.లు నుండి ప్రతి సంవత్సరము కూడా 5000 మందికి భారీ అన్నదానాన్ని ఏర్పాటు చేస్తామని ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలే కాకుండా మండలంలోని ప్రతి పంచాయితీ నుండి భక్తులు వచ్చి అమ్మవారి దర్శనాన్ని చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకుంటారని ఆలయ చైర్మన్ మౌకర అప్పలనాయుడు తెలిపారు. 20వ వార్షికోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంట రవితేజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో గంటా రవితేజతో పాటు పద్మనాభ మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జెడ్పిటిసి కేదాము అనంతవరం గ్రామ సర్పంచ్ గొర్రెపోటి పెద ఎర్రి నాయుడు పద్మనాభ మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుప్పాల రమణ అనంతపద్మనాభస్వామి ధర్మకర్తల మండలి సభ్యులు మౌకర సన్నీ బాబు పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పిఎంపాలెం పోలీసుల సమాచారం మేరకు రుషికొండ, పనోరమాహిల్స్, ఫ్లాట్ నెం.ఎస్ఎం, 15-1కు చెందిన బూర చంద్రమౌళి ఏ ఉద్యోగం చేయకపోవడంతో ఆదాయం లేక అప్పుల బాధల్లో చిక్కుకొన్నాడు. దీంతో మానసికంగా కృంగిపోయి గత నెల 25న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఈ మేరకు సోమవారం చంద్రమౌళి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య బూర ఆశాజ్యోతి ఫిర్యాదు మేరకు పిఎంపాలెం పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 3500 సిబ్బందితో పటిష్ట బందోబస్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణతో పాటుగా, నగర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల పరిధిలలో పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేసినట్టు పోలీస్ కమిషనర్ రవిశంకర్ తెలిపారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్లు, అన్ని నియోజక వర్గాల ఓట్ల కౌంటింగ్ కేంద్రాలను ఆయన సోమవారం జాయింట్ సీపీ ఫకీరప్పతో కలిసి సందర్శించి తుది ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 3500 సిబ్బందితో ఏర్పాటు చేసిన ఈ బందోబస్తులో నగర వ్యాప్తంగా 133 సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో గట్టి భద్రత ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నగర వ్యాప్తంగా 137 పికెట్స్,79 పెట్రోలింగ్ పార్టీలను, ప్రతీ నియోజక వర్గానికి ఒక క్విక్ రియాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. 230 ట్రబుల్ మొంగర్స్, 650 రౌడీ షీటర్లను బైండోవర్ చేశామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాలతో పాటుగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణమంతా పూర్తిగా సీసీటీవీ పర్యవేక్షణలో ఉన్నదనీ పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు అన్నీ కూడా సీసీటీవీ కెమెరాల ద్వారా, బాడీ వార్న్ కెమెరాల ద్వారా కమాండ్ అండ్ కంట్రోల్ రూంతో అనుసంధానించబడి నిరంతరం పోలీసు పర్యవేక్షణలో ఉండడం జరుగుతుందన్నారు. నగరమంతా 144 సెక్షన్ అమలులో ఉందని ఓట్ల లెక్కింపు సందర్భంగా అందరూ సంయమనం పాటిస్తూ, ఎటువంటి చట్టవ్యతిరేక చర్యలలో పాలుపంచుకోకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు పోలీసులకు సహకరించాలని కోరారు.అనంతరం ఆయన అధికారులు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు.

### కౌంటింగ్ విధులను సమయస్ఫూర్తితో నిర్వహించాలి..

కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, అందులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలక్షన్ కమీషన్ నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని సూచించారు. అందరూ సీసీటీవీ పర్యవేక్షణలో ఉంటారని, కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అనుమతి లేనివారు వారి సెల్‌ఫోన్‌లు తీసుకురాక పోవడం ఉత్తమమని, కేటాయించిన పార్కింగ్‌లో తమ వాహనాలు పార్క్ చేసుకొని, సిబ్బంది అందరూ ఎటువంటి జాప్యం లేకుండా ముందుగా ఓట్ల కౌంటింగ్ కేంద్రాలను చేరుకోవాలని ఆదేశించారు అధికారులు వారి సిబ్బందితో పాటుగా అందరూ తమకు విధులు కేటాయించిన స్థానాలకు ఉదయం 4గం.లకు చేరుకోవాలని, పార్కింగ్ కేటాయించిన ప్రాంతాలలోనే పార్కింగ్ చేసుకోవాలని, అందరూ ఎలక్షన్ కమీషన్ వారి నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని, సిబ్బంది అందరికీ బోజన వసతిలో ఎటువంటి జాప్యం జరుగకుండా చూడాలని, మద్యం సేవించారని అనుమానం కలిగితేనే బ్రీత్ ఎనలైజర్లను వినియోగించాలని, విధులను సక్రమంగా సమయస్ఫూర్తితో నిర్వహించాలని, ఉదయం 6. 30 నుండి 7.30 మధ్య ఎక్కువ పార్టీ శ్రేణులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతీ కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ సంఖ్యలో డి.ఎఫ్.ఎం.డిలు ఏర్పాటు చేసి, ఎక్కువ మంది సిబ్బందితో తనిఖీ లు నిర్వహించి, తక్కువ సమయంలో లోపలకు పంపే ప్రయత్నం చేయాలని, పదునైన, ప్రమాద కరమైన వస్తువులను, మధ్యాన్ని, అనుమతిలేని వ్యక్తులను అనుమతించరాదని, అనుమతి కలిగిన వారి మొబైల్ ఫోన్లను, వారి అనుమతి పత్రం చూసి అనుమతించాలని, అందరితో సమన్వయం చెందుతూ, ఎటువంటి దుందుడుకు చర్యలు తీసుకోకుండా, ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ ముగిసేటట్లు విధులు నిర్వహించాలని, కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత, తదుపరి ఆదేశాలు అందుకునే వరకూ అధికారులు, సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులు వద్దే ఉండాలనీ, ఏదైనా అనుకోని పరిస్థితులు తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, ఎలక్షన్ల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే తక్షణం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.

## గెడ్డలు మూసివేతతో ప్రజాజీవనానికి ముప్పు..!

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జూన్ 3, ప్రభాతవార్త



భీమిలి తీరప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గెడ్డలను కొంతమంది వ్యక్తులు మూసివేసి పక్కా నిర్మాణాలు చేపట్టడంతో ప్రజాజీవనానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. సర్వే నెంబర్ 1522 నెంబర్ గల సర్వేలో ఉన్న సహజసిద్ధమైన గెడ్డలను మూసివేయడం వలన వర్షం నీరు సముద్రంలో కలిసే అవకాశం లేక తీవ్రమైన ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. అదేవిధంగా తీరం వెంబడి ఉన్న ఇసుకతెన్నులను కూడా సదునుచేస్తున్నారని, దీనివలన సముద్రం ముందుకు సొచ్చుకొని వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇదే జరిగితే ప్రజాజీవనానికి ఎంత ప్రమాదం ఏర్పడుతుందో అధికారులు గ్రహించాలని అన్నారు. ప్రకృతికి విఘాతం కలిగించేలా చేస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు ఉండటం దేనికి సంకేతమని అన్నారు. ప్రజా భాగోగులతో అధికారులకు సంబంధం లేదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా భారీ వర్షాలు కారణంగా గెడ్డలనుండి సముద్రంలో కలిసే నీటికి అడ్డుకట్ట లేకుండా చూడాలని, అలాకాని యెడల జనజీవనం అస్తవ్యస్థం అయ్యే ప్రమాదం ఉందని దీనికి అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. కొన్ని వందల సంవత్సరాలనుండి సహజసిద్ధంగా ఉన్న గెడ్డలను మూసివేయడం వెనుక అధికారుల పాత్ర ఉందనే అనుమానం వస్తుందని అన్నారు. మండల స్థాయి అధికారుల దగ్గర నుండి జిల్లా స్థాయి అధికారులు అందరూ ఈ త్రోవలోనే తరచూ ప్రయాణం చేస్తున్నా మీకు ఈ ఆక్రమణలు కనబడలేదా..? అని అన్నారు. రాష్ట్రంలో మొదటి మున్సిపాలిటీగా దేశంలో రెండవ మున్సిపాలిటీగా ఉండే భీమిలికి ఎంతో చరిత్ర ఉందని, ఎంత పెద్ద భారీ వర్షాలు పడినా ఇంతవరకు జనజీవనానికి ఎటువంటి అవాంతరం ఏర్పడలేదని అన్నారు. కానీ ఇప్పుడు చూస్తున్న పరిస్థితుల్లో గెడ్డలను మూసివేస్తే ఎంత ప్రమాదం సంభవిస్తుందో అధికారులు గ్రహించలేకపోవడం దారుణమని అన్నారు. ఏది జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గంటా నూకరాజు అన్నారు.

## గొలుగొండ మండలంలో 144 అమలు

గొలుగొండ, జూన్3, ప్రభాతవార్త



నేడు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల ఫలి తాలు వెలువడుతున్న నేపథ్యంలో మండలంలో 144 అమల్లో ఉందని ఎస్ఐ బి కృష్ణా రావు తెలిపారు. చీడిగుమ్మలలో ముందస్తు సూచనలు చేశారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని, భాణా సంచా డీజే సౌండ్స్ పూర్తిగా నిషేధం అన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మైక్ ద్వారా చీడిగుమ్మలతో పాటు పలు గ్రామాలో ప్రచారం నిర్వహించడం జరిగిందనన్నారు. గ్రామాల్లో మంగళవారం, బుధవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వారికి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద చుట్టుపక్కల బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి నిర్దేశించిన విధులపై ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల కౌంటింగ్ కేంద్రం వద్ద సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద నాలుగంచెల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, పార్టీ అభ్యర్థులు, వారి ఏజెంట్లును ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఆర్వో మరియు కలెక్టర్ జారీచేసిన గుర్తింపు కార్డులను తనిఖీ చేయడంతో పాటు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను లేవని నిర్ధారించుకున్న తర్వాత వారికి నిర్దేశించిన మార్గము వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ ద్వారా తనిఖీ చేసి, కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతించాలన్నారు. బ్రీత్ అనలైజర్‌లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల విధుల్లో సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారన్నారు. అదే స్ఫూర్తితో ఈ చివరి అంకాన్ని కూడా ఎటువంటి తప్పిదాలు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించి, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో చుట్టుపక్కల విధులు నిర్వహించే ఉద్యోగులు, పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు మరియు మీడియా వారికి కేటాయించిన పార్కింగ్ ప్లేస్ లోనే వాహనాలు నిలపాలన్నారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించే వాహనాలను టోఇంగ్ వాహనం ద్వారా పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరుగుతుందన్నారు. నిరంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లాగా వ్యవహరించే వారిపై ఎటువంటి ఉదాసీనత చూపకుండా అక్కడ నుండి పిక్ అప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్లలో ఉన్న సిబ్బంది ఆయా ప్రదేశాలలో నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుమి గూడకుండా చూసుకుంటూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, విమర్శలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా, పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్య నారాయణరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ట్రైనీ డీఎస్పీ భవ్య, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పల నాయుడు, కుమారస్వామి, సతీష్, మన్మధరావు, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లిలో లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

## ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ -పటిష్ట భద్రత చర్యలు -సీసీ కెమేరాల నడుమ లెక్కింపు



అనకాపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

రాజకీయ పార్టీలు, ప్రజలు ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. మంగళవారం పటిష్ట భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కింపు కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు. శంకరం వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్లో కౌంటింగ్ ఏర్పాట్లు చేసారు. కౌంటింగ్ కేంద్రానికి ఇరువైపులా రెండు కిలోమీటర్ల వరకూ రెడ్ జోన్ విధించారు. ఉదయం 5గంటల నుంచి పోలీసుల తనిఖీలు మొదలు అవుతాయి. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 5 నుంచి 6 మధ్యలో కేంద్రానికి చేరుకోవాలి. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఏజెంట్‌కు బ్రీత్ ఎన్ లైజర్ టెస్ట్ చేస్తారు. మద్యం సేవించినట్లు తేలితే సదరు ఏజెంట్ ను లోపలికి అనుమతించరు. ఆరు నియోజకవర్గాల ఏజెంట్లుకు సోమవారం రాత్రి అనకాపల్లిలో బస ఏర్పాటు చేసారు. ఏజెంట్లు మద్యం తాగుతారేమోననే భయం అభ్యర్థులలో ఉంది. సోమవారం రాత్రి మద్యం సేవిస్తే మంగళవారం ఉదయం 5 గంటలకు పోలీసులు చేసే టెస్ట్‌లో దొరికిపోతారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల లెక్కింపు ఇక్కడే జరుగుతుంది. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మీడియా కమ్యూనికేషన్స్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచే రౌండ్లవారీగా ఫలితాలు వెలువడతాయి. కౌంటింగ్ కేంద్రంలోకి పెన్ను, పేపర్ తప్ప ఇంకేమీ అనుమతించరు. ఒక్కసారి ఏజెంట్ లోనికి వెడితే కౌంటింగ్ పూర్తి అయ్యాకే బయటకు వదులుతారు.

### ట్రాఫిక్ క్రమబద్ధీకరణ... పార్కింగ్

కౌంటింగ్ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. సుంకరమెట్ట జంక్షన్ నుంచి రేబాక, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కారణంగా ప్రజలు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాల్సి ఉంటుంది. జాతీయ రహదారి, సుంకరమెట్ట జంక్షన్ మీదుగా బొజ్జన్నకొండ రహదారి గుండా వచ్చేవారు రేబాక అండర్ పాస్ సర్వీస్ రోడ్డు నుంచి కలెక్టరేట్ ఆర్చ్ ప్రధాన ద్వారం వద్దకు చేరుకోవాలి. ఈ రహదారిలో పోటి చేసే అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా వారిని మాత్రమే అనుమతిస్తారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మాత్రం రేబాక అండర్ పాస్ నుంచి గోపాలపురం, బట్లపూడి గ్రామాల మీదుగా కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే బట్లపూడి గ్రామం గుడి ప్రాంగణం సమీపంలో అధికారులు, సిబ్బంది వాహనాలను అనుమతిస్తారు. పోటీ చేసే అభ్యర్థుల వాహనాలు కల్పనా లేఅవుట్, గొలగాం గ్రామం నుంచి అనుమతిస్తారు. కాగా కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎన్నికల కమిషన్ అనుమతించిన మీడియా వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు. పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏజెంట్లు వాహనాల పార్కింగ్‌కు అధికారులు ఏర్పాటు చేశారు.

### ఏజెంట్లకు క్లాస్ తీసుకున్న అభ్యర్థులు...

ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికలు గతంలో కంటే భిన్నంగా ఉన్న నేపథ్యంలో ఏజెంట్లు పాత్ర కీలకంగా మారింది. అభ్యర్థులు ఇప్పటికే ఏజెంట్లుకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఫైనల్‌గా సోమవారం రాత్రి కూడా కౌంటింగ్ కేంద్రంలో సమస్య వస్తే ఏం చేయాలి? ప్రత్యర్థి ఏజెంట్లు కవ్వింపు చర్యలకు పాల్పడితే ఎలా ఎదుర్కోవాలి. తెలివిగా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, కౌంటింగ్ ప్రదేశాన్ని వీడి వెళ్లరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే అభ్యర్థి కౌంటింగ్ సెంటర్‌కు వచ్చినపుడు తాము గుర్తించిన, ఇతరత్రా సమస్యలను దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా సోమవారం రాత్రి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించరాదని హెచ్చరించారు.

# మట్టిలో మాణిక్యాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

యలమంచిలి, జూన్ 3, ప్రభాతవార్త





ఆంధ్ర విశ్వవిద్యాలయం 2021 – 2024 విద్యా సంవత్సర కాలంకు సంబంధించి ఎలమంచిలి పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో టాపర్స్‌గా నిలిచారు. కళాశాల కామర్స్ విభాగానికి చెందిన హాల్ టికెట్ నంబర్ 121135403024 విద్యార్థిని కే.డి.ఎం.ఓ. శ్రావ్య 8.69 సిజిపిఏ (క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ ఏవరేజ్)తో ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలో రెండవ ర్యాంకును సాధించింది. కళాశాలకు చెందిన బిఎస్సి విద్యార్థిని హాల్ టికెట్ నెంబర్ 72113540 5014 విద్యార్థిని డి.రూపవతి 9.58 సిజీపీఏతో విశ్వవిద్యాలయ స్థాయిలో మూడవ ర్యాంకును కైవసం చేసుకొంది. పేద విద్యార్థులు చదివే శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి విద్యార్థులు అత్యున్నతమైన ఈ ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు కళాశాల సిబ్బంది అభినందించారు.

# సుందరపు గెలుపు కోసం తెలుగు మహిళలు,జనసేన వీర మహిళలు ప్రత్యేక పూజలు

మునగపాక, జూన్ 3, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలుపును కాంక్షిస్తూ తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులో గల కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీఏ కూటమి విజయం సాధించడం వలన రాష్ట్రానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర మహిళా ప్రతినిధి ఆడారి జానకి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేవాక మాలతి, జనసేన పార్టీ జిల్లా వీర మహిళ కుర్రు సరోజినీ, మండల వీర మహిళ రంగాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు

## డీఎస్పీ కె.వి. సత్యనారాయణ

మునగపాక, జూన్ 3, ప్రభాతవార్త



నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని పరవాడ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ అన్నారు. మునగపాక పోలీస్ స్టేషన్లు సోమవారం విచ్చేసిన ఆయన స్థానిక ఎస్సై ప్రసాదరావుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 వరకు ఎన్నికల కోడ్తో పాటు పోలీస్‌యాక్ట్ 30, సీఆర్పీసీ సెక్షన్ 144 అమల్లో ఉన్నందున కార్యకర్తలెవరూ కౌంటింగ్ ప్రదేశానికి వెళ్లడానికి వీల్లేదన్నారు. విజయోత్సవ ర్యాలీలు,బాణాసంచా కాల్చడానికి వీల్లేదన్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత ప్రత్యర్థి పార్టీలకు కవ్వింపు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.ప్రజలు ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దన్నారు. 6వ తేదీ వరకు సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. అలాగే డీఐజీ విశాలున్నీ,జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో పోలీసు పికెటింగ్, పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల గొడవల కేసులలో ఇరుక్కొని భవిష్యత్తు పాడు చేసుకోవద్దన్నారు.మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నందున ఎక్కడైనా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వీటన్నింటీ దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఎన్నికల నిబంధనలు అందరూ పాటించి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అందరూ సహకరించాలని డీఎస్పీ సత్యనారాయణ కోరారు.మునగపాక ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైకు ప్రమాదంలో ఒకరి మృతి మరో యువకుడికి గాయాలు

డుంబ్రిగుడ రూరల్, మే 3, ప్రభాతవార్త



మండలంలోని తూటంగి పంచాయితీ గేదల బంద గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సోమవారం బైకు ప్రమాదానికి గురయ్యారు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు. గేదలబంద గ్రామానికి చెందిన తాంగుల సతీష్ కుమార్ మరో యువకుడు బైకుతో పెదబయలు మండలానికి బయలుదేరారు. పెదబయలు మండలానికి చేరుకునే క్రమంలో ఒడిశా రాష్ట్రం సుడుం గ్రామంలో బైకు అదుపి తప్పింది. బైకులో ప్రయాణిస్తున్న యువకులు చెల్లా చెదురుగా పడిపోయారు. దీన్ని గమనించిన స్థానికులు గాయాలతో కొట్టుమిట్టడా డుతున్న యువకులను పెదబయలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సతీష్ కుమార్(17) అనే యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందారు మరో యువకుడి పరిస్థితి విషమంగా ఉండడంతో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో బాధిత యువకుడి కుటుంబీకులు ఆసుపత్రిలో చేరుకుని మృతదేహాన్ని స్వగ్రామం గేదలబందకు తరలించారు. బాధిత యువకుడి తండ్రి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీ.ఆర్.టిగా విధులు చేపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

# గ్రంథాలయంలో డాన్స్ పోటీలు




డుంబ్రిగుడ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రందథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత ఆధ్వర్యంలో కథల పోటీలు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి సునీత మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల పురస్కరించుకొని విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కథలు రాయడం ఒక కళ

గాజువాక, జూన్ 3, ప్రభాతవార్త



కథలు రాయడం ఒక కళ అనీ, కొన్ని నియమాలను పాటిస్తే కథలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ కార్టూనిస్ట్ అయిన బి.హరి వెంకట్ అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం స్టోరీస్ రైటింగ్ అనే వర్క్ షాప్‌ను నిర్వహిస్తూ కథను చిన్నచిన్న పేరాలుగా రాయాలని, చక్కని టైటిల్ పెట్టాలని, కథలో మలుపులు ఉండాలని, అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలని, కథలో మంచి సందేశం ఉండాలని అన్నారు. అనంతరం ఆయన కథలను ఎలా రాయాలో, ఎలా కొనసాగించాలో, ఎలా ముగించాలో విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు రకరకాల కథలు రాసి అందరికీ చదివి వినిపించారు. ప్రముఖ చిత్రకారులు శ్రీనివాస్ మనోహర్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ కవి కె.సత్తిరాజు, గ్రంథాలయా ధికారి వి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్క్ షాప్ అనంతరం శ్రీహరి వెంకట్‌ను ఘనంగా సన్మానించారు.

# ఓట్ల లెక్కింపుకు పాడేరులో అన్ని ఏర్పాట్లు పూర్తి

## భారీ బందోబస్తు ఏర్పాటు -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత



పాడేరు, జూన్3, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో రెండు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మూడు నియోజకవర్గాల కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పాడేరు, అరకు నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ కౌంటింగ్ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పకడ్బందీగా పూర్తి చేశామని తెలిపారు. అరకులో 22 రౌండ్లు, పాడేరులో 23 రౌండ్లు, రంపచోడవరంలో 20 రౌండ్లలో ఇవిఎంల లెక్కింపు పూర్తవుతుందని, అది కాక ఇటిపిబి, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు వేర్వేరు టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు కలిపి మూడు వేల పైగా సిబ్బంది కౌంటింగ్‌లో పాల్గొంటారని వివరించారు. ఎటువంటి అవకతవకలకు, అనుమానాలకు తావు లేకుండా కౌంటింగ్ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి భావన వశిష్ఠ్, పిఒ వి.అభిషేక్, డిఆర్ఓ బి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా కేంద్రాన్ని పరిశీలించిన సాధారణ పరిశీలకులు

పాడేరు, జూన్3,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కౌంటింగ్ కేంద్రాలకు అనుబంధంగా ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని సాధారణ పరిశీలకులు కే వివేకానందన్ సోమవారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి రౌండ్ వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని డిపిఆర్ఓ గోవిందరాజులకు సూచించారు. మీడియా కేంద్రంలో సిబ్బందిని పరిచయం చేసుకొని, అక్కడ ఏర్పాటుచేసిన కంప్యూటర్లు, టీవీని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

# ఆరోగ్య సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష



పీఎంపాలెం, జూన్ 3, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు రంగిరీజు వీధి, విద్యుత్ నగర్, గాంధీజీవీధి, చినవాల్తైర్, ఇసుక తోట, మద్దిలపాలెం, పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రజలకు అందుతున్నటువంటి ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు అవసరమైన అందరికి అందుబాటులో ఉంటున్నాయా లేవా అని ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఉష్ణోగ్రత అధికంగా ఉండటం వలన వడదెబ్బ తగలకుండా తీసుకొనే జాగ్రత్తల గురించి వైద్యులకు ఇతర ఆరోగ్య సిబ్బందికి తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ద్వారా అర్హులైన వారందరికి అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ అందేలా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించి అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేవో అని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. గర్భిణులకు సిజేరియన్స్ కాకుండా సహజ ప్రసవములు అయ్యేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్శనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, శశిభూషణ్, నాగభూషణం, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : చింతూరు ఎస్సై శ్రీనివాస్ హెచ్చరిక

చింతూరు, జూన్ 3, ప్రభాతవార్త



నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ డి.శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు చింతూరులో సోమవారం ఆటో డ్రైవర్‌తో మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉందని రాజకీయ పార్టీలకు ఆటోలు అద్దెకు పెట్టవద్దని పేర్కొన్నారు. క్రాకర్స్ కాల్చడం ర్యాలీలు ఊరేగింపులు నిషేధమని తెలిపారు. ఎన్నికల రిజల్ట్స్ ఎవరికి వారు వారి ఇళ్లల్లో ఉండి టీవీలు వీక్షించి తెలుసుకోవాలని కోరారు. నలుగురు, ఐదుగురు గుమి కూడి ఉండరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మణిరాజు కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు..



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు గునుపూడి సర్పంచ్ అయినంపూడి చిన్న పేరాజు (బాబు)ల కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. ఇటీవల మణి రాజు, పేరాజు (బాబు) సోదరుడు రామకృష్ణ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ మేరకు సోమవారం పరామర్శించిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, టిడిపి జిల్లా మాజీ నాయకులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, విశ్రాంతి ఉద్యోగి కల్లేపల్లి సుబ్బరాజు, మైనర్ రాజు, అయినంపూడి సురేష్ రాజు, రామకృష్ణరాజు చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు.

# అనితను సత్కరించిన శివదత్తు

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



పాయకరావుపేట టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు సోమవారం తన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్నప్పలరాజు, విజయరాజు జనసేన పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నగేష్ బాబు ఆడారి సేవలు అమోఘం : బీజేపీ నేత కేఎన్ఆర్

గాజువాక, జూన్ 3,ప్రభాతవార్త



అమెరికా అట్లాంటా నుండి ఎన్నికల నిమిత్తం విశాఖ వచ్చిన గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు స్నేహితులు జనసేన నాయకులు నగేష్ బాబు ఆడారి తన ఆహ్వానం మేరకు గాజువాక బిజెపి కార్యాలయంకు, కేఎన్ఆర్ ఇంటికి వచ్చి మర్యాద పూర్వకంగా కలిసారని నరసింగరావు చెప్పారు. తాను గత ఏడాది అమెరికా పర్యటనకు వెళ్లినపుడు ఎంతగానో సహాయసహకారాలు అందజేసారని అన్నారు. అమెరికా అట్లాంటాలో హిందూ ఆలయాలకు భారత దేశం నుండి కొత్తగా వెళ్లిన పలువురు సాఫ్టువేరు ఉధ్యాగులకు సహాయం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ కుటుంబ సమేతంగా నగేష్ ఆడారిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. చోడవరం దగ్గర కేజి పేటకు చెందిన నగేష్ ఆడారి ముప్పై ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి కుటుంబ సమేతంగా అట్లాంటాలో స్థిరపడ్డారని అన్నారు. తాను జన్మించిన గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కేఎన్ఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సాహితి, చిరు పాల్గొన్నారు.

# అంకిత భావంతో కౌంటింగ్ విధులు నిర్వహించండి : జనరల్ అబ్జర్వర్ కె.వివేకానందన్

పాడేరు, జూన్3, ప్రభాతవార్త



అంకితభావంతో కౌంటింగ్ విధులు నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ కె.వివేకానందన్ పేర్కొన్నారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులతో సోమవారం ఐటిడిఏ సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేశారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని చెప్పారు. ఇవి ఎంలు తరలింపు సిబ్బందికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ ఉంటుందన్నారు. అదే విధనంగా నంబర్లు కేటాయిస్తారని చెప్పారు. ఆమేరకు ఎటువంటి తప్పిదాలు లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని అన్నారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. కౌంటింగేతర అధికారులకు, సిబ్బందికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది 4 వ తేదీన ఉదయం 4గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్ సిబ్బందికి టేబుల్సు కేటాయిస్తారని చెప్పారు. ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఎనిమిదిన్నర గంటలకు ఇవియంలు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. అధికారులకు సిబ్బందికి కేటాయించిన విధులపై స్పష్టంగా వివరించారు. ఆమేరకు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఏ పిఓ కె.చైతన్య, పాడేరు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ఎస్డీసి వి.వి.ఎస్. శర్మ, అరకు తహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు, అరకు నియోజక వర్గం పరిధిలోని తహశీల్దారులు, ఎంపిడిఓలు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# వాంబే కోలనీలో మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా ఉరివేసుకొని ఉసురు తీసుకొన్న ఘటన సోమవారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు కడప, పులివెందులకు చెందిన సిరిగిరెడ్డి గంగా భవాని(45) కొన్నేళ్లుగా మధురవాడ, మిథిలాపురి ఉడా కోలనీలో మహిళా నివాస్ అపార్ట్‌మెంట్ లో కొడుకు రామాంజనేయ రెడ్డి, కోడలతో కలిసి నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయ 6.40గంటల సమయంలో గంగా భవానికి ఇంటి నుండి అదృశ్యమైంది. దీంతో కొడుకు రామాంజనేయ రెడ్డి పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా వెన్ను నొప్పి కారణంగా తాను ఇంటి నుండి వెళ్ళిపోతున్నట్టు గంగా భవాని రాసిన లెటర్‌ను గుర్తించారు. పోలీసులు ఆమె కోసం గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో సాయంత్రం 6గంటలకు గంగా భవాని వాంబే కోలనీలో గల జగనన్న ఇళ్ళు సమీపంలో ఉన్న చెట్ల పొదల్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకునట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పిఎంపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతురాలి బందువులకు సమాచారం తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు గంగా భవాని గత కొంత కాలంగా వెన్ను సమస్యతో బాధపడుతుంది. గతంలో రెండు సార్లు శస్త్ర చికిత్సలు కూడా జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.

# అక్రమ మద్యం పట్టివేత.. 278 మద్యం సీసాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మరో కొన్ని గంటల్లో జరగనున్న సమయంలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం భారీగా అక్రమ మద్యం పట్టుబడింది. మధురవాడ, బక్కన్నపాలెం, డీ–2 కోలనీలో అక్రమ మద్యం నిల్వ ఉన్నట్టు సమాచారం అందుకున్న పీఎంపాలెం సీఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి దాడి చేసారు. ఈ మేరకు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుండి 278 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంటా శ్రీనివాసరావు కలిసిన టీడీపీ నాయకులు



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును నక్కపల్లికి చెందిన టిడిపి, జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా సోమవారం విశాఖపట్నంలో తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావుకు ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఆయనను కలిసిన వారిలో మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, వెలగా సుధాకర్ తదితరులు ఉన్నారు.

# అనితమ్మ విజయాన్ని కాంక్షిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర సృష్టికర్త నారా చంద్రబాబునాయుడు, అనకాపల్లి నియోజకవర్గ పార్లమెంటరీ అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు వంగలపూడి అనిత విజయాన్ని కాంక్షిస్తూ అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని కోరుతూ మండలంలోని గోడిచర్ల శ్రీ శేషలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నల్లల దొరబాబు ఆధ్వర్యంలో సోమవారం అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లల రత్నాజీ, ఆచంట వీరబాబు, నల్లల కోటి, నల్ల నాని, పేకేటి సాయి, చింత రెడ్డి చరణ్, నల్లల శివ, శ్రీను పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కంబాల జోగులు



నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త

పాయకరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుతం రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంలో సోమవారం అభయాంజనేయ స్వామి దుర్గాదేవి శిరిడి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డివి సూర్యనారాయణ రాజు, వీసం రామకృష్ణ, కొణతాల శ్రీను, కర్రీ సత్యనారాయణ, సింహాద్రి, శ్రీను గొర్ల గోవిందు, మామిడి బాబ్జి తదితరులు ఉన్నారు.

# బెంగళూరు ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్‌కు నక్కపల్లి హాకీ క్రీడాకారుడు

నక్కపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



నక్కపల్లి బియస్ హాకీ క్లబ్‌కు చెందిన కొల్నాటి వెంకటేష్ బెంగళూరు ఆర్మీ ఎం.ఈ.జి బాయ్స్ స్పోట్స్ హాస్టల్‌కు ఎంపిక అయినట్టు క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఓపెన్ సెలక్షన్స్, ఎడ్యుకేషన్స్ ఆఫ్ యంగ్ ఆర్మీ బాయ్స్ స్పోట్స్ ఎం.ఈ.జి సెంటర్ బెంగళూరు నందు గత ఫిబ్రవరి 5 నుండి 8వరకు కేంద్రీయ విద్యాలయ స్పోట్స్ గ్రౌండ్ లో జరిగిన సెలక్షన్స్‌లో వెంకటేష్ ప్రతిభ కనబర్చడంతో ఆర్మీ బాయ్స్ హాస్టల్‌కు ఎంపిక అయినట్టు తెలిపారు. వెంకటేష్‌కు భోజన వసతి, చదువుతో పాటు ప్రత్యేకంగా శిక్షణ ఉచితంగా ఇస్తారని అన్నారు. ఈనెల 4న వెంకటేష్ రిపోర్టింగ్ ఇస్తాడని అన్నారు. ఈ ఎంపిక పట్ల అధ్యక్షులు చిన్న అప్పారావు, కోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ. సీనియర్ క్రీడాకారుడు గాజుల రామచంద్ర రావు, రజిత్, నానాజీ. రమణ, శ్రీను. గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో నిబంధనలు పక్కాగా పాటించాలి

విజయనగరం, జూన్ 3, ప్రభాతవార్త



విజయనగరం పార్లమెంటు నియోజక వర్గానికి సంబందించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెండి ఇంజనీరింగ్ కళాశాల లో జరుగుతుందని, ఈ ప్రక్రియ మొత్తం సిసిటివిల కవరేజ్, వీడియో గ్రఫీ చేయడం జరుగుతుందని విజయ నగరం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లు వారికి కేటాయించిన స్థానాలలో కూర్చొని పరిశీలించడం తప్ప లెక్కింపునకు సంబందించిన ఎలాంటి పనుల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఆర్.ఒ నాగలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్కింపు పూర్తయ్యేవరకు సిబ్బంది ఎవరూ కూడా పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎలాంటి సంభాషణలు జరపకూడదని, విరామానికి వెళ్ళినా తిరిగి మాట్లాడకుండా రావాలని, ఎన్నికల కోడ్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్‌లు, అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాల వద్దకు తీసుకురాకూడదని తెలిపారు. ఏజెంట్‌లు కూర్చునే కుర్చీలపై జాతీయ, రాష్ట్రస్థాయి గుర్తింపు పార్టీలు, ఇండిపెండెంట్, అభ్యర్థులకు చెందిన ఏజెంట్లకు ప్రతి టేబుల్ వద్ద వరుస క్రమంలో సిటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోవాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ వద్దకు వచ్చే ప్రతి ఒక్కరికి ఫొటో ఐడెంట్‌టీ తప్పనిసరి అని, లేకుంటే అనుమతించబోమని స్పష్టం చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై వారికి కేటాయించిన టేబుల్ వద్ద ఏడు గంటలకే అందుబాటులో ఉండాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు వేసిన వారి వివరాలను బయటకు వెల్లడి కాకుండా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించి గిజిటెడ్ సంతకం ఉంటే సరిపోతుందని, పేరు,డిజిగ్నేషన్ అవసరం లేదని, అయితే ఈటిపిబీస్ పై మాత్రం తప్పనిసరిగా డిజిగ్నేషన్, స్టాంప్ ఉండాలని అన్నారు. ఓట్లు లెక్కింపు వేగంగా, ఖచ్చితంగా నిబంధనల ప్రకారం ఆలస్యం కాకుండా జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఆర్ఒ సుమబాల, మెప్మ పిడి సుధాకర్, పోస్టల్ బ్యాలెట్ ఇన్‌చార్జి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యతిరేక ర్యాలీ




కొత్తవలస, జూన్ 3, ప్రభాతవార్త

వైద్యాధికారి డాక్టర సీతల్‌వర్మ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యతిరేక ర్యాలీ జరిగింది. డాక్టర్ సీతాలక్ష్మి మాట్లాడుతూ జూన్ 1 నుంచి 40 వరకు జరుగు ఈ మాసోత్సవాల్లో దోమల ద్వారా వచ్చే ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అప్రమత్తం చేయడం జరుగుతుందని వచ్చేది వర్షాకాలం కాబట్టి నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని చిన్న పాటి అవగాహనతో పెద్ద ప్రమాదాలు నుంచి రక్షణ పొందవచ్చునని చెప్పారు. మలేరియా వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ కృపా, హెచ్‌వై బేబీ రాణి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



పార్వతీపురం, జూన్ 3, ప్రభాతవార్త

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఉద్యాన కళాశాలలో జిల్లాలో నాలుగు శాసనసభ నియోజకవర్గాల ఇవిఎం ఓట్ల లెక్కింపుతో సహా అరుకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన మొత్తం పోస్టల్ బ్యాలెట్లు, నాలుగు శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పార్లమెంటు ఇవిఎంల ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపునకు ఎనిమిది కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్‌ఓట్లు లెక్కింపునకు ఒక కౌటింగ్ హాల్ వెరసి 9 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. లెక్కింపు కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పోలీస్ సూపరిటెండెంట్, ఏఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, 17 మంది సిఐలు, 34 మంది ఎస్.ఐలతో సహా ఐదు వందల మంది పోలీసు బందోబస్తు ఒక కేంద్ర బలగంతో బందోబస్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్, అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్.ఎస్ శోభిక, సూర్యనారాయణ, అదనపు ఎస్పీ ఓ దిలిప్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాల్లోకి పింఛను పైకం

గరివిడి, జూన్ 3, ప్రభాతవార్త



ప్రభుత్వం అందించే సామాజిక పింఛను పైకాన్ని లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో వృద్ధ లబ్దిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు బ్యాంకులు చుట్టూ వారు ప్రదక్షిణలు చేసి దయనీయ పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. తమకు ఉన్న రెండు వేర్వేరు బ్యాంకు ఖాతా పుస్తకాలు పట్టుకుని బ్యాంకులకు వెళ్లడం ఏ బ్యాంకు ఖాతాలో పింఛను పైకం జమ అయ్యిందో తెలియక లబ్దిదారులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం కేవలం వికలాంగులు, బ్యాంకు ఖాతాలతో లింకు కానీ పింఛను దారులు మంచానికే పరిమితమైన వృద్దులుకి మాత్రమే సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్ళి పైకం ఇస్తున్నారు. మిగితా లబ్దిదారులకు పింఛను పైకం పొందేందుకు బ్యాంకుల వద్ద పడిగాపులు కాసే పరిస్థితులు ఏర్పడ్డాయి. వృద్దులు కక్యూలైన్‌లో ఉండక బ్యాంకు లోనే సొమ్మసిల్లి సేద తీరే పరిస్థితులు సాక్ష్యాత్కరిస్తున్నాయి. ప్రభుత్వం భవిష్యత్‌లో బ్యాంకు ఖాతాల్లో కాకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీకీ చర్యలు చేపట్టాలని వృద్ధ లబ్దిదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.

# విజేతలకు బహుమతులు వితరణ



గుర్ల, జూన్ 3, ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిథిగా గుర్ల జిల్లా పరిషత్ పాఠశాల సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొని పిల్లలకి డ్రాయింట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లా డారు. గ్రంథాలయం సహయార్థం సీలింగ్ ఫ్యాన్, ఫ్లాంక్స్, డ్రాయింగ్ పోటీ విజేతలకు బహుమ తులు వితరణ ఇస్తున్నట్లు ప్రకటించారు. అనం తరం గ్రంథాలయం మాస్టర్ రామారావు మాట్లాడుతూ గ్రంథాలయం సంక్షేమం కసం మాస్టారు వితరణ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు అభినందనలు తెలిపారు.

# విజయం మనదే - సంబరాలకి సిద్ధంకండి..

గరివిడి, జూన్ 3, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల మహాసంగ్రామంలో విజం ఎన్డీఏ కూటమిదేనని తెలుగుదేశం జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు సంబరాల కు సిద్దం కావాలని జిల్లా టీడీపీ అద్యక్షుడు కిమిడి నాగార్జున పిలుపు నిచ్చారు. చీపురుపల్లిలో ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎవరు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. 95 శాతం సర్వేలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా చెప్పాయన్నారు. ప్రజలంతా కూటమికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపారన్నారు. ఎన్నికలు అధికారులు సూచించిన సమయానికి ముందే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని కిమిడి కోరారు.

# ఉరి వేసుకుని యువతి మృతి : ఎస్ఐ



సాలూరు, జూన్ 3, ప్రభాతవార్త

సాలూరు మండలం గడివలసకు చెందిన ఒక యువతి పట్టణంలో అద్దెకు ఉంటున్న ఇంటో ఉరివేసుకుని మృతి చెందినట్లు టౌన్ ఎస్.ఐ సురేష్ తెలిపారు. పట్టణంలో ఉన్న పారడైజ్ హోటల్‌లో చోడిపల్లి ఉషా అనే యువతి విధులు నిర్వహిస్తుందని తెలిపారు. వారందరూ గొర్లె వీధిలో ఒక అద్దె ఇంట్లో ఉంటున్నారని, అదే ఇంట్లో వంట గదిలో రాత్రి ఉషా ఉరివేసుకుని మృతి చెందిందన్నారు. ఆమె తండ్రి చోడిపల్లి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కౌంటింగ్‌కు పటిష్ట భద్రత

విజయనగరం, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మంగళవారం చేపట్టనున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, గుర్తింపు కార్డు పరిశీలన చేసిన తరువాత అనుమతించాలని ఎస్పీ దీపికా పాటిల్ స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్స్, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే వాహనాలనుపార్కింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు. సీఆర్‌పీసీ 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండకుండా చూడాలన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి అనుమతులు లేవన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా, అప్రమత్తతో విధులు నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక దిశనిర్దేశం చేశారు. అనంతరం ఎస్పీ కౌటింగ్ చేపట్టే లెండీ, జెఎన్‌టియు, ఇంజనీరింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులు, సిబ్బందికి కేటాయించిన ప్రాంతాల్లో వారు నిర్వహించే విధులు, విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా పర్వీన్, ట్రైనీ ఐపిఎస్ కుమారి ఎం.జావళి అల్పాన్స్, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తగా ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు తనిఖీలు

పాచిపెంట, జూన్ 3, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా పోలీసులు మండల కేంద్రమైన పాచిపెంట ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు పహరా నిర్వహిస్తున్నారు. స్థానిక ఎస్.ఐ నారాయణరావు మండలంలో గల ప్రధాన గ్రామాలతో పాటు ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో కూడా పోలీసులను తమ విధుల్లో బాగంగా ముందు జాగ్రగా అప్రమత్తం చేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గత రెండు రోజుల నుంచి ప్రతి పల్లె పల్లెకు పోలీసులను పంపించి గ్రాస్తులకు ప్రజలకు ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా 144 సెక్షన్ ఉన్నందున ప్రతి ఒక్కరూ గుంపులుగా ఉండకూడదని ఎన్నికలకు సంబందించి ఘర్షణలు కొట్లాటలు జరిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులకు సహకరించానలి గ్రామస్తులను కోరారు.

# జ్వర నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ పాత్ర కీలకం

పార్వతీపురం, జూన్ 3, ప్రభాతవార్త

సకాలంలో జ్వర నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మో హన్‌రావు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ల్యాబ్ టెక్నీషియన్‌లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో క్షేత్ర స్థాయిలో జ్వర లక్షణాలున్న వారికి సేకరించిన రక్త పూతలను సత్వరమే పరీక్షలు జరిపి జ్వర నిర్ధారణ చేయాలని తద్వారా మలేరియాగా గుర్తించినట్లయితే వెంటనే చికత్స అందజేయాలన్నారు. మలేరియా నిర్ధారణకు మైక్రో స్కోప్ పరీక్షా విధానాన్ని అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మలేరియా, డెంగ్యూ కేసుల వివరాలు ఐహెచ్‌ఐపిలో ఆన్‌లైన్ తప్పనిసరని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల సమయానికి విదుల్లో ఉండాలని, రానున్న సీజన్‌లో చాలా కీలకమని జ్వర నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంలో జాప్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సమావేశంలో ఏఎంఒ సూర్యనారాయణ, ఈవో నాగేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలగాలి..

రామభద్రపురం, జూన్ 3, ప్రభాతవార్త



రామభద్రపురం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం ముందుగా పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించి తరువాత విద్యార్థులు మంచి ప్రవర్తన, మంచి అలవాట్లు కలిగి తద్వారా బాగా చదువుకుని గొప్ప విద్యావంతులు కాగలరని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో వేసవి శెలవుల్లో లైబ్రేరీవచ్చి మంచి పుస్తకాలు చదవాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న రీతిలో విద్యార్థులందరూ మెలగాలని లైబ్రరియన్ బి.సత్యవాణి వివరించారు. దీనిలో భాగంగా విద్యార్థులు వారికి నచ్చిన పుస్తకాలు చదవడం జరిగింది. తదుపరి లైబ్రేరియన్ విద్యార్థులకు గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలున్నాయని వాటిని ప్రతీ విద్యార్థి చదువుకుని విజ్ఞానవంతులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు 14 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# టెన్షన్.. టెన్షన్..

## గెలుపుపై ఇరువర్గాల్లో ధీమా .. విజయం ఎవరి స్వంతమో?

గజపతినగరం, జూన్ 3, ప్రభాతవార్త





సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు వెలువడుతుండడంతో సర్వత్రా టెన్షన్ నెలకొంది. రాష్ట్రంలో మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఫలితాలపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటికీ ,ఆ సమయం దగ్గర పడడంతో ఇరు పార్టీల అబ్యర్దులలోనూ, కేడర్‌లోనూ ఒకటే టెన్షన్ మొదలయింది. ముఖ్యంగా గజపతినగరం నియోజక వర్గానికి సంబంధించి వైకాపా అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య, టిడిపి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ గెలుపుపై ఇప్పటికే భారీగా బెట్టింగులు జరిగినట్లు ప్రచారం జరుగుతున్నది. టిడిపి నాయకులు ఒక అడుగు ముందుకు వేసి కోసు పందాలకు కూడా దిగినట్లు విస్తృతంగా ప్రచారం జోరందుకుంది. పోలింగ్ పూర్తయిన నాటి నుంచి గెలుపుపై ఇరు పార్టీలు కూడకలు తీసీవేతలు మొదలు పెట్టాయి. గ్రామాలు, బూత్‌లు వారీగా కూడా మెజార్టీలపై కూడా పందేలు కాసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం వెలువడనున్న ఫలితాలు ఉత ్కంఠ రేపుతున్నాయి. నియోజక వర్గంలో ఒక గజపతినగరం మండలం తప్ప దత్తిరాజేరు,బొండపల్లి,గంట్యాడ, జామి మండలాల్లో తాము ఆధిక్యత సాధించి గెలుపు రేసులో ముందంజలో నిలుస్తామని వైకాపా శ్రేణులు పోలింగ్ నాటి నుంచి ధీమా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. మరి టిడిపి శ్రేణులు కూడా అన్ని మండలాల్లో తమదే ఆధిక్యత కనిపిస్తుందనే గెలుపు ధీమా లో ఉన్నారు. మరి ఎవరి అంచనాలు గెలుస్తాయో, ఎవరి అంచనాలు తలక్రిందులు అవుతాయో వేచి చూడాల్సిందే.నియోజక వర్గంలో 2.05,471 మది ఓటర్లు ఉండగా, 1,77,612 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుష ఓటర్లు 87,325 మంది, మహిళా ఓటర్లు 90,285 మంది ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# చీపురుపల్లి రైల్వేస్టేషన్‌లో ఆధునిక అభివృద్ధి

చీపురుపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



చీపురుపల్లి రైల్వేస్టేషన్‌లో ఆధునిక అభివృద్ధి కట్టడాలు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో ఇప్పటికే అదనపు ప్లాట్‌ఫాంతో అదనపు ఫ్లైఓర్ బ్రిడ్జి నిర్మించిన రైల్వే అధికారులు ప్రస్తుతానికి చీపురుపల్లిలో జరుగుతున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణం శరవేగంగా జరుపుకోవడంతో పాటు స్టేషన్ లోపల కూడా ప్లాట్‌ఫాం పైన అదనపు పెట్టుబడులను ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మిస్తున్నారు. అంతేకాకుండా స్టేషన్ వెలుపల వృద్దులు వికలాంగుల కోసం కూడా పవర్ లిఫ్ట్ బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేకంగా చీపురుపల్లి, రాజాం ప్రదాన రహదారిలో అవసాన దశలో ఉన్న పాత బ్రిడ్జిని తొలగించడానికి చర్యలు చేపడుతూ నూతనంగా చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులు కూడా వేగవంతం జరుగుతుండటంతో పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేడే విడుదల...!




విజయనగరం, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి

ఎట్టకేలకు ఉత్కంఠకు తెరపడనుంది...సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగిన 22 రోజుల తర్వాత ఫలితాలు నేడు విడుదల కానున్నాయి...ఇన్ని రోజులూ నరాలు తెగే టెన్షన్‌తో రిజల్ట్ కోసం నిరీక్షించిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల భవితవ ్యం మరి కొన్ని గంటల్లో తేలిపోనున్నది...ఉదయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది...మధ్యాహ్నం సుమారు 12 గంటలు లేదా ఒంటి గంట మధ్య ఫలితంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది...తుది ఫలితాన్ని అధికారికంగా మంగళవారం సాయంత్రం లేదా రాత్రి పొద్దు పోయిన తర్వాత ప్రకటిస్తారు...కాగా, ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలతో పాటు అరకు, విజయనగరం, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థుల భవితవ ్యం ఏమిటనేది, ప్రజలు ఎలాంటి తీర్పునిచ్చారనేది నేటితో తేలిపోనున్నది...!.

**జిల్లా కేంద్రాల్లో కోలాహలం...!**

విజయనగరం-శ్రీకాకుళం జిల్లా కేంద్రాలు సోమవారం మధ్యాహ్నం నుంచే కోలాహలంగా మారాయి...జిల్లా కేంద్రాలు లేదా సమీప ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతున్న నేపథ్యంలో ఆ యా రాజకీయ పార్టీల నాయకులు తమ కార్యకర్తలతో సోమవారం మధ్యాహ్నానికే విజయనగరం-శ్రీకాకుళం జిల్లా కేంద్రాలకు చేరుకున్నారు...ఈ నగరాల్లోని హోటళ్ళన్నీ రాజకీయ నాయకులు, వారి అనుయాయులతో నిండిపోయాయి...ఇక బెట్టింగ్ రాయుళ్ళ సందడి అనూహ్యంగా ఉంది...నిన్నటి వరకూ ఒక రకంగా జరిగిన బెట్ట్టింగ్‌లు ఎగ్జిట్ పోల్స్ తర్వాత మరో రకంగా రూపాంతరం చెందాయి...!.

# ఆటో డ్రైవర్లకు సిఐటియు అండగా ఉండి పోరాడుతుంది..



దత్తిరాజేరు, జూన్ 3, ప్రభాతవార్త

ఆటో డ్రైవర్ల అందరికీ సిఐటియు అండగా ఉండి పోరాడుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ అన్నారు. మండలంలోని మానాపురం సంతతోట వద్ద ఆటో డ్రైవర్ల అందరూ సిఐటియు సంఘంలో చేరి ఆటోస్టాండ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సిఐటియు ఉపాధ్యక్షుడు వి.లక్ష్మి అన్నారు. ఆమె అధ్యక్షతన జెండాను కె.సురేష్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించకపోఇన ఆటో డ్రైవర్లు అందరూ తమ సొంత డబ్బులు పెట్టి ఆటో ఫైనాన్స్‌తో కొనుగోలు చేసుకుంటూ నడుపుతూ ప్రజలకుఏ సర్వీసులు అందిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చి సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఆటో డ్రైవర్ల ఉమామహేశ్వరరావు, లక్ష్మణ్, రాధాకృష్ణ, చందు, ఉమామహేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై నేలకొరిగిన చెట్లను తొలగించిన ఎస్ఐ



గుర్ల, జూన్ 3, ప్రభాతవార్త

పాలకొండ ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో అచ్యుతాపురం సమీపంలో చెట్టు నేలకొరిగిన రోడ్డుపై పడ్డాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గుర్ల ఎస్.ఐ బాస్కరరావు స్థానికలు సహకారంతోఏ చెట్లను తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేయడంతో వాహనాలు యధావిధిగా ప్రయాణం సాగాయి. దీంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేసిన ఎస్.ఐను పలువురు అభినంధనలు తెలిపారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, **PINNINTI JAYASUDHA** wife of Army No.JC-334001N, Rank - Sub, Name **PINNINTI BABU RAO,** R/o **KUNTIBHADRA** (Vill.), Sirusuvada (PO), Kotturu (Mdl), Srikakulam (Dist.), Andhra Pradesh - 532455 have changed my name from **A. JAYASUDHA, DOB 02, March, 1980** to **PINNINTI JAYASUDHA, DOB 01 January 1981** vide affidavit Swom before date 28th May, 2024, K.H.V.A. Naidu Notary, Vizianagaram.

# పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహనతో ఉండాలి

## శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, జూన్ 3, ప్రభాతవార్త




ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా కౌంటింగ్ పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బ్యాలెట్ లెక్కింపుపై సంబంధిత అధికారులకు ఏ విధమైన అవగాహన వుందో తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్లి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి, వారు వెలిబుచ్చిన పలు అంశాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ ద్వారా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుని జూన్ 4వ తేదీన కౌంటింగ్‌లో ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియలో ఫారం-13సి, ఫారం-13ఎ, ఫారం-13బిలకు సంబంధించిన అంశాలను పేర్కొన్నారు. వాటిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే సర్వీసు ఓటర్లకు సంబంధించి బ్యాలెట్ల లెక్కింపులో పూర్తి జాగ్రత్త వహిచి మార్గదర్శకాలకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి సొంత ఆలోచనలకు తావివ్వకుండా ఎన్నికల నిబంధనలను విధిగా పాటించి ఓట్లు లెక్కింపు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటేశ్వరరావు, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్స్ పాత్ర కీలకం

## ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, జూన్ 3, ప్రభాతవార్త



నేడు (మంగళవారం) జరిగే కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ ఏజెంట్స్ జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీకాకుళం పార్లమెంట్, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ ఏజెంట్స్ ట్రైనింగ్ క్లాసులో తెలిపారు. 17 సి ఫారం ప్రకారం క్షుణ్ణంగా పరిశీలన చేయాలని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్, ఇటీపిబి ఓట్లు కౌంటింగ్ విషయంలో ఏజెంట్స్ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పిఎంజెబాబు, కొమనపల్లి వెంకటరామరాజు, శ్రీకాకుళం నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి గొండు శంకర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, అరవల రవీంద్ర, కొర్ను ప్రతాప్, మెండ దాసునాయుడు, బొనిగి భాస్కరరావు, చిట్టి మోహన్, గుత్తు చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# రహస్యంగా జరుగుతున్న బియ్యం దందా

ఆముదాలవలస, జూన్ 3, ప్రభాతవార్త

పట్టణంలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రధానంగా చర్చ జరుగుతుంది. పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంపై కొందరు డేగకన్ను వేసి కారు చౌకగా కొనుగోలు చేసి మరలా రీసైక్లింగ్ చేసి ఎక్కువ ధరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్ద దందా జరుగుతున్నా విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో లక్ష్మీనారాయణ ఆలయం వెనుక, అండర్ టన్నెల్ ఎదురుగా మోనింగివారి వీధిలో చేపల మార్కెట్‌వీధిలో పలువురు వర్తకులు ఈ వ్యాపారం రహస్యంగా సాగిస్తున్నారు. వీరికి రేషన్ డీలర్లతో పలు ఒప్పందాలు ఉన్నందున ఈ వ్యాపారం చీకటి రాజ్యంలో యధేచ్ఛగా జరుతుంది. పేదల తిండి కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కిలో రూ.12 చొప్పున కొనుగోలు చేసి మరలా వాటిని ఆటోలు, లగేజీ వ్యాన్‌ల ద్వారా పట్టణంలో ఉన్న మిల్లర్లుకు తరలింపులు చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ రేషన్ బియ్యం మరలా మిల్లులో వేసి రీసైక్లింగ్ చేసి తిరిగి పట్టణంలో అమ్మకాలు చేస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్ద ఎత్తున దందా సాగుతుంది. ఈ వ్యాపారం కోసం రెవెనూ య యంత్రాంగానికి తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రతి నెలా ఎవరికి అందాల్సిన మామూళ్లు వారికి ముట్టజెప్పడంతో ఈ వ్యాపారంపై దాడులు చేసే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని రేషన్ బియ్యం వ్యాపారం చేసే వర్తకులు బహిరంగంగానే చెబుతున్నారు. పేదల నోటికి అందించే ఈ బియ్యం వారి వద్దకు చేరకుండా ఈ అక్రమ వ్యాపారం చేసే వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# పోలీసులు ప్లాగ్ మార్చ్

ఆముదాలవలస, జూన్ 3, ప్రభాతవార్త



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి ప్రధాన రహదారిలో ఆదివారం ప్లాగ్‌మార్చ్ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. డిఎస్పీ బి.విజయ్‌కుమార్ తో పాటు స్థానిక పోలీసులు, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు. ఓట్లు లెక్కింపు నేపథ్యంలో రాజకీయంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. ఐజే నాయుడు కాలనీ, మెట్టెక్కివలసలో సమావేశాలు నిర్వహించారన్నారు.

# కుంబిడి ఇచ్ఛాపురం గిరిజన గ్రామం ఎందరికో ఆదర్శం


వీరఘట్టం జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని గిరిజన గ్రామమైన కుంబిడి ఇచ్ఛాపురం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బీపీ నాయుడు అన్నారు. సోమవారం ఆయన జనసేన సైనికులతో స్వయంగా గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ గౌరినాయుడుతో పాటు ప్రజలను, వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. జనసేన ఓటు బ్యాంకు అత్యధిక శాతం ఓటు హకు ్కను వినియోగించే విధంగా ప్రోత్సా హం అందించిన యువతకు, గ్రామ పెద్దలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నేడు వెలువడనున్న ఎన్నికల ఫలితాల్లో ఖచ్చితంగా జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ మంచి మెజార్టీతో గెలుస్తారని జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలకు చేరవేస్తూ అభివృద్ధిపథంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. పాలకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీలు మారుమూల ప్రాంతాలు కూడా అభివృద్ధి వైపు పని చేస్తాయనే నమ్మకం ప్రజలకు ఉండడం పట్ల కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, పాలకొండలో జనసేనపార్టీ గెలుపు కోసం నిరంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు, సైనికులు, వీరమహిళలు అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి బి.పి.నాయుడు, సంయుక్త కార్యదర్శి జనసేన జాని, కుంబిడి ఇచ్ఛాపురం గ్రామ సర్పంచ్, గ్రామ జనసేన, యువత, ప్రజలు, మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరీకం చలివింద్రి జనసేన నాయకులు, గోపాల్ హరీష్, కుంబిడి ఇచ్ఛాపురం జనసేన టీమ్ ధర్మారావు, శ్రీను, బాలకృష్ణ, జగన్నాధం, నాగభూషణ్, ఆదినారాయణ, గోపాల్, రాము, మహేష్, వినోద్‌కుమార్, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్ మరమ్మతులతో తాగునీరు పునరుద్ధరణ

సంతబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి లో పాడైన పైపులైన్‌ను మరమ్మతులు చేసి ఎట్టకేలకు తాగునీరు పునరుద్దరణ చేశారు. పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం వద్ద సంతబొమ్మాళి గ్రామానికి అందాల్సిన తాగునీటి కోసం నీటి సోర్సు ఏర్పాటు చేశారు. అప్పటిలో నాశిరకం పైపులైన్ వేయడం వల్ల స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో పైపు లైన్ లీక్ అయి నీటి సరఫరా కావడం లేదు. దీంతో సంతబొమ్మాళి గ్రామానికి చెందిన కొంత మంది ప్రజలు గత పది రోజులుగా తాగునీరు అందక ఇబ్బందులు పడ్డారు. దీనిపై పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మధు, సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులు ఝాన్సీ దృష్టి సారించి లీక్ అవుతున పైపులైన్ స్థానంలో దాదాపు 100 అడుగులు కొత్త పైపులైన్ స్థానంలో దాదాపు 100 అడుగులు కొత్త పైపులైన్ తెప్పించి వేసి తాగునీరు పునరుద్దరణ చేశారు. అయితే ఈ పైపులైన్ వేసిన చోట పైన స్థానికంగా ఒక మినరల్ వాటర్ ప్లాంట్ భవనం నిర్మాణం జరగడంతో అది తప్పించి దాని పక్క నుంచి కొత్త పైపులైన్ వేయాల్సి వచ్చిందని పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు అన్నారు.

# లక్కివలసలో 78 మంది రోగులకు నేత్ర పరీక్షలు

## 38 మందికి శస్త్రచికిత్సలకు తరలింపు

సంతబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం లక్కివలస గ్రామంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో కీర్తిశేషులు పట్నాన రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పట్నాన మన్మధరావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి శ్రీకాకుళం వారిచే సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 78 మందికి కంటి పరీక్షలు చేశారు. అందులో 38 మందికి కంటి ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ టి.శివప్రసాద్, క్యాంప్ కోఆర్డినేటర్స్ టి.రామారావు, పారా మెడికల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాలతో ఆనందం

ఆముదాలవలస, జూన్ 3, ప్రభాతవార్త




సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొల్లి తోషిక పుట్టినరోజు సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ముందు మరెన్నో విస్తృత కార్యక్రమాలు చేపట్టేటట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, సురేష్, ప్రదీప్, సంతోష్ పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## నౌపడ ఎస్సై కిషోర్ వర్మ

సంతబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో జూన్ 4వ తేదీన వెలువడు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో అల్లర్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎసై ్స కిషోర్‌వర్మ తెలిపారు. ప్రజలు అల్లర్లుకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన, పౌర జీవనానికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అనవసరంగా బయట తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కోవద్దని సూచించారు. రాష్ట్ర మొత్తంగా 144 సెక్షన్, ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఏ పార్టీ గెలిచినా ఆ పార్టీ తరపున గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు చేయరాదని తెలిపారు. బాణాసంచా, టపాసులు కాల్చడం, జనాలు గుమిగూడి ఉండటం, ఊరేగింపులు చేయడం నేరమని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మైక్ ప్రచారం ద్వారా తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజున విద్యార్థులు, యువత అనవసరంగా రోడ్లపైకి వచ్చి గొడవల్లో ఇరుక్కుని మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు.

# మాజీ సైనికులకు అందుబాటులోకి మెడికవర్ హాస్పిటల్ సేవలు

## జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం

ఆముదాలవలస, జూన్ 3, ప్రభాతవార్త



ఈ నెల 3 ఉదయం 11 గంటల నుంచి శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్‌లో మాజీ సైనికులకు ప్రత్యేక కౌంటర్ అందుబాటులోకి వచ్చిందని జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణచంద్ర రావు కటకం తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పటల్ శ్రీకాకుళంలో మాజీ సైనికుల కొరకు ప్రత్యేక కౌంటర్‌ను డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ మెడికవర్ హాస్పటల్ ఎంపానల్మెంట్ అవ్వడానికి చాలా కష్టపడ్డామని తెలియజేశారు. ఇది అవ్వడానికి సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి ముఖ్యంగా సెంటర్ హెడ్ సాగరిక మేడం, డాక్టర్ శివలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలానే ఇక్కడ ఇసీహెచ్‌ఎస్ అధికారిగా ముందున్న విశ్రాంత కల్నల్ మెండ నారాయణరావుకు, ప్రస్తుత ఇసిహెచ్‌ఎస్ అధికారి విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్ బగాది చంద్రశేఖర్‌కు, మన జిల్లా వాసి ప్రస్తుత మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్న పూడి హరిప్రసాద్, ఐఆర్‌ఎఎస్‌కు, ఛానల్‌లో హెల్ప్ చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున మా జిల్లా ఎక్స్ సర్వీస్‌మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెడికవర్ పూర్తి సేవలు ఈ నెల 5 బుధవారం నుంచి అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ హాస్పిటల్ అందుబాటులోకి రావడం వల్ల జిల్లాలో ఉన్న మాజీ సైనికులకు, వీర నారీమణులకు, వారి కుటుంబ సభ్యులకు అందరికీ ఎటువంటి ఆరోగ్య సమస్యలైనా ఇక్కడ సౌకర్యాలను ఉచితంగా వినియోగించుకోవచ్చు. వైద్యానికి అయ్యే ఖర్చంతా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హాస్పిటల్ యాజమాన్యానికి చెల్లిస్తోంది. ఈ హాస్పిటల్ మెడికల్ ఎమర్జెన్సీలో కూడా ఉపయోగపడుతుంది. ఇక్కడ మాజీ సైనికులకు ప్రత్యేక కౌంటర్ ఉంటుందని తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా క్లినికల్ సర్వీసెస్, డయాగ్నోస్టిక్ సర్వీసెస్, లేబరేటరీ సర్వీసెస్, ఫార్మసీ, ప్రోఫెషన్ అల్లైడ్ టు మెడిసిన్ మరియు సపోర్టు సర్వీసెస్ ఉన్నాయని తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌ఎస్‌జెసీ జిల్లా సెక్రటరీగా తంగుడు మణికంఠ

కోటబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ శ్రీకాకుళం జిల్లా జనరల్ సెక్రటరీగా కోటబొమ్మాళికి చెందిన తంగుడు మణికంఠను నియమిస్తూ ఆ శాఖ నేషనల్ ప్రెసిడెంట్, ఫౌండర్ డాక్టర్ మాహతబ్‌రాజ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మణికంఠ నేటి నుంచి ఒక సంవత్సరం పాటు జనరల్ సెక్రటరీగా సేవలు అందిస్తారని ఆ సంస్థ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్‌హెచ్‌ఆర్‌ఎస్‌జేసీ జనరల్ సెక్రటరీగా నియామకం పట్ల కోటబొమ్మాళికి చెందిన బోయిన సత్యశ్రీనివాస్, కోరాడ గోవిద రావు, బోయిన ద్వారకలతో పాటు పలువురు మణికంఠకు అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించండి

కోటబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా తమకు పనులు కల్పించాలని కోటబొమ్మాళి గ్రామం హడ్కో కాలనీకి చెందిన పలువురు వేతనదారులు సోమవారం మండల కేంద్రంలో ఉన్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయానికి వచ్చి ఏపీఓ జి.హరిప్రసాద్‌కు, మండల పరిషత్ కార్యాలయంనకు వెళ్లి సిబ్బందికి ఫిర్యాదు చేశారు. గడచిన 15 రోజులుగా మా పీల్డ్ అసిస్టెంట్ ఈ గ్రామానికి చెందిన చెరువులకు డబ్బులు లేనందున తమకు పనులు కల్పించడం లేదని చెబుతున్నారని, కూలి పనులు చేసుకునే తమకు పనులు కల్పించాలని కానీ మరో రెండు వారాలు పోతే తమకు వ్యవసాయ కూలిపనులు దొరుకుతాయని అలాంటి సమయంలో మాకు పనులు కల్పిస్తే లాభం ఉండదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమకు ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పించాలని వారు కోరారు.


# కొత్తమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.4.92 లక్షలు

కోటబొమ్మాళి, జూన్ 3, ప్రభాతవార్త



స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల ఏడు ధర్మ హుండీలు 72 రోజులకు లెక్కించగా రూ.4,92,883లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ సోమవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి, కమిటీ సభ్యులు బెవర పుణ్యావతి, సకలాభక్తుల తిరుమలరావు, దేవాదాయ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# పిడుగుపాటుకు పక్షులు మృతి

వీరఘట్టం, జూన్ 3, ప్రభాతవార్త



వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌లో ఆవరణలో ఆదివారం రాత్రి పిడుగు సంభవించడంతో సుమారు 150 పక్షులు మృతి చెందాయి. రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో పాటు పెద్దపాటి వర్షం. ఇదే తరుణంలో పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో భారీ వృక్షం ఉంది. అయితే రాత్రి ప్రారంభమయ్యేసరికి రకరకాల పక్షులన్నీ ఆ వృక్షంపైనే తలదాచుకుంటాయి. అయితే యధావిధిగా పక్షులు ఉన్ న ఆ చెట్టుపై ఒక్కపాటుగా పెద్ద శబ్ధం చేస్తూ పిడుగు పడడంతో ఆ చెట్టు మీద ఉన్న రామచిలుకలు, కాకులు, గ్రద్దలు ఒక్కసారిగా అరుస్తూ కిందపడ్డాయి. ఈ పిడుగుపాటు పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న కుటుంబాలుతో పాటు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది కూడా లోపలికి పరుగులు తీశారు. ఏమి జరుగుతుందోనని తెలుసుకునే లోపల చెట్టు మీద ఉన్న పక్షులు నేల కొరిగాయి. మృతి చెందిన పక్షులను చూసిన వారంతా అయ్యో అంటూ విచారం వ్యక్తం చేశారు.

# రిటైర్డ్ ఆర్మీ సుబేదార్ మేజర్‌కు ఘనంగా సన్మానం

జలుమూరు, జూన్ 3, ప్రభాతవార్త



మండలంలోని కూర్మనాధపురం గ్రామానికి చెందిన రెడ్డి ఆదినారాయణ ఆర్మీలో సుబేదార్ మేజర్‌గా 34 సంవత్సరాలు దేశ రక్షణకై తమ సేవలు అందించి మే 31వ తేదీన బెంగుళూరులో పదవీ విరమణ పొందారు. జూన్ 2వ తేదీ ఆదివారం తన స్వగ్రామమైన కూర్మనాధపురంలో సర్పంచ్ మొయ్యి సుజాత గోవిందరావు, బోడాల బాలకుమార్ మాట్లాడుతూ దేశభద్రతలో భాగంగా దేశంలోని పౌరుల రక్షణకై శ్రమించి, శత్రుదేశాలకు మన దేశ పోరాట పటిమను తెలియజెప్పే మహోన్నతమైన దేశ సేవలో సేవలందించి తన జీవితాన్నే దేశ సేవకై 34 సంవత్సరాలు అంకితం చేసి సుబేదార్ మేజర్‌గా పదవీ విరమణ పొంది మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన మహోన్నతమైన సైనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత రెడ్డి ఆదినారాయణకు మాజీ సర్పంచ్‌లు సింహాచలం, చీర రామలక్ష్మీ, గ్రామస్తులు, రెడ్డి సిమ్మయ్య బ్రదర్స్, కుంచాల రాజు, రవి, సర్పంచ్, సుజాత, గోవిందరావు, బాలకుమార్ ఘనంగా సన్మానించారు. మహిళలు కోలాటంతో నృత్యాలు చేసి రిటైర్డ్ ఆర్మీ సుబేదార్ మేజర్ రెడ్డి ఆదినారాయణకు ఊరేగింపుతో తీసుకు వెళ్లి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

# ఆధారాలు లేని విత్తనాలను విక్రయం చేయొద్దు

వీరఘట్టం, జూన్ 3, ప్రభాతవార్త



ఆధారాలు లేని విత్తనాలను విక్రయం చేయొద్దని వ్యవసాయశాఖ ఏడిఏ కె.రత్నకుమారి హెచ్చరించారు. మండల కేంద్రంలోని శ్రీసత్యనారాయణ ఎరువుల దుకాణంలో సోమవారం ఆకస్మిక తనిఖీ జరిపిన సందర్భంగా మాట్లాడారు. రూ.10,97,200లు విలువ గల విత్తనాలకు సంబంధించి ఎవరువుల డీలర్ నిర్వాకం వలన రికార్డుల్లో వివరాలు పొందుపర్చనందున విత్తనాలు అమ్మకాలు నిలిపి వేయాలని వ్యవసాయ శాఖ ఏడిఏ కె.రత్నకుమారి డీలర్‌కు ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదు మేరకు షాపును ఆకస్మిక తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు. వీటికి సంబంధించి 21 రోజుల్లోపు తమకు ఆధారాలు చూపించాలని డీలర్‌ను సూచించారు. అజయ్ రకం విత్తనాలు 231 ప్యాకెట్లు, నూజివీడు రకం 496 ప్యాకెట్లును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఎరువులు షాపుల్లో ధరలు పట్టిక, స్టాక్ వివరాలు పాటించడం లేదని ఆమె అన్నారు. విత్తనాలు, ఇతరత్రా ఏ వస్తువులైనా అమ్మకాలు జరిపినప్పుడు తప్పనిసరిగా బిల్లులు రైతులకు ఇవ్వాలన్నారు. మండలంలోని అన్ని ఎరువులు షాపుల డీలర్ల నిబంధనలు పాటించకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయాలు జరిపినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమెతో పాటు స్థానిక వ్యవసాయ అధికారి జె.సౌజన్య ఉన్నారు.

# ఇరపాడు కొత్తగూడ శివారులో బెల్లం ఊటలు ధ్వంసం

కొత్తూరు, జూన్ 3, ప్రభాతవార్త




కొత్తూరు మండలం ఇరపాడు కొత్తగూడ గిరిజన గ్రామ శివారున గల కొండ ప్రాంతంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ గంగాధర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎస్‌ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.జయరాంరెడ్డి, ఏఈ కె.శ్రావణిలు తమ సిబ్బందితో కలిసి ముందస్తు సమాచారం తెలుసుకుని నాటుసారాయి తయారీ కోసం 1900 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. అలాగే ఈ దాడిలో 20 లీటర్ల నాటుసారాను స్వాధీనపర్చుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది రాకను గమనించి నాటుసారా తయారీదారులు ఇప్పటికే ఆ ప్రదేశం నుంచి పరారైనట్లు తెలిసింది. దాడుల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయరాంరెడ్డి ఎస్సై కె.శ్రావణితో సహా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఫామ్ - 17

**అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన**

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
క్రింద & 1వ అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి,
నారాయణ భవనము, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**ఓ.ఎ.నెం.2013 యొక్క 259 లోని ఆర్.పి.నెం.2021 యొక్క 34**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా
వర్సెస్
శ్రీమతి కొంచాడ భాగ్యలక్ష్మి

నుండి

(సిడి-1): శ్రీమతి కొంచాడ భాగ్యలక్ష్మి, 1016, జిజె కాలేజ్ దగ్గర, శాసనం గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఓఏ నెం.259/2013 ప్రకారం మీరు బకాయి పడిన రూ.21,19,668/- + తేది.07.06.2013 నుండి 14.20% చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూల నిమిత్తం మహారాజశ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికేట్ తేది.25-05-2022 జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్ / ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించటానికి మరియు నిబంధనను తెలియజేయడానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లెయిమ్స్ లేదా ఏదైన లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

**అస్తి వివరములు - షెడ్యూలు -బి :**

**ఐటమ్ నెం.1: డాక్యుమెంట్ నెం.2740/2007 ప్రకారం శ్రీమతి కొంచాడ భాగ్యలక్ష్మి గారికి చెందిన ఆస్తి :** శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, శాసనం గ్రామం, అసెస్మెంట్ నెం.710, డి.నెం. 1016, ఎస్.నెం.192/4 లోని 111.11 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్‌డ్ బ్రేకింగ్ షెడ్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం : శాసనం గ్రామం వైపుకు పోవు రోడ్డు, పడమర : ఎమ్. సదాశివరావు గారికి చెందిన స్థలం, ఉత్తరం: ఎమ్. సదాశివరావు గారికి చెందిన స్థలం.

**ఐటమ్ నెం.2: డాక్యుమెంట్ నెం.2739/2007 ప్రకారం శ్రీమతి కొంచాడ భాగ్యలక్ష్మి గారికి చెందిన ఆస్తి :** శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, శాసనం గ్రామం, పట్టా నెం.1, డి.నెం. 1016 దగ్గర, ఎస్.నెం.192/4 లోని 1125 చ॥గ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంలో ఆర్‌ఎఫ్‌టి హద్దు గోడతో గల ఆస్తి. హద్దులు: తూర్పు: ఎమ్. రమాదేవి గారికి చెందిన ఆస్తి, దక్షిణం : శాసనం గ్రామం వైపుకు పోవు రోడ్డు, పడమర: ఎమ్. శిల్ప గారికి చెందిన స్థలం, ఉత్తరం: కె. లలిత విశ్వనాధం గారికి చెందిన స్థలం.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 03 జూన్, 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగారాజు)
రికవరీ ఆఫీసర్-II
డెబ్ట్స్ రికవరీ ట్రిబునల్, విశాఖపట్నం

4-6pg10.qxd:4-6pg10.qxd 1/1/02 6:22 AM Page 1



# భారత్, పాక్‌కు షాకే లక్ష్యం




## హేమా హేమీలను ఢీ కొట్టే దిశగా ఐర్లాండ్

## ఎ గ్రూప్‌లోని జట్ల బలాబలాలు ఇవే

## టి 20 వరల్డ్ కప్ కోసం పోటీలో దిగ్గజాలు

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భారత్, పాకిస్థాన్ జట్లకు షాక్ ఇచ్చే లక్ష్యంతో ఐర్లాండ్ బరిలోకి దిగుతోంది. వీటితో పాటు గ్రూప్ ఏ లోని హేమా హేమీలను సైతం ఢీ కొట్టి గ్రూప్ దశ దాటాలన్న పట్టుదలతో ఆ జట్టు టోరీలో అడుగు పెడుతోంది. అయితే దాయాది దేశాల భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సమరం పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఆ జట్లే భారతన, పాకిస్థాన్ జట్ల మధ్య హై ఓల్టేజీ పోరు కారణంగా గ్రూప్ ఏ పైనే ఆసక్తి నెలకొంది. ఈ గ్రూప్‌లో వీటితో పాటు, ఐర్లాండ్, అమెరికా, కెనడా ఉన్నాయి. ఈ ప్రపంచ కప్ లీగ్ దశలో భారత్ జట్టు తమ మ్యాచ్‌లన్నీ అమెరికాలోనే ఆడనుంది. ఈ నేపథ్యంలో న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ నెల 5వ తేదీన టీమిండియా, ఐర్లాండ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇదే సమయంలో గ్రూప్ ఏ లోని జట్ల బలాబలాలను పరిగణలోకి తీసుకుంటే వరుసగా ఎనిమిదో టీ 20 ప్రపంచ కప్ ఆడనున్న ఐర్లాండ్ జట్టును తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. కొన్నేళ్లగా ఆటలో మంచి ఫామ్ కనపరచి ఆకట్టు కుంటోంది. పాకిస్థాన్‌పై టీ 20లో గెలుపొందిన ఉత్సాహంతో గతంలో ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌పైనానూ విజేతగా నిలిచింది. దీంతో ఈ గ్రూపంలోనూ అమెరికా, కెనడాపై ఐర్లాండ్ ఆధిపత్యాన్ని సంపాదించేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో భారత్ లేదా పాకిస్థాన్‌కు షాకిచ్చి గ్రూప్ దశ నుండి బయటపడాలన్న లక్ష్యంతోనే ఐర్లాండ్ జట్టు టోర్నీలోకి ప్రవేశిస్తోంది. కెప్టెన్ స్టిర్లింగ్, బల్‌బిర్నీ, టెక్టార్, టకర్, అడ్డైర్, కాంఫర్‌తో జట్టు పొజిషన్ బలంగానే ఉంది. బౌలింగ్‌లో మెకార్తి, క్రెయిగ్ యంగ్, జోష్ లిటిల్ కీలకం కానున్నారు. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఆడుతున్న లిటిల్‌పై మంచి అంచనాలే ఉన్నాయి. జట్లులోని స్పిన్నర్లు బైన్ వైట్, గారెత్ డెలాని కూడా ప్రభావం చూపేందుకు సిద్ధమవుతున్నారు. కాగా 2007 ఆరంభ ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత టీమిండియా ఈ ఎనిమిది సీజన్లలో మరో సారి దక్కించుకోలేకపోయింది. 2014 ఫైనల్‌లో ఓటమిని చవి చూసింది. చివరిగా 2022లో సెమీస్‌లోనే ఇంటి బాట పట్టింది. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మరో ఐసీసీ టోర్నీలో నెగ్గని భారత్, ఇప్పుడు ఈ టీ 20 గెలుపుతో కమ్ బ్యాక్ ఇవ్వాలని ఆశిస్తోంది. నంబర్ వన్ టీ 20 జట్టుగా బరిలో దిగనున్న రోహిత్ సేనపై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. జట్టుకు కూడా వరల్డ్ కప్ గెలిచే సత్తా ఉంది. టైటిట్ ఫేవరెట్లలో ఒకటైన భారత్ సీనియర్లు, జూనియర్లతో సమతూకంగా కన్పిస్తోంది. విధ్వంసకర బ్యాటర్లు, మెరుపు వేగంతో వికెట్లు పడగొట్టే నైపుణ్యం కలిగిన బౌలర్లు భారత్ జట్టును విజయతీరాల వైపు తీసుకెళ్లేందుకు పట్టుదలతో ఉన్నారు. మరోపక్క 2009 టీ 20 వరల్డ్ కప్‌ను ముద్దాడిన పాకిస్థాన్ జట్టు ఈ టైటిల్‌ను కూడా చేజిక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. 2022లో చివరి వరకూ వచ్చి ఓటమిపాలైన పాక్ జట్టు, ఈ సారి కప్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. నిరుడు వన్డే ప్రపంచ కప్‌లో పాక్ ఘోర వైఫల్యం వల్ల కెప్టెన్‌గా వేటు ఎదుర్కొన్న బాబర్ అజామ్ మళ్లీ జట్టు సారధ్య బాధ్యతలు చేపట్టాడు. కాగా 2011 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్ కిర్‌స్టెన్ ఇప్పుడు పాక్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. తన శిక్షణలో జట్టు మంచి ఫామ్ కనపరుస్తుందని భావిస్తోంది. ఇక పేస్ బౌలింగ్‌లో పాక్ దుర్భేద్యంగా కనిపిస్తోంది. నసీం షా, షహీన్ షా ఆఫ్రిది, ఖరిస్ రవూఫ్, సీనియర్ మహ్మద్ అమీర్, అబ్బాస్ ఆఫ్రిది కూడా జట్టులో కీలకం కానున్నారు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో 54 మ్యాచ్‌లాడిన పాక్ స్పిన్నర్ ఇమాద్ వసీంకు అక్కడి పరిస్థితులు కొట్టిన పిండే. ఇక టీ 20 వరల్డ్ కప్‌లో డెబ్యూ (ప్రారంభం/తొలి) ఇవ్వనున్న అమెరికా, కెనడాపై ఈ టోర్నీలో పెద్దగా అంచనాల్లేవు. అయితే ఇందులో తమేంటో నిరూపించుకోవాలని రెండు జట్టు ఉవ్విళూరుతున్నాయి.



## ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్‌హెచ్) ప్రో లీగ్‌లో భారత్ పురుషుల జట్టు ఓటమి పాలైంది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య బ్రిటన్ చేతిలో పరాజయం చెందింది. స్టార్ ఆటగాళ్లు విఫలం కావడంతో 1-3తో మ్యాచ్ చేజార్చుకుంది. తొలి మ్యాచ్‌లోనే వర్డ్ ఛాంపియన్ జర్మనీకి షాకిచ్చిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేన బ్రిటన్‌పై ఆధిపత్యాన్ని సంపాదించే లేకపోయింది. భారత్ జట్టు నుండి అభిషేక్ ఏకైక గోల్ చేయగా, బ్రిటన్ జట్టు అద్భుత విజయంలో బందూరక్ నికోలస్, కల్నన్ విల్‌లు కీలకపాత్ర పోషించారు. జర్మనీపై విజయోత్సాహంతో బ్రిటన్‌తో తలపడిన టీమిండియా తన జోరు చూపించ లేకపోయింది. ఏకంగా ఎనిమిది ఫెనాల్టీ కార్నర్స్ లభించినా వాటిని హర్మన్‌ప్రీత్ సేన గోల్స్‌గా మలచలేకపోయింది. మరోవైపు బ్రిటన్ సైతం కొన్ని ఛాన్‌సలు మిస్ చేసుకుంది. అయినా సరే ఆ జట్టు ఆటగాళ్లు మూడు గోల్స్ బాదడంతో భారత్ హాకీ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది.

## తైవాన్ ఓపెన్‌లో స్వర్ణంతో మెరిసిన నయన



ఢిల్లీ: తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్‌లో భారత్ లాంగ్ జంపర్ నయనా జేమ్స్ స్వర్ణంతో మెరిసింది. తైపీలో జరిగిన అథ్లెటిక్స్ ఓపెన్ ఫైనల్‌లో 6.43 మీటర్లు దునికిన ఆమె పసిడి పతకం నెగ్గంది. భారత్‌కు వెలుపల ఇతర దేశాల్లో ఆమెకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. కాగా ఇదే ఏడాది మార్చి నెలలో బెంగుళూరులోని అంజు బాబీ హై పెర్‌ఫార్మెన్స్ సెంటర్‌లో జరిగిన 3వ ఇండియన్ ఓపెన్ జంప్స్ పోటీల్లో సీజన్‌డ్ లాంగ్ జంపర్ నయన జేమ్స్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతాకాన్ని దక్కించుకుంది. తన రెండవ ప్రయత్నంలో నయన 6.67 మీటర్ల జంప్‌తో తన మునుపటి వ్యక్తిగత అత్యుత్తమ 6.55 మీటర్లను అధికమించింది.



## సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం

## సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించిన మ్యాచ్

## టి 20 వరల్డ్ కప్‌లో నరాలు తెగే ఉత్కంఠ

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, సీజను 9లో ఒమన్, నమీబియా మధ్య పోరు సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించింది. విజయం కోసం ఇరు జట్ల ఆటగాళ్లు సమాన స్థాయిలో పోరాడడంతో మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌లో తేలింది. ఒమన్‌పై సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం సాధించింది. బార్బడోస్ వేదికగా ఒమన్-నమీబియా మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్ చేసిన నమీబియా డేవిడ్ వీస్, ఎరాస్మస్ చెలరేగడంతో 6 బంతుల్లో 21 పరుగులు చేసింది. అనంతరం 22 పరుగుల లక్ష్యంతో ఒరిలోకి దిగిన ఒమన్ 6 బంతుల్లో వికెట్ కోల్పోయి కేవలం10 పరుగులు మాత్రమే చేసింది. సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన డేవిస్ వీస్ ఒమన్ బ్యాటర్లకు ఎటువంటి ఛాన్స్ ఇవ్వ లేదు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ నమీబియా బౌలర్ల ధాటికి 19.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే కుప్ప కూలింది. నమీబియా పేసర్ రూబెన్ ట్రాంపెల్మాన్ 4 వికెట్లతో ఒమన్ పతానాన్ని శాసించగా, ఆల్ ఔండర్ డేవిస్ వీస్ 3, కెప్టెన్ గైర్హార్డ్ ఎరాస్మస్ 2, స్కోల్ట్జ్ 1 వికెట్ సాధించారు. ఒమన్ బ్యాటర్లలో ఖలీద్ కైల్ 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మక్సూద్ 22 పరుగులతో రాణించాడు. ఇక 110 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా కూడా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి సరిగ్గా 109 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ టై అయింది. కాగా ఈమ్యాచ్ సూపర్ ఓవర్ వరకూ రావంతో ఒమన్ ఆల్ రౌండర్ మెహ్రాన్ ఖాన్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి ఓవర్‌లో నమీబియా విజయానికి కేవలం 5 పరుగులు మాత్రమే అవసరవ్వగా, ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టును పోటీలో ఉంచాడు. కానీ దురదృష్ట వశాత్తూ సూపర్ ఓవర్‌లో ఒమన్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన మెహ్రాన్ ఖాన్ కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడం విశేషం.

## హాకీ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు నిరాశ



ఢిల్లీ: ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. భారత్ మహిళల, పురుషుల హాకీ జట్లకు, గ్రేట్ బ్రిటన్‌తో లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లలో ఓటమి ఎదురైంది. మహిళల విభాగంలో భారత్ ప్లేయర్లు 2-3త పరాభవాన్ని మూటగట్టుకున్నారు. కౌర్ నవ్‌నీత్, దేవి షర్మిల భారత్‌కు రెండు గోల్స్ అందించగా, బ్రిటన్ నుండి చార్లెస్ వాట్సన్ రెండు, పీటర్ ఇసాబెల్లె ఓ గోల్ చేసి ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక తొలి మ్యాచ్‌లో జర్మనీని చిత్తు చేసిన పురుషుల జట్టు తాజాగా జరిగిన మ్యాచ్‌లో 1-3తో బ్రిటన్ చేతిలో అపజయం పాలైంది. భారత్ తరపున అభిషేక్ ఒక్కడే గోల్ చేయగా, బ్రిటన్ నుండి నికోలస్ రెండు, కల్నస్ విల్ ఓ గోల్ చేశారు.

## అమూల్, మదర్‌డైరీ పాల ధరల పెంపు

**ముంబై, జూన్ 3:** సామాన్యులకు మరో షాక్ తగిలింది. ద్రవ్యోల్బణం ప్రభావంతో ఇప్పటికే పప్పులు, కూరగాయలు వంటి నిత్యావసరాల ధరలు పెరిగి గుదిబండగా మారిన తరుణంలో ఇప్పుడు పాలధరలు కూడా పెరిగాయి. అన్ని రకాల పాల ఉత్పత్తులపై ధరలు పెంచినట్లు అమూల్ ప్రకటించింది. ఈ మేరకు అమూల్‌బ్రాండ్ పేరిట డెయిరీ ఉత్పత్తుల్ని విక్రయిస్తున్న గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఒక్కో లీటర్ పాలపై రూ.2 వరకు పెంచుతున్నట్లు ప్రకటన చేసింది. సోమవారం ఉదయం నుంచే పెరిగిన పాల ధరలు అమల్లోకి వచ్చాయి. మిల్క్ ప్రొడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్, నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఇలా ధరలు సవరించాల్సి వస్తుందని జిసిఎంఎంఎఫ్ పేర్కొంది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకు ఇచ్చే పరిహారాన్ని యేడాది వ్యవధిలో 6 నుంచి 8శాతం మేర పెంచినట్లు తెలిపింది. తాజా పెంపుతో వారికి మరింత మెరుగైన ధర కట్టించేందుకు అవకాశం ఉందని వివరించింది. తాజా పెంపుతో అమూల్ తాజా ధరలు లీటర్‌కు




రూ.56గా ఉండగా, అమూల్ గోల్డ్ రూ.68, అమూల్ ఆవు పాలు రూ.57, అమూల్ ఎ2 గేదె పాలు రూ.73గా ఉన్నాయి. అదేవిధంగా అమూల్ బాటలోనే మదర్‌డైరీ కూడా పాల ధరల్ని పెంచేసింది. ఇది కూడా లీటర్‌పై రూ.2 చొప్పున పెంచగా, ఇది జూన్ 3 నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో ఇప్పుడు మదర్‌డైరీ ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్‌కు రూ.68కి చేరింది. టోన్డ్, డబుల్ టోన్డ్ మిల్క్ ధరలు వరుసగా రూ.56, రూ.50కి చేరాయి.

## ఒక్కరోజులోనే ఇన్వెస్టర్లకు రూ.14 లక్షల కోట్ల లాభం

## మూడేళ్లలో మొట్టమొదటిసారి సెన్సెక్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, జూన్ 3:** స్టాక్ మార్కెట్లకు కనీవినీ ఎరుగని లాభాలు వచ్చాయి. మూడేళ్ల లో ఎన్నడూలేనివిధంగా నిఫ్టీ 50 రికార్డు స్థాయికి చేరింది. సెన్సెక్స్ కూడా 2009 ఎన్నికల తర్వాత ఎన్నడూలేనంతగా పెరుగుదల నమోదుచేసింది. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు లాభపడినట్లు తెలింది. నెల రోజులపాటు అప్రమత్తంగా వ్యవహరించిన ట్రేడర్లు తమ కొనుగోళ్లను మళ్లీప్రారంభించారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలతో స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా రివ్వున దూసుకుపోయాయి. మరో 24 గంటల్లో దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికల ఫలితాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు కూడా ముందస్తు అంచనాలతో కొనుగోళ్లు ముమ్మరం చేసారు. ఒకటవ తేదీ విడుదలచేసిన ఎగ్జిట్‌పోల్స్ లో మెజార్టీ సంస్థలు ప్రధానినరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయేకూటమి హ్యాట్రిక్ సాధిస్తుందని అంచనాలు వెలువడ్డాయి. కనీసం పదిసంస్థల ఎగ్జిట్‌పోల్స్ ఇదే అంచనాలు తెలిపాయి. దీనితో సెన్సెక్స్ నిఫ్టీలు రెండూ కూడా గరిష్టస్థాయిలో ముగిసాయి. సెన్సెక్స్ 2622పాయింట్ల ఎగువన ప్రారంభం అయి చివరకు 76,583.29 పాయింట్లవద్దముగిసింది. అంతకుముందురోజు 73,961.31 పాయింట్లకు భిన్నంగా 3.8శాతం ఎగువన ముగిసింది. 30షేర్ సెన్సెక్స్ చివరకు 2507 పాయింట్ల ఎగువన ముగిసింది. 76,4489,78 పాయింట్ల వద్ద స్థిరపడింది. 25 కంపెనీల స్టాక్స్ భారీఎత్తున లాభపడ్డాయి. అలాగే నిఫ్టీ 50 సూచీ కూడా 807 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి గరిష్టంగా 23,337.90 పాయింట్లు నమోదుచేసింది. ముందురోజు 22,530.70 పాయింట్లవద్ద స్థిరపడితే సోమవారం 808 పాయింట్లు పెరిగి 3.6శాతం లాభపడింది. చివరకు 23,263.90పాయింట్ల వద్ద స్థిరపడి 733 పాయింట్లు ఎగువన స్థిరపడినట్లు తేలింది. ఇన్వెస్టర్లకు భారత్ స్టాక్ మార్కెట్‌పై విశ్వాసం పెరగడమే ఇందుకు కీలకం. బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచి 44,570.97 పాయింట్ల వద్ద స్థిరపడితే స్మాల్‌క్యాప్‌సూచి 48,973.96 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇలో జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు 412లక్షల కోట్ల నుంచి 426 లక్షలకోట్లకు చేరాయి. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు ఒక్క సింగిల్ సెషన్‌లోనే లాభపడినట్లు తేలింది. 284స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, ఐసిసిఐబ్యాంక్, యాక్సిస్, ఎల్‌అండ్‌టి, మహీంద్ర, ఎయిర్‌టెల్, ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్ వంటిసంస్థలు 52వారాల గరిష్టంలో ముగిసాయి. నిఫ్టీలో 43కంపెనీల స్టాక్స్‌లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ,ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్, ఒఎన్‌జిసిలు వంటివి టాప్‌స్థాయికి ర్యాలీ తీసాయి. దిగువస్థాయిలో ముగిసిన స్టాక్స్‌లో ఐషర్ మోటార్స్, ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్‌టెక్,సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, బ్రిటానియా, డాక్టర్‌రెడ్డీస్ ల్యాబ్స్ స్వల్ప హెచ్చు తగ్గులకు లోనయ్యాయి.



## విమాన సంస్థల రాబడి రూ.2.49 లక్షల కోట్లు: ఐఎటిఎ

**ముంబై, జూన్ 3:** 2024లో ప్రపంచ విమానయాన సంస్థలు 30 బిలియన్ డాలర్లు అంటే రూ.2.49 లక్షల కోట్ల నికర ఆదాయాన్ని ఆర్జించగలవని ప్రపంచ ఎయిర్ లైన్స్ అసోసియేషన్ అంచనా వేసింది. ఇది దాని మునుపటి అంచనా 25.7 బిలియన్‌ల నుంచి పెరిగింది. అలాగే 2024 లో విమానాల్లో దాదాపు ఐదు బిలియన్ల మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చని, ఇది మహమ్మారి గరిష్ట స్థాయిని అధిగమించి కొత్త రికార్డు అని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ యేడాది ఎయిర్‌లైన్ పరిశ్రమ మొత్తం రాబడులు దాదాపు 10శాతం పెరిగి 996 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు ఐఎటిఎ తెలిపింది. దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఎటిఎ) వార్షిక జనరల్ మీటింగ్ సందర్భంగా డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ మాట్లాడుతూ, కరోనా కాలంలో తీవ్ర ఇబ్బందులు పడినటువంటి విమాన పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతుంది. మహమ్మారి నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే ఇది గొప్ప విజయం అని అన్నారు. నిస్సందేహంగా, వ్యక్తులు, ఆర్థిక వ్యవస్థల ఆశయాలు, శ్రేయస్సుకు విమానయానం చాలా ముఖ్యమైనది. ఎయిర్‌లైన్ లాభదాయకత ను బలోపేతం చేయడం, ఆర్థిక స్థితిస్థాపకత పెరగడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. బలమైన గణాంకాలు ఉన్నప్పటికీ, విడిభాగాలు, కార్మికుల కొరత, వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్ల కారణంగా విమానయాన సంస్థల ఖర్చులలో తీవ్ర పెరుగుదల కనిపిస్తుందని, మొత్తం ఖర్చులు కూడా ఈ యేడాది రికార్డుస్థాయికి చేరుకోవచ్చని, అవి 9.4 శాతం పెరిగి 936 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఐఎటిఎ తెలిపింది.






## విలాస్ ట్రాన్స్‌కోర్ మెగా లిస్టింగ్

**ముంబై, జూన్ 3:** దేశీయ మార్కెట్లో విలాస్ ట్రాన్స్‌కోర్ లిమిటెడ్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. 2006లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా విద్యుత్ పంపిణీ అండ్ ట్రాన్స్‌మిషన్ భాగాల తయారీ, సరఫరాలో ప్రత్యేకత కలిగి ఉంది. సోమవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన విలాస్ ట్రాన్స్ కోర్ షేర్లు రూ.215 వద్ద లిస్టింగ్ నమోదు చేసి ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరిలో అడుగుపెట్టాయి. వాస్తవానికి ఇది కంపెనీ ఒక్కో షేరును ఇష్యూ సమయంలో విక్రయించిన ధర రూ.147 కంటే 46.25 శాతం అధికం. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.95.26 కోట్లను విజయవంతంగా పూర్తి చేసింది. ఐపిఒలో కంపెనీ 64.8 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఇష్యూ మూడు రోజుల్లో 204 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన కోటాకంటే 400రెట్లు ఎక్కువ కొనుగోలుచేయడంలో ముందంజలో నిలిచారు. ఇక రిటైల్ ఇన్వెస్టర్లు 151సార్లు, క్యూఐబిలు 114 సార్లు సభ్యత్వాన్ని పొంది ఐపిఒపై భారీ ఆసక్తిని కనబరిచారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని వ్యూహాత్మక పెట్టుబడులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఫ్యాక్టరీ భవన నిర్మాణంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. అలాగే విస్తరణ ప్రణాళికల్లో భాగంగా మెషినరీ, ప్లాంట్ ఏర్పాటుకు ఖర్చుచేయనుంది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే, ప్రాథమికంగా భారతదేశంతో పాటుగా అంతర్జాతీయంగా ట్రాన్స్‌ఫార్మర్ అండ్ పవర్ పరికరాల తయారీదారులకు సేవలనుఅందిస్తోంది. వారి ఉత్పత్తిశ్రేణిలో విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్‌లకు అవసరమైనసిఆర్‌జిఒ కోర్లు, కాయిల్స్ వంటి వివిధ ఎలక్ట్రికల్ లామినేషన్ ఉత్పత్తులు ఉన్నాయి.

## మస్క్ రూ.24వేల కోట్లు ఇచ్చేయాల్సిందే..పిటిషన్ దాఖలు

**వాషింగ్టన్, జూన్ 3:** టెస్లా వ్యవస్థాపకులు ఎలాన్‌మస్క్ ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా సంపాదించిన దాదాపు 3 బిలియన్ డాలర్లను అంటే దాదాపు రూ.24వేల కోట్లు తిరిగి వాటాదారులకు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ దాఖలైంది. మైకేల్ పెర్రీ అనే టెస్లా షేర్ హోల్డర్ ఈ మేరకు అమెరికాలోని డెలావేర్ ఛాన్సరీ కోర్టులో పిటిషన్ దాఖలు. అందులోని వివరాల ప్రకారం 2022లో టెస్లా కార్లకు భారీగానే డిమాండ్ఉంది. కానీ నవంబర్ నెలలో కంపెనీ అంచనాల కంటే అమ్మకాలు తగ్గిపోయాయి. జనవరి 2023లో వెలువడిన నాలుగో త్రైమాసిక ఫలితాల కంటే ముందే మస్క్ చాకచక్యంగా షేర్లు విక్రయించి లాభాలు పొందారు. కంపెనీ సేల్స్ ఇతర విషయాలు తెలుసుకునేందుకు మస్క్‌కు యాక్సెస్ ఉంటుంది. అందుకే ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా ఫలితాల ముందే షేర్లు విక్రయించారు.



2022లో మస్క్ మొత్తం 7.5బిలియన్ డాలర్లు విలువ చేసే షేర్లను అమ్మారు. నవంబర్-డిసెంబర్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా మస్క్ 3బిలియన్ డాలర్లు లాభం పొందారు. టెస్లా సిఇఒ పదవిలో ఉన్న ఎలాన్‌మస్క్ నిబంధనలకు విరుద్ధంగా సంపాదించిన లాభాలను వెంటనే వాటాదారులకు తిరిగిచ్చేలా ఆదేశించాలని మైకేల్ పెర్రీ కోర్టునుకోరారు. మస్క్ షేర్లను విక్రయించేలా టెస్లా డైరెక్టర్లు కూడా కార్పొరేట్ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించాలని ఆరోపించారు. అయితే ఈ విషయంపై రాయిటర్స్ టెస్లాను వివరణ కోరగా ఎలాంటి స్పందన రాలేదని కొన్ని కథనాలు తెలిపాయి.

# వాణిజ్యం

## క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, జూన్ 3:** స్పెషాలిటీ కెమికల్ కంపెనీ క్రోనాక్స్ ల్యాబ్స్ సైన్సెస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. జూన్ 5న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది. షేరు ధరల శ్రేణిని రూ.129-136గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 110 షేర్లపై రూ.14,960 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో పూర్తి షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ఎలాంటి కొత్త షేర్లను జారీ చేయడం లేదు. గరిష్ట ధర రూ.130.15 కోట్లు సమీకరించనుంది. ఈ నిధులన్నీ షేర్లు విక్రయించనున్న ఇన్వెస్టర్లు, ప్రమోటర్లకే చెందనున్నాయి. వడోదర కేంద్రంగా పనిచేస్తున్న క్రోనాక్స్ కొంత ప్రత్యేక రసాయనాలను తయారు చేస్తోంది. ఫార్మా, బయోటెక్- శాస్త్ర పరిశోధనలు- పరీక్షలు, వ్యక్తిగత సంరక్షణ, అగ్రోకెమికల్స్, పశువుల ఆరోగ్యం, మెటలర్జీవంటి పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు. వడోదరలో క్రోనాక్స్ ల్యాబ్‌కు మూడు పరిశోధన, తయారీ కేంద్రాలున్నాయి. దహేజ్‌లో మరో తయారీ యూనిట్‌లో ఏర్పాటు చేయడానికి స్థలం కొనుగోలు చేసింది.

## టెక్ మహీంద్రా 'కామ్‌వివా'కి కొత్త సిఇఒ

**ముంబై, జూన్ 3:** టెక్‌మహీంద్రా అనుబంధసంస్థ అయిన డిజిటల్ సొల్యూషన్స్ ప్రొవైడర్ కామ్ వివాకి కొత్త సిఇఒనియమితులయ్యారు. రాజేష్ చంద్రమణిని సిఇఒ, హోల్ టైమ్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. 2014 మేలో పదవీ విరమణ చేసిన మనోరంజన్ 'మావో' మహాపాత్ర నుంచి రాజేష్‌చంద్రమణి పగ్గాలు చేపట్టారు. కాగా కామ్‌వివా బోర్డులో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మహాపాత్ర కొనసాగుతారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రాజేష్ చంద్రమణి గతంలో టెక్ మహీంద్రాలో సీనియర్ నాయకత్వ బాధ్యతలను నిర్వహించారు. ఆయన అక్కడ కమ్యూనికేషన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌విభాగంలో యూకే, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆసియా పసిఫిక్, జపాన్, భారత్‌లో వ్యూహాత్మక మార్కెట్లకు బిజినెస్ యూనిట్ హెడ్‌గా పనిచేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.